ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, మార్చి 29, 2016,

ఇరవై ఆరవ సమావేశం, సంపుటం– III, నంబరు–3,

మన్మథనామ సం. ఫాల్గుణ బ.6

**TUESDAY, THE 29TH DAY OF MARCH, 2016,**

**TWENTY SIXTH SESSION, VOLUME - III, NO.3**

**9TH CHAITRA 1938 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీమతి పమిడి శమంతకమణి<br>శ్రీ వాకాటి నారాయణ రెడ్డి<br>శ్రీ బొడ్డు నాగేశ్వర రావు<br>శ్రీ మెట్టు గోవింద రెడ్డి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

**మంగళవారం, మార్చి 29, 2016.**

# అధికార నివేదిక

---

## విషయ సూచిక

---

(1) సభా కార్యక్రమం – ప్రకటన

(2) ప్రశ్నోత్తరాలు

(3) వాయిదా తీర్మానం

(4) ప్రత్యేక ప్రస్తావనలు

(5) అర్జీల సమర్పణ

(6) సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు:

అ) 2014–2015 సంవత్సరానికి, ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్, 15 వ వార్షిక నివేదిక {(1956, కంపెనీల చట్టంలోని సెక్షన్లు 617,619 (1),619–ఎ(1)(ఎ),619–ఎ(3) } ప్రతి సమర్పణ.

ఆ) 2014–15 సంవత్సరానికి, సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్, 15వ వార్షిక నివేదిక {(1956, కంపెనీల చట్టంలోని సెక్షన్లు 617,619 (1),619–ఎ(1)(ఎ),619–ఎ(3) } ప్రతి సమర్పణ.

ఇ) 2012–13,2013–14 సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ వార్షిక లెక్కలు, నివేదికల {1986, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన చట్టం (1986 సంవత్సరపు చట్టం నెం.29) లోని సెక్షన్ 19(5) } ప్రతుల సమర్పణ.

ఈ) 2010–11, 2011–12, 2012–13 సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్, 5వ, 6వ, 7వ వార్షిక నివేదికల (1956, కంపెనీల చట్టంలోని 619–ఎ సెక్షన్ మరియు ఒ యం సి ఎ పి స్థాపన పత్రం నిబంధనావళిలోని నిబంధన నెం.69) ప్రతుల సమర్పణ.

ఉ) 2013–14, 2014–15 సంవత్సరాలకు, గిరిజన ఉప ప్రణాళిక (టిఎస్‌పి) అమలుపై వార్షిక నివేదికల {(2013, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల ఉప ప్రణాళిక, గిరిజన ఉప ప్రణాళిక (ప్రణాళిక, కేటాయింపు, ఆర్థిక వనరుల వినియోగం)(2013 సంవత్సరపు చట్టం నెం.1) చట్టంలోని సెక్షన్ 26 } ప్రతుల సమర్పణ.

ఊ) 2014–15 సంవత్సరానికి (01.06.2014 వరకు), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ, 57వ మధ్యంతర వార్షిక నివేదిక మరియు లెక్కల {(1962, గిడ్డంగుల సంస్థ చట్టం (1962 సంవత్సరపు కేంద్ర చట్టం నెం.58) లోని సెక్షన్ 31 (11)} ప్రతి సమర్పణ.

(7) ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు మాజీ సభ్యులు శ్రీ సామినేని హిమవంతరావు మృతి పట్ల సంతాప తీర్మానం

(8) ప్రభుత్వ బిల్లులు

(9) ఉన్నత విద్యపై లఘు చర్చ

(10) పట్టి సీమ ఎత్తిపోతల పథకం పై మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు ప్రకటన

----

# ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL
# TUESDAY, THE 29th MARCH, 2016

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M. HON'BLE CHAIRMAN IS IN THE CHAIR.)

* * *

## 1. సభా కార్యక్రమం – ప్రకటన

**ANNOUNCEMENT**

MR. CHAIRMAN:

I am to announce to the House that I have received the following Message from the Hon'ble Speaker, Andhra Pradesh Legislative Assembly :

" In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy of the following Bills as passed by the Legislative Assembly on 28th March, 2016 and signed by me :

1) The Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 2016 (L.A. Bill No.1) of 2016)
2) The Andhra Pradesh Forest (Amendment) Bill, 2016 (L.A. Bill No.2 of 2016)
3) The Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016 (L.A. Bill No.3 of 2016)
4) Domodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2016 (L.A. Bill No.4 of 2016)
5) The Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016 (L.A. Bill No.5 of 2016)
6) The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016 (L.A. Bill No.6 of 2016)

The above Bills will be taken-up today and the Amendments to the above Bills will be received upto 11-30 A.M. today."

Now, Question Hour.

## 2. ప్రశ్నోత్తరాలు :

**ఇ–పాస్ పుస్తకాలు**

ప్రశ్న నెం. 8831 (1)
శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి (రెవెన్యూ)గారు, దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో ఇ–పాసు పుస్తకాలను ఇవ్వడమవుతున్నదా?

(ఆ) అయితే, ఇప్పటివరకు ఎన్ని పుస్తకాలు ఇవ్వడమయింది?

గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి (రెవెన్యూ) (శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి):

(అ) లేదండి, ఇ–పాసు పుస్తకాలు మీ–సేవ కేంద్రాల ద్వారా జారీ చేయడమవుతున్నది.

(ఆ) ఇప్పటివరకు 7,02,444 ఇ–పాసు పుస్తకాలను పంపిణీ చేయడమయింది.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (స్థానికసంస్థలు–చిత్తూరు): అధ్యక్షా, మంత్రిగారు మీ–సేవా కేంద్రాల ద్వారా ఇ–పాసు పుస్తకాలను పంపిణి చేస్తామని అంటున్నారు. కానీ, మీ ఇంటికి మీ భూమి అని చెప్పి, రెండు విడతల కార్యక్రమాలను ప్రతి గ్రామంలో కూడా నిర్వహించారు. అక్కడ ల్యాండ్ డిస్ప్యూట్స్ ఏమైనా ఉంటే చెప్పమని అన్నారు. వాటన్నింటిని సెటిల్ చేసి, మీ–సేవా కేంద్రాలకు కూడా అందరూ వచ్చి, అక్కడ కూడా ఈ పుస్తకాలను ఇచ్చి సెటిల్ చేయాలని చూశారు. కానీ, ఆ బుక్కులు ప్రింట్ కాలేదని చెప్పి, బుక్కులు లేవని, బుక్కుల కొరత వల్ల చాలామందికి పాస్ పుస్తకాలను ఇవ్వలేక పోయారు. ఇప్పుడు ఆ బుక్కులు ఏమైనా ప్రింట్ అయ్యాయా? ఆ బుక్కులు ఏమైనా వచ్చాయా? ఇప్పుడు ఆ డిస్ట్రిబ్యూషన్ల కార్యక్రమాన్ని కూడా విఆర్ఓలకు అప్పచెప్పారు. జన్మభూమి కమిటీలు ఉన్నాయి. వారి ద్వారా ఈ పుస్తకాలను అప్పచెప్పితే, ఎక్కువ కరప్షన్‌కి అవకాశం లేకుండా ఉంటుంది. ఈ బుక్కులు ఇచ్చేటప్పుడు విఆర్ఓలు, ఆర్ఐలు, మరికొంతమంది వీటికి సంబంధించి డబ్బులు కలెక్ట్ చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి.

అలాగే, మరొక అంశాన్ని కూడా మన మేనిఫెస్టోలో పెట్టాము. డికెటి పట్టాలను కూడా రెగ్యులరైజ్ చేస్తామని అన్నారు. ఆ డికెటి పట్టాలను రెగ్యులరైజ్ చేయడం కోసం ప్రభుత్వం ఏమైనా యోచన చేస్తోందా, లేదా? ఈ అంశం మేనిఫెస్టోలో ఉంది కాబట్టి, దానిని అమ్ముకునే హక్కును ఎక్స్‌సర్వీస్‌మెన్‌కుగానీ, బీదవారికిగానీ భూములు ఇవ్వడం, మరియు అమ్ముకునే సౌకర్యాన్ని ఏమైనా కల్పిస్తున్నారా?

అధ్యక్షా, మరొక అంశం ఏమిటంటే, ఒక కుటుంబంలో తండ్రి ఉంటాడు, ముగ్గురు కొడుకులు ఉంటారు, ఆ కుటుంబంలో మనం ఇ–పాస్ పుస్తకాలు ఇచ్చేటప్పుడే వాటిని డివైడ్ చేసుకుని ఇస్తే, ఆ ముగ్గురి పేర్లతో కూడా పట్టాలు ఇచ్చేయవచ్చు. మళ్ళీ వాళ్ళు రిజిస్ట్రేషన్ ఆఫీసులకు వెళ్ళటం, అక్కడకు వెళ్ళి రిజిస్టర్ చేసుకోవడం, ఆ రిజిస్ట్రేషన్ డీడ్ తీసుకోవడం ఇవన్నీ ఖర్చుతో కూడుకున్న అంశాలే. ఆ కుటుంబంలోని ఆస్తులను బిడ్డలు పంచుకునేటప్పుడు ఆ ముగ్గురు బిడ్డలు ఆమోదంగా ఉన్నప్పుడు వారి పేరుతోనే ఆ పాసు పుస్తకాలను ఇచ్చినట్లయితే, ఈ రిజిస్ట్రేషన్లు అంతా తగ్గిపోతాయి. అదేవిధంగా, డూప్లికేషన్ కూడా తగ్గిపోతుంది. తక్షణమే వారికి పాసు పుస్తకాలను ఇచ్చినట్లయితే, వారు భూములను అనుభవించుకుంటారు. ఈయొక్క సౌకర్యాలను ప్రభుత్వం ఏమైనా కల్పిస్తుందా అని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి: అధ్యక్షా, మీ భూమి వెబ్ సైట్‌ను తెలుగులో రూపొందించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా ప్రజలు తమ ఇంటి నుండే భూమికి సంబంధించిన సమాచారాన్ని నేరుగా తెలుసుకోవచ్చు. ఇందుకోసం ముందుగా తమ జిల్లా, గ్రామం, మండలం సర్వే నెంబర్లు ఫీడ్ చేసిన వెంటనే వారికి కావలసిన అడంగల్, వన్–బి, భూమి కొలతల పుస్తకం కూడా వారికి అందచేయడం జరుగుతుంది. గ్రామపటం మొదలైన వివరాలను తీసుకోవలసిన

సమాచారాన్ని కూడా అందులో తెలుసుకోవచ్చును. ఇవన్నీ చేస్తూ, మీ భూమి అనే వెబ్‌సైట్‌ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అయితే, రైతులలో చాలామంది విద్యావంతులు కాని వారు ఉంటారు. అక్కడ ఇంటర్‌నెట్ సదుపాయాలు కూడా వారికి ఉండవు. అటువంటి వారికి గ్రామ సభలు నిర్వహించి, గ్రామంలోని రైతులకు వారి భూముల వివరాలు సరిగ్గా ఉన్నాయా, లేవా అని తెలుసుకోవడానికి మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని జరపాలని నిర్ణయించాము. మీ ఇంటికి మీ భూమి అనే కార్యక్రమాన్ని భూమి రికార్డులను ప్యూరిఫై చేయడం కోసం ప్రారంభించడం జరిగింది. ఇప్పటివరకూ ఈ కార్యక్రమాన్ని రెండు విడతలుగా నిర్వహించామని తెలియజేస్తున్నాము.

ఉ.10.10

మీ ఇంటికి మీ భూమి మొదటి విడత కార్యక్రమంలో స్వీకరించిన అభ్యర్థనలపై తీసుకున్న చర్యలను ప్రజలకు తెలియజేయడంతోబాటు, మొదటి విడతలో ఏవైనా లోపాలుంటే రెండవ విడతలో వాటిని సవరించడానికి గాను, అక్కడికి మీ సేవా కేంద్రం వాళ్లను కూడా పంపించడం జరిగిందని తెలియజేస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది పట్టాదారులు ఉన్నారు. మొదటి విడత మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం ముగిసేనాటికి 72,30,000 మంది పట్టాదారులు ఉంటారని నిర్ధారించారు. ఇది 96.48 శాతం. మీ ఇంటికి మీ భూమి రెండు విడతల ద్వారా మొత్తం 13,71,416 ఫిర్యాదులుండగా, వాటిలో 12,41,600 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది.

అలాగే ఒక కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు అన్నదమ్ములు వారసులుగా ఉంటే ఆ భూముల సబ్‌డివిజన్ గురించి కూడా సభ్యులు అడిగారు. వాటిని ఏవిధంగా పరిష్కరిస్తారని కూడా అడగడం జరిగింది. అలాంటివారు కూడా వెబ్‌సైట్లో వారి సర్వే నెంబర్లను చూసుకోవడానికి కూడా అవకాశం కల్పించామని తెలియజేస్తున్నాను. తరువాత యాజమాన్య హక్కు పత్రం మరియు పట్టాదారు పాసుపుస్తకాలను 13 సెక్యూరిటీ ఫీచర్స్‌తో తయారు చేశాము. అంటే 5 రూపాయల నోటు ఎలా ఉంటుందో, దాని ప్రకారం ఈ పట్టాదారు పాసుపుస్తకంలో సెక్యూరిటీ ఫీచర్స్ పెట్టడం జరిగింది. డూప్లికేషన్‌కు గానీ, ఫ్రాడ్‌కు గానీ అవకాశం లేనటువంటి పాసుపుస్తకాలను తయారు చేశామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దీనివల్ల ప్రయోజనమేమంటే పాసు పుస్తకాలున్న వ్యక్తి ఒకే భూమిపై రెండు, మూడు బ్యాంకులకు పోయి రుణాలు తీసుకోలేరు. కేవలం ఒక్క బ్యాంకుకే పోయి అతను రుణం పొందే అవకాశం కల్పించామనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఇంకా చాలా ప్రశ్నలు అడిగారు. నేను వ్రాసుకోలేదు అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్: వారు అడిగిందేమంటే భూమికి సంబంధించి ఇద్దరు, ముగ్గురు అన్నదమ్ములుంటే వాళ్లలో వాళ్లు పంపకాలు చేసుకుంటారు. ఆ ప్రకారం అలాట్‌మెంట్లు చేస్తే రిజిస్ట్రేషన్‌కు పోకుండా ఆ కుటుంబానికి ఖర్చులు కలిసి వస్తాయని వారు సజెస్ట్ చేశారు. రిజిస్ట్రేషన్ అవాయిడ్ కావొచ్చు కదా అని వారి ఉద్దేశం.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి: అధ్యక్షా, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో మ్యుటేషన్ పద్ధతిని ప్రవేశపెట్టాము. ఎవరైనాసరే గంటల తరబడి నిలబడకుండా వెంటనే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి కూడా సబ్ రిజిస్ట్రార్లకు ఆదేశాలివ్వడం కూడా జరిగింది.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: అధ్యక్షా, డికెటి పట్టాలను, స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చిన పట్టాలను అమ్ముకునేందుకు హక్కులు కల్పిస్తామని ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయిపోయింది. ప్రజలంతా అనుకుంటున్నదేమంటే – ఇదేమీ ఖర్చుతో కూడుకున్న పని కాదు. డబ్బులు అవసరం లేదు. వారికిచ్చిన భూమిని వాళ్లు అమ్ముకునే హక్కును కల్పించడం జరగాలి. డికెటి పట్టాలైతే అమ్మకూడదని, ఒకవేళ ఎవరైనా కొంటే జైలుకు పోతారని రకరకాలుగా ప్రచారం ఉంది. డికెటి పట్టాలు పొందిన వ్యక్తి అవసరం వచ్చినప్పుడు పిల్లల పెళ్లికో, చదివించుకోవడానికో అమ్ముకునేలా మామూలుగా పట్టాదారు పాసుపుస్తకాలకు సెటిల్‌మెంట్ పట్టాకు ఎట్లా హక్కు ఉందో అట్లా హక్కు ఇస్తామని అన్నాము. దాని మీద ప్రభుత్వం ఏమి యోచన చేస్తోంది? ఎప్పుడు చర్యలు తీసుకుంటుంది? ఈ పాసు పుస్తకాలు ఇచ్చేటప్పుడు కూడా అవినీతి చాలా జరుగుతోంది. దాన్ని అరికట్టడానికి జన్మభూమి కమిటీలు పెట్టుకుని ఈ పాసు పుస్తకాలు ఇచ్చే ఏర్పాట్లను చేయిస్తారా? అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి: అధ్యక్షా, ఈ డికెటి పట్టాల గురించి గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో రెండు, మూడు మీటింగ్‌లు ఆల్‌రెడీ జరపడం జరిగింది. ఫైలు కూడా తయారైంది. సి.ఎం.గారికి పంపించాము. సి.ఎం.గారు ఆ ఫైల్ చూసి, ఫైనలైజ్ చేస్తేనే ఆ డికెటి పట్టాల గురించి ఒక నిర్ణయానికి రాగలుగుతామని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు (శాసనసభ నియోజక వర్గం): అధ్యక్షా, మీ భూమి పోర్టల్‌లో అప్లికేషన్ పెడుతూనే దాదాపు 1935లో రిజిస్ట్రేషన్ అయిన భూములకు కూడా డాట్స్ వస్తున్నాయి. డాట్స్ వస్తున్నాయంటే అవి గవర్నమెంట్ భూముల క్రింద లెక్క. 1935 తరువాత 15, 20 ట్రాన్సాక్షన్లు ఆ భూములపై జరిగి ఉన్నాయి. ఆర్ఎస్ఆర్‌లో ఉన్నాయి. అందువల్ల పాస్‌బుక్కులు ఇవ్వడం లేదు.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి (శాసనసభ నియోజక వర్గం): కోర్టులు కూడా అనుకూలంగా తీర్పిచ్చాయండీ.

SRI.B.CHANGAL RAYUDU: He is correct Sir.

మిస్టర్ ఛైర్మన్: ఆయన చాలా హుషారు. ఆయనకు (శ్రీ బి.చంగల్ రాయుడు గారికి) ఎవరైనా మధ్యలో అందిస్తేనే కష్టం.

శ్రీ బి. చంగల్ రాయుడు: సార్, ఆయన చెప్పింది కరెక్టే. నేను చెప్పేది కూడా మీరు వినాలి. దీనిమీద ఎవరెవరైతే డాట్స్ కలిగి ఉన్నారో వాళ్లంతా కోర్టుకు వెళుతున్నారు. కోర్టులు మొట్టికాయలు వేసిన తరువాత వివరాలు ఎంటర్ చేస్తున్నారు. కోర్టులు మొట్టికాయలు వేయకుండానే మనం ఇవ్వలేమా? వాటిని మనం సరిదిద్దిలేమా? సరిదిద్దే ప్రయత్నం మీరేమన్నా చేస్తున్నారా? ఒకవేళ చేయకపోతే చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: శ్రీనివాసులు గారూ..

శ్రీ బి.చంగల్ రాయుడు: సార్, ఒక్క నిమిషం. సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడిగారి వాయిస్‌ని నేను స్ట్రెంగ్తెన్ చేస్తున్నాను. ఆల్‌రెడీ మనం బిఎస్‌ఓలో సెక్షన్-9లో 1, 2, 3, 4 క్రింద ఒక అమెండ్‌మెంట్ తెచ్చాము. డికెటి పట్టాలు పొందిన బీదవాళ్లు అమ్మవచ్చు, కొనొచ్చు అని ఉంది. అది ఎందువల్ల అమలు జరగడం లేదు? గతంలో మనమే ఇక్కడ ఆ బిల్లును పాస్ చేశాము. అది అమలుచేయలేదు. అదే స్వాతంత్ర్య సమరయోధులైతే పదేళ్ల తరువాత అమ్ముకోవచ్చు. కర్ణాటకలో అయితే 15 ఏళ్లకు అన్ని భూములూ అమ్ముకోవచ్చు. మన దగ్గర అమ్ముకునే వసతి లేదు. సెక్షన్-9ని అమెండ్ చేసిన తరువాత కూడా ఇంకా దాన్ని ఇక్కడ అమలుచేయలేకపోతున్నారు. దాని విషయంలో ఏం నిర్ణయించారనేది మీ ద్వారా మంత్రి గారి నోటి నుండి వినాలని ఉంది సార్.

శ్రీ గౌనివారి శ్రీనివాసులు(నామినేటెడ్): అధ్యక్షా, మీ ఇంటికి మీ భూమి అనేది రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి కార్యక్రమం. చాలా ఆశలు పెట్టుకున్నాము. బ్రహ్మాండంగా ఇది జరగాలనే ఉద్దేశంలో మనమంతా కూడా ఉన్నాము. కానీ, ఇక్కడ పట్టాదారు పాసు పుస్తకాలు మొదట ప్రింట్ కాకుండా పోయిన పరిస్థితుల్లో, మళ్లీ ఇప్పుడు కొత్త పుస్తకాలు వచ్చిన తరువాత కొంతమంది అధికారులు మీకు ముందుగా రాసి పాసు పుస్తకాలిస్తామని చెబుతున్నారు. అలాంటివి క్రిందిస్థాయిలో మేము చూస్తున్నాము. కాబట్టి, ఆవిధంగా జరగకుండా అందరికీ కూడా సక్రమంగా పాసు పుస్తకాలు లభించే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి: అధ్యక్షా, చుక్కలు పెట్టే విధానం బ్రిటీషు కాలం నుండీ వచ్చింది. ఇప్పుడు లేటెస్ట్‌గా కంప్యూటరైజ్ చేసిన దాంట్లో కూడా తప్పులు దొర్లుతున్నాయి. కాబట్టి, పాత విధానంలో ఒక డాట్ తప్పుపోతే నేచురల్‌గా అధికారి అయిన వాడు తనపైన భారం వేసుకోకుండా కోర్టుకు పొమ్మని చెబుతున్నాడు. దీన్ని సవరించడానికి మేము ఎగ్జామిన్ చేస్తున్నాము. ఈ డాట్స్ విషయంలో the decision will be taken very soon. ఇప్పుడు ల్యాండ్ ఓనర్స్ అని చెప్పి పట్టాదారు పాసు పుస్తకాలు కావాలని ఎవరైతే కోరుతున్నారో వారికి అందజేయడానికి త్వరలోనే ఒక విధానం తెస్తాము. తరువాత డికెటి పట్టాల గురించి చాలా వరకు ప్రజల్లో ఒక అపోహ ఉంది. ఎందుకంటే, మేనిఫెస్టోలో దీని గురించి చెప్పాము. అయితే, త్వరగా డెసిషన్ తీసుకోలేదు. ఇప్పటికే రెండేళ్లు అయ్యింది. ఆల్‌రెడీ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో మీటింగ్ పెట్టుకుని ఫైల్‌ని సి.ఎం.గారి వద్దకు పంపించాము. త్వరలోనే ఆ ఫైలు ముఖ్యమంత్రిగారి నుండి తిరిగివస్తే, దానిపైన డెసిషన్ తీసుకుంటాము. కానీ, అన్ని విధాలుగా ఆలోచించి కర్ణాటకలోగానీ, మిగతాచోట్ల ఏ విధంగా జరిగిందో ఆ విధానాన్నే చాలావరకు పాటిస్తామని కూడా మీకు తెలియజేస్తున్నాను.

## సిరా నుండి కొడికొండ వరకు జాతీయరహదారి

ప్రశ్న నెం.9004 (5)
శ్రీ గుండుమల తిప్పేస్వామి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన రవాణా, రోడ్లు & భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారిలో భాగంగా సిర (కర్ణాటక) నుండి మడకసిర, హిందూపూర్ మరియు కొడికొండ చెక్‌పోస్టు మీదుగా జాతీయ రహదారిని వేయడానికి హామీ ఇచ్చిందా;

ఆ) అయితే, సదరు పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

గౌరవనీయులైన రవాణా, రోడ్లు & భవనాల శాఖ మంత్రి (శ్రీ శిద్దా రాఘవరావు):

అ) అవునండీ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సవివరమైన ప్రాజెక్టు నివేదికను రూపొందించిన పర్యవసానానికి లోబడి కొడికొండ చెక్‌పోస్టు నుండి ప్రారంభించి లేపాక్షి మరియు హిందూపూర్ మీదుగా మడకసిర వరకు కొత్త జాతీయ రహదారికి కేంద్ర ప్రభుత్వ రోడ్లు, రవాణా & రహదారుల మంత్రిత్వ శాఖ, 09-02-2016 తేదీగల తన లేఖలో "సూత్రప్రాయ ఆమోదాన్ని " ఇచ్చింది.

ఆ) కొత్తగా ప్రకటించిన ("సూత్రప్రాయ ఆమోదం") జాతీయ రహదారులను 2/4 లైన్ల సమగ్రాకృతి స్థాయిలో పెంచడం కోసం డిపిఆర్‌లను రూపొందించడంతోపాటు ప్రాజెక్టు నిర్వహణ కోసం కన్సల్టెన్సీ సర్వీసుల నిమిత్తం 22-03-2016ను బిడ్ గడువు తేదీగా విజయవాడలోని జాతీయ రహదారుల సూపరింటెండింగు ఇంజనీరు ఇప్పటికే టెండర్లను పిలవడం జరిగింది. మంజూరు కోసం సవివరమైన ప్రాజెక్టు నివేదికను రోడ్లు, రవాణా & రహదారుల మంత్రిత్వ శాఖకు సమర్పించడమవుతుంది. సవివరమైన ప్రాజెక్టు నివేదికను ఆమోదించిన తరువాత పనిని పూర్తి చేయడానికి రెండు సంవత్సరాల కాలపరిమితిని తగురీతిగా నిర్ణయిస్తూ టెండర్లను ఆరంభించడమవుతుంది.

శ్రీ గుండుమల తిప్పేస్వామి(శాసనసభ నియోజక వర్గం): అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో మొట్టమొదటి ప్రశ్నకు అవునండీ అన్నారు. జాతీయ రహదారిని హిందూపురం నుండి మడకశిర వరకు పొడిగించినందుకు మన ప్రియతమ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారికి, కేంద్రమంత్రివర్యులు శ్రీ నితిన్ గడ్కరీగారికి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రివర్యులు శ్రీ శిద్ధా రాఘవరావుగారికి మనస్ఫూర్తిగా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రస్తుతం ఈ రోడ్డు అసంపూర్తిగా ఉంది. మడకశిర నుండి కొడికొండ చెక్‌పోస్టు వరకు జాతీయ రహదారిని వేస్తామని అన్నారు.

ఉ. 10.20

అధ్యక్షా, మడకశిర ప్రాంతంనుంచి నవ్యాంధ్రప్రదేశ్‌లోని అమరావతి రాజధానికి రావాలంటే దాదాపు 750 కిలోమీటర్లు దూరం అవుతుంది. ఈ విషయమై మనం ఆ రోజే కేంద్రాన్ని అడిగాము. విజయవాడకు కేంద్రమంత్రి శ్రీ గడ్కరిగారు వచ్చినప్పుడు కర్ణాటక బోర్డర్‌వరకు పొడిగిస్తామని అన్నారు. అదేవిధంగా, దీనికి సూత్రప్రాయంగా కూడా అంగీకరించారు. కానీ, ఇప్పటివరకు అది నెరవేరలేదు. దయచేసి కర్ణాటక బోర్డర్‌లో ఉన్నటువంటి శిరలో 234 కి.మి. రహదారి నేషనల్ హైవే-4గా ఉంది. అలాగే, మంగుళూరు నుంచి మద్రాస్ నేషనల్ హైవే ఒకటి, బెంగుళూరు నుంచి బాంబే నేషనల్ హైవేలను కలిపినట్లయితే చాలా అనుకూలంగా ఉంటుంది. కావున దయచేసి ఈ 50, 60 కిలోమీటర్ల రహదారిని అంటే, మడకశిర నుంచి కర్ణాటక ప్రాంతంలో ఉన్న శిర

ప్రాంతం వరకు అంటే, నేషనల్ హైవే 4 వరకు కలపవలసిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ రాము సూర్యారావు (ఉపాధ్యాయ నియోజకవర్గం–తూర్పు, పశ్చిమ గోదావరి): అధ్యక్షా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకి సంబంధించి గుండుగొలను నుంచి జాతీయ రహదారి నల్లచెర్ల, దేవరపల్లికి దారి ఉంది.

మిస్టర్ ఛైర్మన్: సూర్యారావుగారు ఇది మేథమెటిక్స్ క్లాసులో ఇంగ్లీషు టీచింగ్‌లాగా ఇస్తే ఎలా? సబ్జక్ట్ మేటర్ మాట్లాడండి.

శ్రీ రాము సూర్యారావు: అధ్యక్షా, నేను జాతీయ రహదారుల గురించే చెబుతున్నాను. జాతీయ రహదారిని డైవర్ట్ చేశారు. దానికి 50 కిలోమీటర్ల దూరం అదనంగా వచ్చింది. అది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి కూడా భారం అయింది. దానిని దృష్టిలో పెట్టుకుని ఆ జాతీయ రహదారిని మరల యథాస్థానానికి తీసుకువెళ్తారా, లేదా అనేది తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడిగి తెలుసుకుందామని అడుగుతున్నాను.

శ్రీ శిద్దా రాఘవరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ జి. తిప్పేస్వామి గారు అడిగినట్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 5324/2015 లో 03.11.2015 లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక లెటర్‌ను కేంద్ర ప్రభుత్వానికి రాయటం జరిగింది. ఈ రాష్ట్రంలో ఉన్న సుమారు 1602 కిలోమీటర్ల రహదారులను జాతీయ రహదారులుగా కలుపుకోమని అందులో పేర్కొనడం జరిగింది. అయితే, 05.12.2015వ తేదీన విజయవాడలో జరిగిన సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుగారు కేంద్రమంత్రి శ్రీ గడ్కరిగారి కోరిక మేరకు సుమారు 1150 కిలోమీటర్లను జాతీయ రహదారులుగా తీసుకోవాలని కోరగా, అదే సమావేశంలో కేంద్ర మంత్రిగారు కూడా అంతర్ రాష్ట్రానికి సంబంధించి తప్పకుండా సహాయ సహకారాలను అందిస్తామని చెప్పటం జరిగింది. కానీ, తరువాత కేంద్ర ప్రభుత్వ రహదారులు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ వాటన్నింటిని కూడా కుదించి 1205 కిలోమీటర్ల వరకు చేయటం జరిగింది. దానిలో భాగంగానే కర్ణాటక నుండి శిర ప్రాంతం వరకు దాదాపు 18 కిలోమీటర్ల దూరం ఉంది. తరువాత కర్ణాటక నుండి మడకశిర 47 కిలోమీటర్లు, మడకశిర నుండి కోడికొండ చెక్‌పోస్టు 55 కిలోమీటర్లుగా ఉంది. ఇందులో తగ్గించిన దానిలో 102 కిలోమీటర్లలో దాదాపు 55 కిలోమీటర్ల మేర మాత్రమే రహదారి మంజూరు అయ్యింది. గౌరవ సభ్యులు అడిగిన వాటికి సంబంధించి కూడా ప్రపోజల్స్ పంపించి తప్పకుండా కర్ణాటక నుండి మడకశిర 47 కిలోమీటర్లను కూడా పూర్తి చేస్తామని సభాముఖంగా హామీ ఇస్తూ సెలవు తీసుకుంటున్నాను.

## ప్రాథమిక విద్యను ప్రోత్సహించడం

ప్రశ్న నెం.8898(24)
డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో సర్వశిక్షా అభియాన్‌ను అమలు చేయడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చిన నిధుల వివరాలు ఏమిటి?

ఆ) సర్వశిక్షా అభియాన్ ద్వారా ప్రాథమిక విద్యను ప్రోత్సహించడానికి చేపడుతున్న కార్యకలాపాలు ఏమిటి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు):

అ) 2015–16 సంవత్సరానికి ఎస్.ఎస్.ఎ ను అమలు చేయడంలో నిధుల సమీకరణ విధానం ఈ క్రింది విధంగా ఉంది

కేంద్రప్రభుత్వ వాటా – 60 శాతం

రాష్ట్ర ప్రభుత్వ వాటా – 40 శాతం

ఆ) పాఠశాలల నిర్వహణలో చురుకైన సామాజిక భాగస్వామ్యంతో సామాజిక, ప్రాంతీయ, లింగ భేద అంతరాలను పూరించడం ద్వారా సార్వత్రిక ఎలిమెంటరీ విద్యను సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంలో 2001–02 నుండి సర్వశిక్షా అభియాన్‌ను అమలు చేయడమయింది.

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి (స్థానికసంస్థలు–విశాఖపట్నం): అధ్యక్షా, మన అదృష్టం కొద్దీ ఈ రోజు మంత్రిగారే మన సభలో ఉండటం కూడా ఈ సభకి కొంత వెలుగునిచ్చిందని చెప్పి తమ ద్వారా మనవిచేసుకుంటున్నాను. గౌరవ మంత్రిగారు సూక్ష్మగ్రాహులు. వారికి అన్ని విషయాలు త్వరగా తెలుస్తాయి. ఎస్.ఎస్.ఎ., అంటే సర్వశిక్ష అభియాన్, ఇది చాలా ప్రధానమైనటువంటి విషయం. It is Government of India’s Flagship Programme for achievement of universalisation of elementary education in a time bound manner as mandated by 86th amendment of the Constitution of India, making free and compulsory education to the children between 6 and 14 years of age group as a Fundamental Right.

అధ్యక్షా, ఈ విధంగా మన రాష్ట్రంలో దీనిని ఎంతవరకు ముందుకు తీసుకువెళుతున్నామనేది చాలా ప్రధానం. ప్రాథమిక విద్య కూడా చాలావరకు ప్రైవేటీకరణ అయిపోయింది. ప్రభుత్వ పాఠశాలలు, సర్వశిక్ష అభియాన్‌లో కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దాదాపు 60 శాతం మేర భరిస్తున్నదని మంత్రిగారు తెలియచేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వ వాటా 40 శాతం వరకు ఉండేది. ఇదివరకేమో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా 65:35 శాతంగా ఉండేది. ఇందులో పెద్ద తేడా ఏమీ లేదు. 14వ ఫైనాన్స్ కమిషన్ వచ్చిన తరువాత మనకు నిధులు చాలా ఎక్కువగా రావడం జరుగుతోంది. ఇదివరకటి కంటే ఇప్పుడు మనకు డబ్బులు చాలా ఎక్కువగా వస్తున్నాయి. కానీ, ఎలిమెంటరి ఎడ్యుకేషన్‌కి ప్రభుత్వం బడ్జెట్‌లో చాలా తక్కువ శాతం ఇచ్చారు. ఇంత తక్కువ ఇవ్వడంవల్ల అనుకున్నటువంటి ఫలితాలు మనం సాధించగల్గుతున్నామా అన్నది ప్రధానం. ఎందుకంటే, ఇది అందరికీ సంబంధించినటువంటి విషయమే.

అధ్యక్షా, ఈమధ్యన విశాఖపట్టణంలో అన్ని రాష్ట్రాల సమావేశం ఒకటి జరిగింది. ఆ సమావేశంలో మన రాష్ట్రంనుంచి ఇతర రాష్ట్రాలనుంచి వచ్చినవారు చెబితే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక పాఠశాలల్లోని విద్యకు ఎక్కువ నిధులు కేటాయిస్తున్నాయని మన వాళ్ళకు చెప్పారు. కానీ, అనుకున్నంతగా మనకు అది ఉన్నట్లు కనిపించడం లేదు. 2015–16 ఆర్థిక సంవత్సరంలో మనకు మొత్తం ఇచ్చినటువంటి బడ్జెట్ రమారమి రూ. 21,606 కోట్లు. అందులో ఈ ప్రాథమిక విద్యకు కేటాయించిన బడ్జెట్ చాలా తక్కువగా ఉంది. దీనికి కారణం ఏమిటంటే ఫండమెంటల్స్

లేకుండా మిగిలినవి చేయడం వల్ల, మనం అనుకున్న ఫలితాలను, ఆశించిన ఫలితాలను రాబట్టలేకపోతున్నాము.

ఇక, రెండవ అంశం ఏమిటంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులు లేవు. ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీల్లో చేరటానికి ఫీజులు చాలా తక్కువ. ప్రైవేట్ పాఠశాలల్లో 2, 3వ తరగతుల ఫీజులు కూడా చాలా ఎక్కువ. ఈ విషయం గౌరవసభ్యులకు తెలుసు. ఇటువంటప్పుడు మన పాఠశాలలో ప్రాథమికంగా ఇటువంటి విద్యను నేర్పాలనుకున్నప్పుడు తప్పనిసరిగా వసతులు కల్పించాలి. అక్కడ బాత్‌రూంలు కట్టించాలి, ప్లేగ్రౌండ్స్ ఉండాలి. మనకు మంచి టీచర్లు ఉన్నారు. ఎక్కడా లోపం లేదు, కానీ మనం వారిని ఉపయోగించుకోలేక పోతున్నాము. వారిని ఉపయోగించుకునేటట్లుగా ప్రభుత్వం కొన్ని విధానాలను రూపొందించాలి.

అధ్యక్షా, మరొక విషయం ఏమిటంటే స్వాపింగ్ అని, మ్యాపింగ్ అని కొన్ని పాఠశాలలను మనం కలిపేశాం. ఈవిధంగా కలపడంవల్ల ఏమవుతున్నదంటే, దాదాపు 3 కిలోమీటర్లు దాటిన తరువాత కూడా పాఠశాల లేకపోవడంతో సామాన్యులు పాఠశాలలకి వెళ్లలేకపోతున్నారు. ఇంతకీ ఇబ్బందులు పడేది పేదవాళ్ళే. ఈ పేదవారియొక్క విద్య కోసం మనం తగిన ఏర్పాట్లు చేసినప్పుడే అది యూనివర్సలైజేషన్ అవుతుంది, అందరికీ కూడా విద్య వస్తుంది, తద్వారా అక్షరాస్యత పెరుగుతుంది, నిరక్షరాస్యత లేకుండా చేస్తాము, అప్పుడే మనం సాధించగలుగుతాం. కాబట్టి ఈ స్కూల్స్‌ని ఏవిధంగా బలోపేతం చేస్తారు, వీటికి ఎంత బడ్జెట్ పెంచుతారు మొదలైన విషయాలను గౌరవ మంత్రిగారు తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

ఉ.10.30

శ్రీ సోము వీర్రాజు: సర్వశిక్ష అభియాన్ అనే దాని మీద మంత్రివర్యులు ఎన్నివేల కోట్లు రాష్ట్రవ్యాప్తంగా ఖర్చు పెడుతున్నారు? ఈ సర్వశిక్ష అభియాన్ గురించి పెద్దలు చెప్పారు. కార్పొరేట్ స్కూల్స్‌కి ప్యారలల్, అదే శక్తివంతంగా గ్రామ స్థాయి విద్యను అమలు చేయాలనే ఆలోచనతో ఈ పథకాన్ని మురళీ మనోహర్ జోషి గారు ప్రవేశ పెట్టడం జరిగింది. దీనిలో కంప్యూటర్ చదువు ఉండేది. దానిని సవ్యంగా అమలు జరపడానికి అవకాశం ఉందా అనే విషయాన్ని మంత్రివర్యులు తెలియజేయాలని అధ్యక్షుల వారిని కోరుతున్నాను. ప్రతీ సంవత్సరం 32% క్లాస్ రూమ్స్‌కు ఖర్చు పెట్టాలి. తరగతి గదులకు మూడు లక్షలు ఖర్చు పెట్టాలి. గతంలో తక్కువ ఉండేది. ఇప్పుడు దానిని పెంచారు. అనుకున్న ప్రకారం సర్వశిక్ష అభియాన్‌లో క్లాస్ రూమ్స్ కన్స్ట్రక్షన్ జరుగుతోందా, పేరెంట్స్ కమిటీ సమావేశం పెట్టాలి. దీనిలో పది శాతం నిధులు శిక్షణకు ఖర్చు పెడుతున్నారు అధ్యక్షా. రూ.4000 కోట్లు ఈ సర్వశిక్ష అభియాన్‌కి ఖర్చు పెట్టినట్లయితే పది శాతం అంటే రూ.400కోట్లు శిక్షణకు ఖర్చు పెడుతున్నారు. ఉపాధ్యాయులకు సంబంధించినటువంటి అనేకమంది పెద్దలు ఉన్నారు. మేము చదువుకున్నప్పుడు శిక్షణ ఏమి ఉండేది కాదు. రూ.400కోట్లు ఈ శిక్షణకు ఖర్చవుతుందా? ప్రతి వేసవికాలంలో కూడా అన్ని స్కూల్స్‌లో కూడా ఈ శిక్షణ ఇచ్చేటువంటి కార్యక్రమం ఉంది. అది ఎంత వరకూ సబబు?

సార్, ఇంకా ఈ సర్వశిక్ష అభియాన్‌లో చాలా ప్రశ్నలు ఉన్నాయి. 20,30 అంశాలున్నాయి. ఈ హౌస్ ద్వారా, కొన్ని విషయాలు మంత్రివర్యులను అడగాలి. ఈ శిక్షణకి నిధులు ఏవిధంగా ఖర్చు

పెడుతున్నారు? అలానే యన్.జి.వోస్ ద్వారా పాఠశాలలు కూడా ఏర్పాటుచేయాలి. కొన్ని చోట్ల పిల్లలు సరిగా లేకపోతే, స్కూల్స్‌కి రాకపోతే యన్.జి.వోస్ ద్వారా కూడా స్కూల్స్ సర్వశిక్ష అభియాన్‌లో ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని పాఠశాలలు వాటిని అమలు చేస్తున్నాయి అనేది తెలియజేయాలి. అట్లానే ఈ మధ్య కాలంలో అన్ని స్కూల్స్‌లో సి.యస్.ఆర్ ద్వారా మరుగుదొడ్లు కట్టేటువంటి కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. సర్వశిక్ష అభియాన్ ద్వారా దీని మెయిన్‌టెనెన్స్ కోసం ప్రతీ ఆరు నెలలకు బడ్జెట్టును రిలీజ్ చేస్తున్నారు. అది ఏ రేషియోలో హైస్కూల్‌కు ఎంత, అప్పర్ ప్రైమరీకి ఎంత, బోర్డు స్కూల్‌కయితే ఎంత అనే విషయాన్ని మంత్రివర్యులు తెలియజేయాలి. నేను ముఖ్యమైన ఒక పాయింట్ ప్రస్తావించి ఉపసంహరించుకుంటాను.

అధ్యక్షా, చాలా స్కూల్స్‌లో కాంపౌండ్ వాల్ లేని మూలంగా, పరీక్షా నిర్వహణ కేంద్రాలు పెట్టడానికి చాలా ఇబ్బందిగా ఉంది. తూర్పుగోదావరి జిల్లాలోకూడా అలాంటి పాఠశాలలు ఉన్నాయి.

మిస్టర్ ఛైర్మన్ : ఉంటే సప్లిమెంటరీ వెయ్యండి.

శ్రీ సోము వీర్రాజు: ఇది సప్లిమెంటరీ ప్రశ్నే, అట్లాంటి ప్రపోజల్‌కు ఏమైనా ప్రయారిటీ ఇవ్వడానికి అవకాశం ఉందా? 35 కార్యక్రమాలు ఈ సర్వశిక్ష అభియాన్‌లో అమలు చేయవచ్చు. లైబ్రరీ కూడా ఏర్పాటు చేయాలి. ఏ స్కూల్‌కి కూడా లైబ్రరీ ఉండడంలేదు. ధర్మం డిబ్బి అని కూడా ఏర్పాటు చేస్తారు సర్వశిక్ష అభియాన్‌లో ధర్మం డిబ్బి అంటే పిల్లలు డబ్బులు పడేస్తే అవి తీసి అందులో వేయాలి. మీరు ఎవరైనా ఒక్క సారి పాఠశాలలు చెక్‌చేస్తే ఆ ధర్మం డిబ్బి అసలు ఏర్పాటు చేస్తున్నారా అనే విషయాన్ని మంత్రివర్యులు తెలియజేయవలసినదిగా కోరుతున్నాను. ఇవన్నీ స్టడీ చేసి మీరు కొంత అవగాహన కల్పించాలని కోరుకుంటున్నాను.

డా.ఎ.ఎస్.రామకృష్ణ (ఉపాధ్యాయ నియోజకవర్గం–కృష్ణా, గుంటూరు): అధ్యక్షా, మన దేశంలో ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి అనేక కార్యక్రమాలు చేపట్టాము.

మిస్టర్ ఛైర్మన్: మనము ఇప్పుడు దీని గురించి మాట్లాడకూడదు. మీరంతా టీచర్సు, మీ దగ్గర చాలా ఇన్‌ఫర్మేషన్ ఉంటుంది.

డా. ఎ.ఎస్. రామకృష్ణ: ఒకే ఒక్క అంశము, 2009లో మనకి నిర్బంధప్రాథమిక విద్యా చట్టము వచ్చింది. అది అన్ని రాష్ట్రాలలో, దేశాలలో అమలుపరిచాలి. అది 2010 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చింది. మన రాష్ట్రంలో కూడా, ఈ నిర్బంధప్రాథమిక విద్యా చట్టము అనేటువంటిది అనుకున్న మేరకు అమలు కావడంలేదు. ఎందుకని దీనిని మనము అమలు పరచలేకపోతున్నాము.

మిస్టర్ ఛైర్మన్: సప్లిమెంటరీ వెయ్యండి.

డా. ఎ.ఎస్. రామకృష్ణ: ఈ ప్రశ్నను నేను సప్లిమెంటరీ వేస్తున్నాను.

డా. బచల పుల్లయ్య (ఉపాధ్యాయ నియోజకవర్గం–కడప, అనంతపురం, కర్నూలు) : అధ్యక్షా, సర్వశిక్ష అభియాన్ ద్వారా హైస్కూల్స్‌లోని గానీ, ఎలిమెంటరీ స్కూల్స్‌లోగాని అడిషనల్ క్లాస్ రూమ్స్ Constructions జరుగుతున్నాయి అధ్యక్షా. అయితే అడిషనల్ క్లాస్ రూమ్స్ కోసం amount sanctions అయ్యినాయే గాని, ఒక దశ వరకూ మంజూరు అయినాయి. మిగతా స్కూల్స్‌కి మంజూరు కాలేదు. చాలా స్కూల్స్ ఫౌండేషన్ వరకూ వచ్చినాయి. కొద్దిగా క్లాస్‌రూమ్స్ వరకూ Constructions జరిగిన నేపథ్యంలో మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే Constructions లో ఉన్న అడిషనల్ క్లాస్ రూమ్స్ ఎప్పటిలోగా పూర్తిచేస్తారు?

శ్రీ మహ్మద్ అహ్మద్ షరీఫ్ (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఈ సర్వశిక్ష అభియాన్ ద్వారా ఏదైతే ఉర్దూ టీచర్ల కొరత ఉందో అది తీర్చడానికి ఇది మంచి సాధనంగా ఉపయోగపడుతుంది. అయితే ఇప్పటివరకూ ఈ సర్వశిక్ష అభియాన్ కింద ఎంత మంది ఉర్దూ టీచర్లను అపాయింట్ చేశారన్న సమాచారాన్ని, మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అంతే కాకుండా SC,ST,BC కింద రిజర్వు అయిన టీచర్ పోస్టులు సంవత్సరాల తరబడి, ఉర్దూ టీచర్ల పోస్టులు భర్తీ కాకుండా ఖాళీగా ఉంటున్నాయి. దీని వలన పిల్లలు డ్రాప్‌అవుట్ అయిపోతున్నారు. కాబట్టి సర్వశిక్ష అభియాన్ ద్వారా తాత్కాలికంగా మనం టీచర్లను అపాయింట్ చేసుకొనే అవకాశం ఉంటే, ప్రభుత్వం దాని మీద ఆలోచన చేస్తుందా? ఉర్దూ టీచర్లను సర్వశిక్ష అభియాన్ కింద ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపుతుందా, అనే దానిని మీ ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు: అధ్యక్షా, ఏదైతే గౌరవ సభ్యులు, పెద్దలు, మూర్తిగారి దగ్గరనుంచి వీరరాజుగారు, రామకృష్ణగారు, పుల్లయ్యగారు, సోదరులు షరీఫ్‌గారు అందరూ కూడా, ఈ ప్రాథమిక విద్యకు సంబంధించి చాలా కన్‌సర్న్‌గా వారి ఆలోచనలు తెలియజేసారు. ముందుగా మూర్తిగారు మాట్లాడుతూ బడ్జెట్ పరంగా తగ్గించిన దానికి చిన్న సందేహాన్ని వెల్లబుచ్చారు. అయితే ఒక్క సారి ఫిగర్స్ గాని చూచినట్లయితే ప్రత్యేకించి రాష్ట్ర ప్రభుత్వం, ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి యొక్క ఆలోచనల ప్రకారం ఈ రాష్ట్రాన్ని ఒక Knowledge State గా చేయాలి, ఒక ఎడ్యుకేషన్ హబ్‌గా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాము. అంతేకాకుండా ఒక quality education అందించాలి. మంచి, మోరల్స్, వాల్యూస్, ఎథిక్స్ తో కూడిన విద్యనందించాలి. ఒక రెస్పాన్సిబుల్ సిటిజన్స్‌గా పిల్లలను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో అనేక రిఫార్మ్స్ కూడా చేస్తున్నాము. బడ్జెట్ పరంగా మనకు లోటు ఉన్నప్పటకీ కూడా, ఈ విద్యా శాఖకు ఎప్పుడూ కూడా లోటు రానివ్వకూడదని, దీనికి ఎలాగైనా సరే ప్రయారిటీ పెట్టి మేము బడ్జెట్ అలోకేట్ చేస్తామని చెప్పడం జరిగింది. క్రితము సంతవ్సరము బడ్జెట్ ప్రాథమిక విద్యకు రూ.14,962 కోట్లు విడుదల చేస్తే, ఈ సంవత్సరము రూ.17,500 కోట్లు ఈ ప్రాథమిక విద్యకు కేటాయించడం జరిగింది. ఈ ప్రాథమిక విద్య పట్ల, ప్రభుత్వం యొక్క ఆలోచన ఏమిటి అనేది దీని ద్వారా తెలుస్తుంది. అయితే మన గౌరవసభ్యులందరూ వెలిబుచ్చిన ఆందోళనలు గాని, వారు చెప్పిన సలహాలు ఇవన్నీ కూడా చాలా వరకూ వాస్తవాలు ఉంటాయి. అయితే దీనికి కారణాలు కూడా ఆలోచించాల్సి ఉంటుంది. ఈ విద్యావ్యవస్థ అనేది గత కొన్ని సంవత్సరాలుగా పూర్తిగా నిర్వీర్యం అయిపోవడం, ఈ ప్రభుత్వ విద్య అనేది దీటుగా తయారైతే దానికి సమాంతరంగా పుంజుకోవడం ఎప్పటికప్పుడు అది పెరుగుతూ ఉంటే, ప్రభుత్వం ఇన్ని వేలకోట్ల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికీ కూడా ఈ ప్రభుత్వ స్కూల్స్‌లో అడ్మిషన్స్ కూడా తగ్గుతూ ఉన్నాయి. నాకు కూడా దాని మీద చాలా ఆవేదనగా ఉంది. ఈ మధ్య చాలా మంది ఎవరైతే టీచర్స్,

గ్రాడ్యుయేట్స్ ఎం.ఎల్.సిలు ఉన్నారో వారితో ఒక సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. మనకు ఇవన్నీ సమస్యలు ఉన్నాయి. ప్రభుత్వం నుండి డబ్బులు ఖర్చుపెడుతూవున్నాము. డి.ఎస్.సి కూడా నిర్వహిస్తున్నాం. ఆర్.టి.ఎ ప్రకారం చూచిన కూడా స్టూడెంట్, టీచర్ రేషియోలో కూడా హైయస్ట్ మనది. బెస్ట్ రేషియో మనది. 1:30 ఉండాల్సింది 1:23 ఉంది. రేషనలైజ్ చేస్తున్నాము, అనేక రిఫార్మ్స్ చేస్తూవున్నాము. చేస్తున్నప్పటికీ కూడా ఎందుకు సంవత్సరం, సంవత్సరం ఎన్‌రోల్‌మెంట్ ప్రభుత్వంలో తగ్గుతుంది. ఏమి చేస్తే బావుంటుందని కూడా వారితో చర్చించడం జరిగింది. చాగంటి కోటేశ్వరరావుగారు, పట్టాభిరామ్ గారు అలాగే వరప్రసాద్ రెడ్డిగారితో కలిపి, ఈ పిల్లలలో కరికులం దగ్గరనుంచి మిగతా ఈ యాటిట్యూడ్ ఎలా ఉండాలి ఇవన్నీ మాట్లాడడంకోసం ఒక అనుభవజ్ఞుల కమిటీ అడ్వైజరీ కమిటీ కూడా వేసి వారితో కూడా మాట్లాడుతున్నాము. అదే విధంగా టాయిలెట్స్‌కు సంబంధించినవి కానివ్వండి, అడిషనల్ క్లాస్‌రూమ్స్ కానివ్వండి, లైబ్రేరీ బిల్డింగ్స్ కానివ్వండి, కాంపౌండ్‌వాల్స్ కానివ్వండి, మిగతా పర్నిచర్ కానివ్వండి ఏదైతే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందో. ఏదైనా ఒక విద్యలో మనం పర్‌ఫెక్షన్ సాధించాలంటే ముఖ్యంగా ఒకప్రక్క ఫ్యాకల్టీ కావాలి, రెండవ ప్రక్క సరియైన మౌలిక సదుపాయాలు కావాలి. మనదగ్గర చాలా స్కూల్స్‌లో ఈ మౌలిక సదుపాయాలు తక్కువగా ఉన్నాయి. ఈ మధ్య ముఖ్యమంత్రిగారు కూడా మాట్లాడి మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ క్లాస్‌రూమ్స్ దగ్గరనుంచి, కాంపౌండ్‌వాల్స్ దగ్గరనుంచి, కిచెన్, పర్నిచర్ దగ్గరనుంచి అన్నీ కూడా మొత్తం ఏర్పాటు చేసి స్కూల్స్‌లో గానీ, హైస్కూల్‌లో గానీ ఎక్కడ కూడా ఎటువంటి వస్తువుకు సంబంధించి లోపము లేకుండా వంద శాతము ఫుల్ ఫిల్ చేయాలంటే ఏమి చేయ్యాలి. దీనికి ఎంత ఖర్చు అవుతుంది అని చెప్పి మా శాఖాధికారులతో మాట్లాడి ఒక ఎస్టిమేషన్ కూడా తయారు చేయడం జరిగింది.

ఉ.10.40

దానికి దాదాపు రూ.10,000 కోట్ల మేరకు అంచనా వేశాము. ఏ ఏ జిల్లాలలో ఏ స్కూల్స్ ఉన్నాయో చూసి, ఎలిమెంటరీ పాఠశాలలనుండి హైస్కూలు స్థాయి వరకూ ఎక్కడెక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమస్యలు ఉన్నాయో తెలుసుకుని వాటి వివరాలను తయారు చేయమని చెప్పాము. ఆ విధంగా అధికారులు చేస్తున్నారు. ఆ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెడితే ఆయన కూడా ఆలోచించి తప్పకుండా చేద్దాము, మౌలిక సదుపాయాలను సమకూరుద్దామని అన్నారు. క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇస్తామని మీరు హామీ ఇవ్వండి, అందుకు ఏమేం కావాలో నేను సమకూరుస్తానని ఆ సందర్భంలో ముఖ్యమంత్రిగారు నాతో అన్నారు. కాబట్టి, దీనిని మేము ఛాలెంజ్‌గా తీసుకున్నాము. సభ్యుల ఆవేదనను అర్థం చేసుకున్నాము. రాబోయే రోజులలో ప్రాథమిక విద్యను ఛాలెంజ్‌గా తీసుకుని ఖచ్చితంగా నాణ్యమైన విద్యను అందచేసేందుకు సంస్కరణలను చేపట్టి, ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలతో మాట్లాడి ఏ విధంగా వారు వారి ఫెసిలిటీస్ గురించి పోరాడుతున్నారో, అలాగే వారి బాధ్యతలను కూడా తెలియచేసి, టీచర్స్‌కు ట్రైనింగ్ ఇచ్చి, వాళ్ల పాత్ర ఏమిటి, వాళ్ల రెస్పాన్సిబిలిటీ ఏమిటి, ఈ సొసైటీ వారి పట్ల ఎటువంటి ఆశలు పెట్టుకుందనేది వాళ్లకు తెలియచేసి, రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్‌ని ప్రాథమిక విద్యా రంగంలో ఒక మోడల్ స్టేట్‌గా చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాము. అందుకు పెద్దలందరితో ఒక కమిటీని వేస్తున్నాము. వారి సలహాలను తీసుకుని రాబోయే రోజులలో వాటిని అమలు చేస్తామని తెలియచేస్తున్నాను.

పాఠశాలల్లో మరుగుదొడ్లు గురించి చాలామంది సభ్యులు అడిగారు. సిఎస్ఆర్ లో ఏమేం చేస్తున్నారని అడిగారు. అందుకు సమాధానంగా, ఎక్కడెక్కడ అవసరమో అక్కడ దాదాపు 16 వేల

టాయిలెట్స్‌ను కట్టడం జరిగింది. అందులో ముఖ్యంగా ఫైనాన్స్ కార్పొరేషన్ వారు దాదాపు 10వేల టాయిలెట్స్‌ను స్పాన్సర్ చేశారు. దానితోపాటు GAIL, NTPC వంటి అనేక సంస్థలు సహాయం చేశాయి. వాటి నిర్వహణ నిమిత్తం ప్రైమరీ స్కూల్స్‌లో రూ.2,000, మిగతా స్కూల్స్‌లో రూ.2,500లు ఇవ్వడం జరుగుతోంది. అదే విధంగా ఆటస్థలాలు, కాంపౌండ్ వాల్స్, అడిషనల్ క్లాస్ రూమ్స్, కిచెన్ షెడ్స్, లైబ్రరీ వంటివి ఏవైతే అవసరమో వాటన్నింటినీ ప్రొవైడ్ చేయాలనే ఆలోచన ఉన్నది. వీటన్నింటినీ దశలవారీగా ప్రొవైడ్ చేసి ఈ రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా తయారు చేస్తామని తెలియచేస్తున్నాను.

## రైతులకు వ్యవసాయ పరికరాలు

ప్రశ్న నెం. 9189 ( 25 )
శ్రీ పప్పల చలపతిరావు ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని చిన్నకారు రైతులకు 50 శాతం రాయితీతో వ్యవసాయ పరికరాలను సమకూరుస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అభ్యుదయ రైతులకు (ఆదర్శ రైతులు) ఉచితంగా పరికరాలను సమకూర్చేందుకు ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):

అ) అవునండీ.

ఆ) లేదండీ.

శ్రీ పప్పల చలపతిరావు (స్థానికసంస్థలు–విశాఖపట్నం): అధ్యక్షా, మంత్రిగారు రెండవ ప్రశ్నకు సమాధానంగా లేదండీ అని చెప్పారు. అయితే, ఇక్కడ ఆదర్శ రైతులని అన్నాము. ఆదర్శ రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న ఆదర్శ రైతులు కాదండీ. ఎవరైతే పెద్ద రైతులు ఆదర్శంగా వ్యవసాయం చేస్తారో వారికి ఉచితంగా ఈ పరికరాలను అందచేస్తే వారిని చిన్న రైతులు అనుసరించడానికి, అనుకరించడానికి కూడా ఉపయోగపడుతుందని మంత్రిగారికి సూచిస్తున్నాను. మరొక విషయమేమంటే, మా విశాఖ జిల్లాలో 4 షుగర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఏటికొప్పాక, చోడవరం, తాండవ, దుంపాల గూడ ప్రాంతాలలో అవి ఉన్నాయి. ఈ నాలుగు షుగర్ ఫ్యాక్టరీల పరిస్థితి మూసివేసే విధంగా ఉన్నది. ఎందుకంటే, రైతు చెరుకు పండించడానికి ఎక్కువ ఖర్చు అవుతుందని అనుకుని చెరుకు పెంచడం మానేస్తే రా–మెటీరియల్ లేక ఈ నాలుగు ఫ్యాక్టరీలను మూసివేసే పరిస్థితి ఏర్పడింది. దాని గురించి నేనెందుకు మాట్లాడుతున్నానంటే, అనకాపల్లిలో ఆచార్య రంగా రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సెంటర్ ఉన్నది. ఆ సెంటర్లో కొంతమంది సైంటిస్ట్‌లు కలిసి చెరుకు కటింగ్ మిషన్, చెరుకు ఆకు నూర్చే యంత్రం ఒకటి, చెరుకును నాటే యంత్రాలను తయారు చేశారు. ఈ మూడింటిని రైతులకు అందచేస్తే చెరుకు వేయడానికి బాగా ఉపయోగపడతాయి. తద్వారా ఆ చెరుకు ఫ్యాక్టరీలు పనిచేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి, ఈ మూడు యంత్రాలకు సబ్సిడీ ఇస్తారా అని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఈ వ్యవసాయ పరికరాలు పేద రైతులకు సబ్సిడీ కింద ఇవ్వడం జరుగుతోంది. మరి పేద రైతులను గుర్తించడం ఎవరి పని అని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఆ రైతులను జె.డి.గారు గుర్తిస్తారా, ఏ.డి. గుర్తిస్తారా, ప్రజాప్రతినిధులు గుర్తిస్తారా అనేదేమీ తెలియకుండా ఏదో ఒక కార్యక్రమం పెట్టి ఇవ్వడం జరుగుతోంది. అక్కడకు వెళ్లిన తరువాత ఆ ప్రజాప్రతినిధి పళ్లికిలించడం తప్ప పేద రైతులను గుర్తించే పరిస్థితి కనబడడం లేదు. కేవలం అక్కడ వాళ్లు చెప్పినవాళ్లకు పరికరాలను ఇవ్వడం జరుగుతోంది. దయచేసి పర్యవేక్షణ క్రింద ఏ పేద రైతుకైతే పరికరాలను ఇవ్వాలనుకున్నారో ఆ పేద రైతులను గుర్తించే నిమిత్తం పర్యవేక్షణ అధికారులను నియమించి వారి ద్వారా అతను పేద రైతా, కాదా అతడికి ఇవ్వవలసిన అగత్యముందా లేదా అనేదానిని చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఎస్సీ, ఎస్టీ పేద రైతులు చాలామంది ఉన్నారు. కానీ, వారికి ఏ మాత్రం సహాయం అందడం లేదని తమద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

శ్రీ ద్వారపురెడ్డి జగదీశ్వర రావు (స్థానిక సంస్థలు-విజయనగరం): అధ్యక్షా, రైతులకు డ్రిప్ ఇరిగేషన్ మెటీరియల్ చాలా ముఖ్యమైనది. పామాయిల్ వంటి పంటలు 30 సంవత్సరాల వరకూ ఉంటుంది. అయితే, 10 సంవత్సరాలకల్లా ఆ మెటీరియల్ పనికిరాకుండా పోతుంది. కాబట్టి, వాళ్లకు మళ్లీ సబ్సిడీ మీద తిరిగి ఇచ్చే అవకాశం ఏమైనా ఉంటుందా అని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (స్థానికసంస్థలు-గుంటూరు): సార్, ఈ పథకం ఆశయం అయితే చాలా మంచిది. ఎందుకంటే కొంతవరకూ ఈ మెకనైజేషన్‌ను విస్తృతంగా చేయాలనే ఉద్దేశంతో చేస్తున్నారు. దీనిలో మంత్రిగారు అవునండీ, లేదండీ అని రెండే చెప్పారు. అవునండీ అనే సమాధానంలో ఏఏ పరికరాలకు సబ్సిడీ ఇస్తున్నారనే వివరాలను ఎక్కడా ఇవ్వలేదు. ఒక్కొక్క పంటను బట్టి ఒక్కొక్క పరికరం ఉంటుందని మంత్రిగారికి తెలుసు. పసుపు రైతులకు ఒక విధమైన పరికరం ఉంటుంది, అట్లాగే, చెరుకు పంటకు ఒక రకమైన పరికరం ఉంటుంది. డ్రిప్ ఇరిగేషన్ వంటి పరికరాలు కొన్ని ఉంటాయి. ట్రాక్టర్లకు కూడా సబ్సిడీ ఇస్తున్నారని ఈ మధ్య మీడియాలో నేను చూశాను. అయితే, అది ఇంతవరకూ ఎక్కడైనా అమలయిందా? నేనైతే సొసైటీలో చాలా చోట్ల మీరేమైనా ఇస్తున్నారా అని అడిగాను. వారు కూడా మాకెక్కడా ఇవ్వడం లేదని అన్నారు. ఎక్కడైనా ఆ విధానం అమలయిందా? అమలయితే ఏ రేటుకి ఇస్తున్నారు? సబ్సిడీ ఎంత అనే వివరాలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సభ్యులు శ్రీ పప్పల చలపతిరావు గారు చెప్పినదాంట్లో హేతుబద్ధత ఉన్నది. ఆర్గానిక్ ఫార్మింగ్ ఈ మధ్య విరివిగా చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం కూడా ఈ ఆర్గానిక్ ఫార్మింగ్‌ను ప్రోత్సహించాలని అనుకుంటున్నది. ఇందులో మీరు చిన్నకారు, సన్నకారు రైతులు అని అనకుండా ఆర్గానిక్ ఫార్మింగ్ చేసే ప్రతి రైతును ప్రోత్సహించినట్లయితే, రైతులు అటువైపు మొగ్గుచూపే అవకాశం ఏర్పడుతుంది. గతంలో కొన్నిచోట్ల సర్వీస్ సెంటర్లు పెట్టి, వాటిల్లో ఎక్విప్‌మెంట్స్ ఉంచి ఎవరికైతే కావాలో వారికి రెంట్‌కి ఇచ్చేవారు. మరి అది కొనసాగుతుందా లేదా, ఇప్పుడు ఎందుకు కొనసాగించకూడదు అనేదానిపై మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (శాసనసభ నియోజకవర్గం): రైతులకు ఇచ్చే పరికరాలను వారి అవసరాలకు తగినట్లుగానే ఇస్తున్నారా, లేకపోతే ఒక ప్యాకేజీలాగా ఇస్తున్నారా అనేది మా ప్రశ్న. కొద్దికాలం క్రిందట ఒక మెట్ట ప్రాంత రైతుకి ట్రాక్టర్ కావలసి వచ్చినప్పుడు ఆ రైతుకి ఆ మెట్ట భూమి దున్నే నాగలి సెట్ కావాలి గానీ, పల్లపు భూములను దున్నే దంపు సెట్స్ అక్కర్లేదు. అయితే, అక్కడ ఒక ప్యాకేజి కింద ట్రాక్టర్ తీసుకుంటే, ఇవి కూడా తీసుకోవాలని పెట్టడం వల్ల రైతులకు తమ పనికి అవసరమయ్యే ట్రాక్టర్‌ను తీసుకుని మిగతా పరికరాలు అంటే తమకు అక్కర్లేనివాటిని పక్కన పెట్టే పరిస్థితి వస్తున్నది. అందువల్ల మేమనేదేమంటే, ఏ రైతుకి ఏది అవసరమో వాటినే సబ్సిడీ ద్వారా ఇస్తే బాగుంటుందని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, సభ్యులు శ్రీ పప్పల చలపతి రావు అడిగిన దానికి సమాధానంగా, స్మాల్ ఫార్మర్స్ మరియు ఎస్సీ, ఎస్టీలకు కేంద్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తున్నది. మిగతా రైతులకు 40 శాతం ఇస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ 50 శాతం ఇస్తున్నాము, ఎస్సీ, ఎస్టీ, స్మాల్ ఫార్మర్స్‌కు 70 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతోంది. విశాఖ జిల్లాలో ఉన్న 4 షుగర్ ఫ్యాక్టరీలకు చెరకు వేసే రైతులకు 3 రకాల కొత్త మిషన్లు వచ్చాయని చెప్పారు. వాటికి కూడా సబ్సిడీ ఇస్తారా అని సభ్యులు అడిగారు. అయితే, వాటిని మా డిపార్ట్‌మెంట్‌కు పంపించి అవి నాణ్యతగా ఉన్నాయని, రైతులకు ఉపయోగపడుతుందని అధికారులు నిర్ధారిస్తే వాటిపై సబ్సిడీ ఇచ్చేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని మనవిచేస్తున్నాను. ఆ మూడు పరికరాలు ఉపయోగపడతాయనుకుంటే వాటిని ఆ ప్రాంతానికే కాకుండా రాష్ట్రమంతటా కూడా సబ్సిడీ పరిధిలోకి తీసుకోవడానికి ఎటువంటి అభ్యంతరం లేదని మనవిచేస్తున్నాను.

ఉ. 10.50

అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ రైతులకు అందడం లేదని సభ్యురాలు శమంతకమణి గారు అంటున్నారు. చంద్రబాబుగారి ప్రభుత్వం వచ్చిన తర్వాతనే 70 శాతం ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీ మీద ఇస్తున్నాము. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు దరఖాస్తుచేసిన వారికి ఇవ్వకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడానికి కూడా ఎటువంటి అభ్యంతరం లేదు. ఎస్సీ, ఎస్టీ రైతులను ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తూ ఉంది. కనుక అటువంటివి ఏవైనా సభ్యుల దృష్టిలో ఉంటే మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే తప్పకుండా వారిపై చర్యలు కూడా తీసుకుంటాము. సభ్యులు జగదీశ్వర రావు గారు డ్రిప్, స్ప్రింకిల్ పరికరాలు 10 సంవత్సరాలు మాత్రమే పనిచేస్తున్నాయని అడిగారు. ఆ పది సంవత్సరాలు పనిచేయడం కోసం నిర్వహణ ఖర్చులను కూడా ఇచ్చాము. వాటి లైఫ్ 10 సంవత్సరాలు కాబట్టి ఆ తర్వాత కూడా కావాలంటే తిరిగి మళ్లీ డ్రిప్, స్ప్రింకిల్ పరికరాలను ఇవ్వడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు.

అదేవిధంగా, పెద్దలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు ట్రాక్టర్లు ఇస్తున్నారని మీడియాలో వచ్చిందని అంటున్నారు. ట్రాక్టర్లను రూ. 1 లక్షల మీద సబ్సిడీపై ఇస్తున్నాము. అదే, పెద్ద ట్రాక్టర్లయితే, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, బి.సి. సబ్‌ప్లాన్‌లో 25 శాతం సబ్సిడీపై ఇస్తున్నాము. రాయలసీమలో 4 జిల్లాలకు మాత్రం 50 శాతం సబ్సిడీని ఇస్తున్నాము. గౌరవముఖ్యమంత్రిగారు రాయలసీమ జిల్లాలకు వెళ్లినపుడు ఆ నాలుగు జిల్లాలకు మాత్రమే 50 శాతం సబ్సిడీకి అంగీకరించారు, ఇవ్వడం కూడా జరిగింది. సుమారు 1700 ట్రాక్టర్లకు దాదాపు రూ. 33 కోట్లు

సబ్సిడీ కోసం కేటాయించాము. అంటే, రూ. 1,93,000 లు సీలింగ్‌ను కూడా పెట్టాము. అవే ట్రాక్టర్లు మిగిలిన 9 జిల్లాల్లో రూ. 1 లక్షల సబ్సిడీ మీద ఇస్తున్నాము. పెద్ద ట్రాక్టర్లయితే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌లో 25 శాతం సబ్సిడీ కూడా ఉన్నది. గౌరవసభ్యులు అప్పారావు గారు అడిగిన విషయం, ఇంతకుముందు ప్యాకేజి సిస్టమ్ ఉండేది. గత ప్రభుత్వంలో ఒక ట్రాక్టరును తీసుకుంటే, కొన్నింటిని లింకప్ చేసి అన్నీ తీసుకోవాలని అనేవారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కోరుకున్న కంపెనీ ఇస్తున్నాము. ఏది కావాలంటే అదే ఇస్తున్నాము. ఎక్కడా సపోర్ట్ లేదు, ఎక్కడా లింకేజి కూడా లేదు. అది తీసుకుంటే ఇది కూడా తీసుకోవాలని ఈప్రభుత్వం వచ్చిన నాటి నుంచి లేదు. చాలా స్పెసిఫిక్‌గా ఆర్డరు ఇచ్చాము. ఎక్కడైనా రైతును ఈ కంపెనీకి సంబంధించి మాత్రమే తీసుకోవాలని అధికారులు ఇన్‌సిస్ట్ చేసినా వారిపై కూడా చర్యలు తీసుకోవడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. ఎక్కడా లింకేజి అనేటటువంటి ప్రశ్నే లేదు. ఏ కంపెనీకి చెందిన వ్యవసాయ పనిముట్టు కావాలంటే, వాటిని ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

## పంటలకు నష్టపరిహారం

ప్రశ్న నెం. 9111 (26)
శ్రీ బి.చంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) పంట నష్టాలకు సంబంధించి రైతులకు చెల్లింపులు పెండింగులో ఉన్నాయన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, జిల్లావారీగా ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):

అ) అవునండీ.

ఆ) వివరాలను తెలిపే పట్టికను అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.

శాసనపరిషత్తులోని ప్రశ్న నెం. 9111 లోని (బి) ఖండానికి సమాధానం

జిల్లా వారీగా పెండింగులో ఉన్న ఇన్ పుట్ సబ్సిడీ వివరాలు

| వరుస సంఖ్య | విపత్తు | జిల్లా పేరు | దెబ్బతిన్న ప్రాంతం హెక్టార్లలో | అవసరమైన ఇన్ పుట్ సబ్సిడీ లక్షలలో | నష్టపోయిన రైతుల సంఖ్య |
|---|---|---|---|---|---|
| 1 | కరవు – 2014 | అనంతపురము | 3123.13 | 497.22 | 2214 |
| 2 | | కడప | 4666.83 | 699.96 | 4712 |
| 3 | | నెల్లూరు | 6364.61 | 954.64 | 7498 |
| 4 | | చిత్తూరు | 781.60 | 102.24 | 1084 |
| 5 | | ప్రకాశం | 740.86 | 111.13 | 967 |
| | | **మొత్తం** | **15677.03** | **2365.19** | **16475** |
| 1 | కరవు - 2015 | అనంతపురము | 6.00 | 1.14 | 4 |
| 2 | | కడప | 1513.20 | 302.64 | 1658 |
| 3 | | నెల్లూరు | 1352.99 | 286.83 | 1477 |
| 4 | | చిత్తూరు | 392.50 | 78.5 | 1185 |
| 5 | | కర్నూలు | 1030.61 | 152.43 | 2188 |
| 6 | | ప్రకాశం | 23.20 | 4.64 | 19 |
| 7 | | గుంటూరు | 512.99 | 76.95 | 1126 |
| | | **మొత్తం** | **4831.49** | **903.13** | **7657** |
| 1 | అకాల వర్షాలు – 2015 | అనంతపురము | 1189.32 | 257.68 | 2045 |
| 2 | | కడప | 1342.29 | 351.05 | 3547 |
| 3 | | కర్నూలు | 376.22 | 89.22 | 713 |
| 4 | | నెల్లూరు | 139.29 | 26.44 | 159 |
| 5 | | చిత్తూరు | 352.88 | 55.36 | 890 |
| 6 | | ప్రకాశం | 178.29 | 40.22 | 256 |
| 7 | | గుంటూరు | 22.69 | 5.08 | 37 |
| 8 | | కృష్ణా | 9.61 | 2.37 | 17 |
| 9 | | తూర్పు గోదావరి | 83.07 | 20.57 | 216 |
| 10 | | పశ్చిమ గోదావరి | 40.24 | 10.01 | 95 |
| | | **మొత్తం** | **3733.90** | **858.00** | **7975** |
| 1 | భారీ వర్షాలు / వరదలు - 2015 (రోవన్) | కడప | 4137.03 | 777.33 | 8626 |
| 2 | | నెల్లూరు | 4438.63 | 801.01 | 9041 |
| 3 | | చిత్తూరు | 3164.89 | 480.48 | 7540 |
| 4 | | ప్రకాశం | 1045.08 | 156.76 | 1886 |
| | | **మొత్తం** | **12785.63** | **2215.58** | **27093** |
| | వెరశి మొత్తం | | **37028.05** | **6341.90** | **59200** |

**ప్రత్తిపాటి పుల్లారావు,**
**వ్యవసాయ, అగ్రి-ప్రాసెసింగ్, మార్కెటింగ్, గిడ్డంగులు,**
**పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ,**
**ఉద్యానవనం, పట్టు పరిశ్రమల శాఖ మంత్రి.**

---

శ్రీ బి.చంగల్ రాయుడు: అధ్యక్షా, రైతులకు 2014 వ సంవత్సరంలో కరవు, 2015వ సంవత్సరంలో కరవు, 2014వ సంవత్సరంలో భారీ వర్షాలు, వరదలు, భారీ గాలుల వల్ల మా ప్రాంతంలో అరటితోట బాగా దెబ్బతినడం జరిగింది. దానిని ఏ క్యాటగిరీగా తీసుకున్నారో కూడా తెలియదు. ఇప్పటివరకూ దాదాపు రూ. 560 కోట్లు ఇవ్వవలసి ఉందని చెబుతున్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలలలోపు పరిశ్రమల రంగానికి ఉండే సబ్సిడీని దాదాపు రూ. 2500 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. మేము ఉదయం టీ త్రాగాలంటే పుల్లారావు గారు గుర్తుకువస్తారు. పాలు, పెరుగు, బువ్వ రైతుకు సంబంధించిన అన్ని శాఖలు వారిదగ్గర ఉన్నాయి. ఆ రైతులు వారికి గుర్తుకు రాలేదా సార్, మాకు మాత్రం వారు గుర్తుకువస్తున్నారు. ఏనెల

డబ్బును ఆ నెలలో వారికి ఇచ్చేస్తే బాగుంటుంది. అరటితోట పడిపోయింది, దానిని తీసి పారేయడానికి ఆ డబ్బులు ఉపయోగపడతాయి. దాదాపు రూ. 50 వేలు అరటితోట మీద ఖర్చుచేయాలి. 30 శాతం పంట డ్యామేజి అయితేనే మనం ఇస్తున్నాము. కేవలం రూ. 6 వేలు మాత్రమే వారికి చేతికి వస్తుంది. దానిని ఎత్తివేయడానికి రూ. 12 వేలు ఖర్చవుతుంది. వారికి సరైన సమయంలో ఇస్తే, పంట పెట్టుకోవడానికి వీలుంటుంది కదా? వారికి నిధులను వెంటనే రిలీజ్ చేయాలని, ఎప్పటిలోగా రిలీజ్ చేస్తారో తెలియజేయవలసిందిగా మరియు సభకు హామీ ఇవ్వాలని తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

మొన్న మామిడి పూత చాలా బాగా వచ్చింది. నేను పుట్టిన తర్వాత ఆ విధంగా మామిడి పూత ఎప్పుడూ రాలేదు. కానీ, ఇక్కడ అంత పంట రాలేదు. దానిని హార్టీకల్చర్ డ్యామేజి క్రింద భావించి రైతుకు ఏదైనా పరిహారం చెల్లిస్తారా? ఎందుకంటే, మామిడి పంట ఒక్క శాతం కూడా సరిగా రాక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. మామిడిపూత పంటకు కేంద్రప్రభుత్వం వద్ద ఇన్సూరెన్స్ పథకం ఉందని చెబుతున్నారు. దానిని మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలకు మాత్రమే తీసుకున్నారు. దానిని కూడా అమలుచేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి. రైతాంగానికి ఇవ్వవలసినవి ప్రభుత్వం సమకూర్చాలి, పంట డ్యామేజి క్రింద మామిడి పూతను కూడా తీసుకోండి. అరటిపంటలో నీరు నిలిచిపోయి పాడైపోవడం వల్ల అరటి తోటంతా పతనమై పోయింది. బొప్పాయి పంట కూడా పతనమై పోయింది. అరటితోటకు, బొప్పాయి, మామిడిని కూడా పంట డ్యామేజిగా తీసుకుని పరిహారం చెల్లించాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రైతుగా పుల్లారావు గారికి మంచి అనుభవం ఉంది కాబట్టి వారు తక్షణమే సానుకూలంగా స్పందిస్తారని నేను తమరిద్వారా కోరుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: బడ్జెట్ ప్రసంగం మరియు గవర్నరు గారి ప్రసంగం సందర్భంలో ఆర్థికశాఖ మంత్రిగారు సమాధానం కూడా ఇచ్చారు. అప్పుడు ఉండరు, ఇప్పుడు వస్తారు.

డా.ఎం.గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం–కడప,అనంతపురం, కర్నూలు): అధ్యక్షా, పంట నష్టపరిహారం లక్షమంది రైతులకు అనంతపురం జిల్లాలో అందలేదు. దాదాపు రూ. 110 కోట్లు అందలేదని చెబుతున్నారు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: హార్టీకల్చర్‌దా, అగ్రికల్చర్‌దా?

డా.ఎం.గేయానంద్: అగ్రికల్చర్‌ది. ఎందుకు అందడం లేదంటే, ఆధార్‌తో లింక్ లేదు, అక్కౌంట్లు సరిగా లేవని జవాబు చెబుతున్నారనేది ఉంది. ఆధార్‌తో లింకు లేదా అక్కౌంట్లకు సంబంధించిన సాంకేతిక కారణాల వల్ల నిజంగా వారికి రావలసిన బకాయిలు ఏవైతే ప్రభుత్వం ఇవ్వడం లేదో ఎప్పటిలోగా ఆ రూ. 110 కోట్ల బకాయిలను చెల్లిస్తారో చెప్పవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: అధ్యక్షా, కడప జిల్లాలో 2012-13 సంవత్సరంలో శనగపంట కోసం చాలామంది ఇన్సూరెన్సును చెల్లించారు. దాని ప్రీమియంను కూడా ఇన్సూరెన్స్ కమిటీ కూడా సమ్మతించడం జరిగింది. కానీ, 54 వేల మంది రైతులు ఇన్సూరెన్సును చెల్లిస్తే, 29 వేల మందికి మాత్రమే ఇన్సూరెన్సును మంజూరుచేసి వారికి పంట నష్టపరిహారం చెల్లించడం

జరిగింది. మిగిలిన 24 వేల మంది రైతులు కూడా ప్రతిరోజు రోడ్డుమీదకు రావడం ఇబ్బందికరంగా ఉంది. ఈ 24 వేల మంది రైతుల గురించి నష్టపరిహారం చెల్లిస్తారా, ఎప్పటిలోగా చెల్లిస్తారో తెలియజేయవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ మేకా శేషుబాబు (స్థానికసంస్థలు-పశ్చిమగోదావరి): అధ్యక్షా, ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి పశ్చిమగోదావరి జిల్లాలో 80 శాతం వరకూ కూడా వరిపంట నష్టపోవడం జరిగింది. గణాంకాల్లో 95 మంది రైతులను మాత్రమే చూపించడం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీ గురించి కూడా మంత్రిగారిని గతంలో అడగడం జరిగింది. రైతులు అక్కడ లక్షలాది ఎకరాల పంటను నష్టపోవడం జరిగింది. ఇక్కడ చూపించిన గణాంకాలకు, అక్కడున్న గణాంకాలకు చాలా తేడా ఉందనే విషయాన్ని తెలియజేస్తూ, ఇన్‌పుట్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 11.00

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చంగల్‌రాయుడుగారు మామిడి, అరటి, బొప్పాయి తోటలకు ఇన్‌పుట్ సబ్సిడీ అడిగారు. 2014 సంవత్సరంలో 15677 ఎకరాల పంట దెబ్బతినగా, 16475మంది రైతులకు రూ.23.65కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా 2015 సంవత్సరంలో 4831హెక్టార్లు. 903 లక్షల రూపాయలు దీనికి వచ్చే అమౌంట్. జూన్ నుంచి సెప్టెంబర్ వరకూ ఉద్యానపంటలలో 7657మంది రైతులకు నష్టం వచ్చింది. అదేవిధంగా అకాల వర్షాలవల్ల 3733 హెక్టార్ల పంట పాడయ్యింది. రూ.858లక్షలు. 7975మంది రైతులున్నారు. అలాగే నవంబర్, డిసెంబర్‌లో పడిన వర్షాలకు వచ్చేటప్పటికి 37028 హెక్టార్లు పాడయ్యింది. ఇన్‌పుట్ సబ్సిడీ రూ.6341లక్షలు, 59200మంది రైతులున్నారు. ఇవన్నీ కూడా ఉద్యాన పంటలకు సంబంధించినది.

పంట పూతకు వచ్చింది కానీ కాపుకు రాలేదని గౌరవ సభ్యులు చంగల్‌రాయుడుగారు అడిగారు. చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం కాబట్టి, రైతులు నష్టపోవడానికి వీలులేకుండా మా సైంటిస్టులు వెళ్ళి పరిశీలించిన తరువాత ఆ రైతులను ఆదుకునే విషయంలో ప్రభుత్వం ఒక ఆలోచన చేస్తుందని మీకు తెలియజేస్తున్నాను.

గేయానంద్‌గారు అనంతపురం గురించి మాట్లాడారు. అనంతపురంలో వ్యవసాయానికి ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తంమీద రూ.79కోట్లు పెండింగ్ ఉంది. 2014-15 సంవత్సరానికి సంబంధించి మొత్తం రూ.858కోట్లు ఇస్తే, అందులో అత్యధికంగా అనంతపురం జిల్లాకే రూ.560కోట్లు ఇవ్వడం జరిగింది. అక్కడ కొన్ని పాసుబుక్కులు నకిలీవి కావడంవల్ల, కొన్ని ఆధార్ మ్యాచింగ్ కాకపోవడంవల్లకానీ మొత్తానికి చూస్తే 2014-15 సంవత్సరానికి సంబంధించి రూ.79.54కోట్లు మాత్రమే పెండింగ్ ఉంది. అదికూడా అండర్ వెరిఫికేషన్‌లో ఉన్నాయి. అవికూడా క్లారిఫికేషన్ వచ్చిన తరువాత విడుదల చేయడం జరుగుతుంది. ఆధార్ క్లియర్‌గా ఉంటే అక్కడ వెరిఫికేషన్‌లో క్లియర్ చేస్తున్నారు. అమౌంట్‌ను కూడా ఆ జిల్లాకే పంపించి అక్కడ రిజర్వ్‌లో ఉంచాము.

అదేవిధంగా సతీష్‌గారు 2012-13 సంవత్సరానికి సంబంధించి ఇన్సూరెన్స్ గురించి అడిగారు. శనగపంటకు సంబంధించి 2012-13 సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న

ఇన్సూరెన్స్‌ను మా ప్రభుత్వం వచ్చిన తరువాత 2015-16 సంవత్సరంలో రూ.132కోట్లు విడుదల చేయడం జరిగింది. బేలన్స్‌కొరకు ఇన్సూరెన్స్ కంపెనీతో చర్చల్లో ఉన్నాము. దానినికూడా విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. వీలైనంత త్వరగా ఇన్సూరెన్స్ కంపెనీల వాళ్ళను పిలిచి సమావేశం నిర్వహించి బేలన్స్‌ను విడుదల చేసి రైతుకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటాము.

శేషుబాబుగారు ఇన్‌పుట్ సబ్సిడీ గురించి అడిగారు. 2014-15 సంవత్సరంలో ఇన్‌పుట్ సబ్సిడీ బేలన్స్ రూ.79.54కోట్లు అలాగే ఉంది. అదేవిధంగా 2015-16 సంవత్సరానికి వచ్చేటప్పటికి రూ.1021కోట్లు పెండింగ్ ఉంది. ఇది కేంద్రప్రభుత్వం నుండి రావలసి ఉంది. కేంద్ర ప్రభుత్వం కరువుకు సంబంధించి రూ.311.63కోట్లు, నవంబర్, డిసెంబర్‌లో వచ్చిన అకాలవర్షాలవల్ల రూ.280.90కోట్లు కేటాయించారు. అయితే అందులో రూ.34కోట్లు మాత్రమే రిలీజ్ చేశారు. మిగిలిన ఫండ్స్ విడుదలకాగానే రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ పెట్టుకుని మొత్తం రూ.1021.23కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ అందచేయడం జరుగుతుంది.

## ప్రభుత్వ ఆసుపత్రులలో భోజన సదుపాయం

ప్రశ్న నెం. 9118 (27)

సర్వశ్రీ రాము సూర్యారావు, డా॥ ఎం.గేయానంద్, ఎండపల్లి శ్రీనివాసులురెడ్డి, ఎం.ఎల్.సిలు.,

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు భోజనాన్ని సమకూర్చడమవుతున్నదా ?

ఆ) అయితే, అట్టి ఆసుపత్రుల వివరాలేమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య మరియు వైద్య విద్యా శాఖ మంత్రి (డా. కామినేని శ్రీనివాస్):

అ) అవునండీ.

ఆ) పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

గౌరవ శాసనపరిషత్తు సభ్యులు శ్రీ రాము సూర్యా రావు, డా. ఎం. గేయానంద్,

శ్రీ ఎండపల్లి శ్రీనివాసులు రెడ్డి గారలు అడిగిన శాసనపరిషత్తు ప్రశ్న నెం. **9118** లోని (బి) ఖండానికి సమాధానం

| వరుస సంఖ్య | ఆసుపత్రి పేరు | పడకల పరిమాణం |
|---|---|---|
| I. | **గుంటూరు** | |
| 1 | ప్రభుత్వ జనరలు ఆసుపత్రి, గుంటూరు | 1177 |
| 2 | ఫీవర్ ఆసుపత్రి, గుంటూరు | 100 |
| | మొత్తం | 1277 |
| II. | కాకినాడ | |
| 1 | ప్రభుత్వ జనరలు ఆసుపత్రి, కాకినాడ | 1085 |
| | **మొత్తం** | 1085 |
| III. | విశాఖపట్టణం | |
| 1 | కింగ్ జార్జ్ ఆసుపత్రి, విశాఖపట్టణం | 1037 |
| 2 | చెస్ట్ & సి.డి. కొరకు ప్రభుత్వ. హెచ్ఐ. వైజాగ్ | 288 |
| 3 | డా. ఆర్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ ఆర్.ఇ.హెచ్ఐ. | 75 |
| 4 | విక్టోరియా ఆసుపత్రి, విశాఖపట్టణం | 147 |
| 5 | ప్రభుత్వ ఇ.ఎన్.టి. ఆసుపత్రి, విశాఖపట్టణం | 100 |
| 6 | మెంటల్ కేర్ కొరకు ప్రభుత్వ హెచ్ఐ., వైజాగ్ | 300 |
| 7 | ఆర్.సి.డి. ఆసుపత్రి, విశాఖపట్టణం | 70 |
| | మొత్తం | 2017 |
| IV. | విజయవాడ | |
| 1 | ప్రభుత్వ జనరలు ఆసుపత్రి, విజయవాడ | 412 |
| 2 | ప్రభుత్వ జనరలు ఆసుపత్రి, మంగళగిరి | 180 |
| 3 | వై.వి.సి.ఆర్.సి.సి. చినకాకాని విజయవాడ | 30 |
| 4 | మంగళగిరి ఆసుపత్రి, మంగళగిరి | 20 |
| | మొత్తం | 642 |
| V. | **శ్రీకాకుళం** | |
| | రిమ్స్ జనరల్ ఆసుపత్రి, శ్రీకాకుళం | 300 |
| | మొత్తం | 300 |
| VI. | **ఒంగోలు, ప్రకాశం జిల్లా** | |
| | రిమ్స్ జనరల్ ఆసుపత్రి, ఒంగోలు | 300 |
| | మొత్తం | 300 |
| | **ఆంధ్రా ప్రాంతం వెరశి మొత్తం** | 5621 |
| | **రాయలసీమ ప్రాంతం** | |
| I. | కర్నూలు | |
| 1. | ప్రభుత్వ జనరలు ఆసుపత్రి, కర్నూలు | 1050 |
| 2. | ప్రాంతీయ కంటి ఆసుపత్రి, కర్నూలు | 75 |

1

| మొత్తం | | 1125 |
|---|---|---|
| II. | అనంతపురము | |
| 1. | ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, అనంతపురము | 500 |
| | మొత్తం | 500 |
| III. | తిరుపతి | |
| 1. | ఎస్.వి.ఆర్.ఆర్.జి.జి.హెచ్ఎల్. తిరుపతి | 710 |
| 2. | ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, తిరుపతి | 152 |
| | మొత్తం | 862 |
| IV. | కడప | |
| 1. | ప్రభుత్వ జనరల్ హెచ్ఐ. ఆర్.ఐ.ఎం.ఎస్ (రిమ్స్), కడప | 750 |
| మొత్తం | | 750 |
| రాయలసీమ రీజియన్ పెరశి మొత్తం | | 3237 |
| ఎ.సి.ఎస్.ఆర్. నెల్లూరు | | 500 |
| పెరశి మొత్తం | | 9358 |

ఏరియా ఆసుపత్రులు:-

| వరుస సంఖ్య | డి. కోడ్ | హెచ్. కోడ్ | ఆసుపత్రి పేరు | పడకలు |
|---|---|---|---|---|
| శ్రీకాకుళం జిల్లా | | | | |
| 1 | 1 | 102 | ఏరియా ఆసుపత్రి, పాలకొండ | 100 |
| 2 | 1 | 105 | ఏరియా ఆసుపత్రి, టెక్కలి | 100 |
| మొత్తం | | | | 200 |
| విజయనగరం జిల్లా | | | | |
| 3 | 2 | 202 | ఏరియా ఆసుపత్రి | 100 |
| మొత్తం | | | | 100 |
| విశాఖపట్టణం జిల్లా | | | | |
| 4 | 3 | 301 | ఏరియా ఆసుపత్రి, నర్సీపట్నం | 100 |
| 5 | 3 | 302 | ఏరియా ఆసుపత్రి, అనకాపల్లి | 100 |
| | | | మొత్తం | 200 |
| తూర్పు గోదావరి జిల్లా | | | | |
| 6 | 4 | 402 | ఏరియా ఆసుపత్రి, అమలాపురం | 100 |
| 7 | 4 | 404 | ఏరియా ఆసుపత్రి, రామచంద్రాపురం | 100 |
| 8 | 4 | 410 | ఏరియా ఆసుపత్రి, తుని | 100 |
| మొత్తం | | | | 300 |

| | | | | |
|---|---|---|---|---|
| పశ్చిమగోదావరి జిల్లా | | | | |
| 9 | 5 | 503 | ఏరియా ఆసుపత్రి, తణుకు | 100 |
| 10 | 5 | 506 | ఏరియా ఆసుపత్రి, తాడేపల్లిగూడెం | 100 |
| 11 | 5 | 509 | ఏరియా ఆసుపత్రి, జంగారెడ్డిగూడెం | 100 |
| మొత్తం | | | | 300 |
| కృష్ణా జిల్లా | | | | |
| 12 | 6 | 604 | ఏరియా ఆసుపత్రి, నూజివీడు | 100 |
| 13 | 6 | 606 | ఏరియా ఆసుపత్రి, గుడివాడ | 100 |
| మొత్తం | | | | 200 |
| గుంటూరు జిల్లా | | | | |
| 14 | 7 | 703 | ఏరియా ఆసుపత్రి, బాపట్ల | 100 |
| 15 | 7 | 704 | ఏరియా ఆసుపత్రి, నరసారావుపేట | 100 |
| మొత్తం | | | | 200 |
| ప్రకాశం జిల్లా | | | | |
| 16 | 8 | 803 | ఏరియా ఆసుపత్రి, చీరాల | 100 |
| 17 | 8 | 805 | ఏరియా ఆసుపత్రి, మార్కాపురం | 100 |
| 18 | 8 | 808 | ఏరియా ఆసుపత్రి, కందుకూరు | 100 |
| మొత్తం | | | | 300 |
| నెల్లూరు జిల్లా | | | | |
| 19 | 9 | 905 | ఏరియా ఆసుపత్రి, గూడురు | 100 |
| 20 | 9 | 906 | ఏరియా ఆసుపత్రి, కావలి | 100 |
| మొత్తం | | | | 200 |
| చిత్తూరు జిల్లా | | | | |
| 21 | 10 | 1002 | ఏరియా ఆసుపత్రి, కుప్పం | 100 |
| 22 | 10 | 1004 | ఏరియా ఆసుపత్రి, మదనపల్లి | 100 |
| 23 | 10 | 1005 | ఏరియా ఆసుపత్రి, శ్రీకాళహస్తి | 100 |
| 24 | 10 | 1012 | ఏరియా ఆసుపత్రి, పలమనేరు | 100 |
| 25 | 10 | 1015 | ఏరియా ఆసుపత్రి, నగరి | 100 |
| మొత్తం | | | | 500 |
| కడప జిల్లా | | | | |
| 26 | 11 | 1103 | ఏరియా ఆసుపత్రి, పులివెందుల | 100 |
| మొత్తం | | | | 100 |
| అనంతపురము జిల్లా | | | | |
| 27 | 12 | 1205 | ఏరియా ఆసుపత్రి, కదిరి | 100 |
| 28 | 12 | 1207 | ఏరియా ఆసుపత్రి, హిందుపూర్ | 100 |
| 29 | 12 | 1210 | ఏరియా ఆసుపత్రి, గుంతకల్లు | 100 |
| మొత్తం | | | | 300 |

<u>సామాజిక ఆరోగ్య కేంద్రాలు</u> :-

| వరుస సంఖ్య | డి. కోడ్ | హెచ్. కోడ్ | ఆసుపత్రి పేరు | పడకలు |
|---|---|---|---|---|
| | | | **శ్రీకాకుళం జిల్లా** | |
| 1 | 1 | 103 | సామాజిక ఆరోగ్య కేంద్రం, పాతపట్నం | 50 |
| 2 | 1 | 104 | సామాజిక ఆరోగ్య కేంద్రం, నరసన్నపేట | 50 |
| 3 | 1 | 106 | సామాజిక ఆరోగ్య కేంద్రం, పలాస | 50 |
| 4 | 1 | 107 | సామాజిక ఆరోగ్య కేంద్రం, ఇచ్ఛాపురం | 30 |
| 5 | 1 | 108 | సామాజిక ఆరోగ్య కేంద్రం, బారువ | 30 |
| 6 | 1 | 109 | సామాజిక ఆరోగ్య కేంద్రం, సోమపేట | 30 |
| 7 | 1 | 110 | సామాజిక ఆరోగ్య కేంద్రం, కోట బోమ్మలి | 30 |
| 8 | 1 | 111 | సామాజిక ఆరోగ్య కేంద్రం, రణస్థలం | 30 |
| 9 | 1 | 112 | సామాజిక ఆరోగ్య కేంద్రం, రాజాం | 60 |
| | | | మొత్తం | 360 |
| | | | **విజయనగరం జిల్లా** | |
| 10 | 2 | 203 | సామాజిక ఆరోగ్య కేంద్రం, ఎస్.కోట | 50 |
| 11 | 2 | 204 | సామాజిక ఆరోగ్య కేంద్రం, గజపతినగరం | 30 |
| 12 | 2 | 206 | సామాజిక ఆరోగ్య కేంద్రం, బాదంగీ. | 30 |
| 13 | 2 | 207 | సామాజిక ఆరోగ్య కేంద్రం, భోగాపురం | 30 |
| | | | మొత్తం | 140 |
| | | | **విజయనగరం జిల్లా** | |
| 14 | 3 | 303 | సామాజిక ఆరోగ్య కేంద్రం, అరకు | 50 |
| 15 | 3 | 304 | సామాజిక ఆరోగ్య కేంద్రం, పాడేరు | 50 |
| 16 | 3 | 305 | సామాజిక ఆరోగ్య కేంద్రం, అగనంపూడి | 50 |
| 17 | 3 | 306 | సామాజిక ఆరోగ్య కేంద్రం, కోటపాడు | 30 |
| 18 | 3 | 307 | సామాజిక ఆరోగ్య కేంద్రం, కోటర్లాట్ల | 30 |
| 19 | 3 | 308 | సామాజిక ఆరోగ్య కేంద్రం, నక్కపల్లి | 30 |
| | | | మొత్తం | 240 |
| | | | **తూర్పుగోదావరి జిల్లా** | |
| 20 | 4 | 403 | సామాజిక ఆరోగ్య కేంద్రం, రాజోలు | 50 |
| 21 | 4 | 405 | సామాజిక ఆరోగ్య కేంద్రం, కొత్తపేట | 50 |
| 22 | 4 | 406 | సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రత్తిపాడు | 30 |

| | | | | |
|---|---|---|---|---|
| 23 | 4 | 407 | సామాజిక ఆరోగ్య కేంద్రం, రంపచోడవరం | 50 |
| 24 | 4 | 408 | సామాజిక ఆరోగ్య కేంద్రం, వై. రామవరం | 30 |
| 25 | 4 | 409 | సామాజిక ఆరోగ్య కేంద్రం, పెద్దాపురం | 50 |
| 26 | 4 | 411 | సామాజిక ఆరోగ్య కేంద్రం, అనపర్తి | 30 |
| | | | మొత్తం | 290 |
| | | | పశ్చిమగోదావరి జిల్లా | |
| 27 | 5 | 502 | సామాజిక ఆరోగ్య కేంద్రం, కొవ్వూరు | 50 |
| 28 | 5 | 504 | సామాజిక ఆరోగ్య కేంద్రం, నర్సాపురం | 50 |
| 29 | 5 | 505 | సామాజిక ఆరోగ్య కేంద్రం, పాలకొల్లు | 50 |
| 30 | 5 | 507 | సామాజిక ఆరోగ్య కేంద్రం, చింతలపూడి | 30 |
| 31 | 5 | 508 | సామాజిక ఆరోగ్య కేంద్రం, భీమవరం | 50 |
| | | | మొత్తం | 230 |
| | | | కృష్ణా జిల్లా | |
| 32 | 6 | 602 | సామాజిక ఆరోగ్య కేంద్రం, అవనిగడ్డ | 50 |
| 33 | 6 | 603 | సామాజిక ఆరోగ్య కేంద్రం, నందిగామ | 50 |
| 34 | 6 | 605 | సామాజిక ఆరోగ్య కేంద్రం, తిరువూరు | 50 |
| 35 | 6 | 607 | సామాజిక ఆరోగ్య కేంద్రం, మైలవరం | 30 |
| 36 | 6 | 608 | సామాజిక ఆరోగ్య కేంద్రం, ఉయ్యూరు | 30 |
| | | | మొత్తం | 210 |
| | | | గుంటూరు జిల్లా | |
| 37 | 7 | 702 | సామాజిక ఆరోగ్య కేంద్రం, రేపల్లె | 30 |
| 38 | 7 | 705 | సామాజిక ఆరోగ్య కేంద్రం, మాచెర్ల | 30 |
| 39 | 7 | 706 | సామాజిక ఆరోగ్య కేంద్రం, సత్తెనపల్లి | 50 |
| 40 | 7 | 707 | సామాజిక ఆరోగ్య కేంద్రం, చిలకలూరిపేట | 30 |
| 41 | 7 | 708 | సామాజిక ఆరోగ్య కేంద్రం, అమరావతి | 30 |
| 42 | 7 | 709 | సామాజిక ఆరోగ్య కేంద్రం, విజయపురి దక్షిణ | 20 |
| | | | మొత్తం | 190 |
| | | | ప్రకాశం జిల్లా | |
| 43 | 8 | 802 | సామాజిక ఆరోగ్య కేంద్రం, కనిగిరి | 50 |
| 44 | 8 | 804 | సామాజిక ఆరోగ్య కేంద్రం, గిద్దలూరు | 50 |
| 45 | 8 | 807 | సామాజిక ఆరోగ్య కేంద్రం, కంభం | 30 |
| | | | మొత్తం | 130 |
| | | | నెల్లూరు జిల్లా | |
| 46 | | | సామాజిక ఆరోగ్య కేంద్రం, ఆత్మకూరు | |
| | | | చిత్తూరు జిల్లా | |
| 47 | 10 | 1003 | సామాజిక ఆరోగ్య కేంద్రం, పుంగనూరు | 50 |
| 48 | 10 | 1006 | సామాజిక ఆరోగ్య కేంద్రం, వాయలపాడు | 30 |

| | | | | |
|---|---|---|---|---|
| 49 | 10 | 1007 | సామాజిక ఆరోగ్య కేంద్రం, సత్యవేడు | 50 |
| 50 | 10 | 1008 | సామాజిక ఆరోగ్య కేంద్రం, పీలేరు | 50 |
| 51 | 10 | 1009 | సామాజిక ఆరోగ్య కేంద్రం, పోత్తూరు | 30 |
| 52 | 10 | 1011 | సామాజిక ఆరోగ్య కేంద్రం, చిన్నగొట్టిగల్లు | 30 |
| 53 | 10 | 1013 | సామాజిక ఆరోగ్య కేంద్రం, సోడమ్ | 30 |
| 54 | 10 | 1014 | సామాజిక ఆరోగ్య కేంద్రం, కలికిరి | 30 |
| 55 | 10 | 1010 | సామాజిక ఆరోగ్య కేంద్రం, చంద్రగిరి | 30 |
| మొత్తం | | | | 330 |
| కడప జిల్లా | | | | |
| 56 | 11 | 1102 | సామాజిక ఆరోగ్య కేంద్రం, రాయచోటి | 50 |
| 57 | 11 | 1105 | సామాజిక ఆరోగ్య కేంద్రం, రాజాంపేట | 50 |
| 58 | 11 | 1106 | సామాజిక ఆరోగ్య కేంద్రం, లక్కిరెడ్డిపల్లి | 30 |
| 59 | 11 | 1107 | సామాజిక ఆరోగ్య కేంద్రం, జమ్మలమడుగు | 50 |
| మొత్తం | | | | 130 |
| అనంతపురము జిల్లా | | | | |
| 60 | 12 | 1203 | సామాజిక ఆరోగ్య కేంద్రం, రాయదుర్గ్ | 30 |
| 61 | 12 | 1204 | సామాజిక ఆరోగ్య కేంద్రం, గుత్తి | 50 |
| 62 | 12 | 1206 | సామాజిక ఆరోగ్య కేంద్రం, పెనుకొండ | 50 |
| 63 | 12 | 1208 | సామాజిక ఆరోగ్య కేంద్రం, ధర్మవరం | 50 |
| 64 | 12 | 1209 | సామాజిక ఆరోగ్య కేంద్రం, తాడిపత్రి | 50 |
| 65 | 12 | 1211 | సామాజిక ఆరోగ్య కేంద్రం, ఉరవకొండ | 30 |
| 66 | 12 | 1212 | సామాజిక ఆరోగ్య కేంద్రం, మడకసిర | 50 |
| 67 | 12 | 1213 | సామాజిక ఆరోగ్య కేంద్రం, చినకొత్తపల్లి | 30 |
| 68 | 12 | 1214 | సామాజిక ఆరోగ్య కేంద్రం, సింగనమల | 30 |
| 69 | 12 | 1215 | సామాజిక ఆరోగ్య కేంద్రం, నల్లమండ | 30 |
| మొత్తం | | | | 400 |
| కర్నూలు జిల్లా | | | | |
| 70 | 13 | 1302 | సామాజిక ఆరోగ్య కేంద్రం, బానగానపల్లి | 50 |
| 71 | 13 | 1306 | సామాజిక ఆరోగ్య కేంద్రం, ఎమ్మిగనూరు | 50 |
| మొత్తం | | | | 100 |
| పరశి మొత్తం | | | | 2800 |

6

<u>జిల్లా ఆసుపత్రులు:-</u>

| వరుస సంఖ్య | డి. కోడ్ | హెచ్. కోడ్ | ఆసుపత్రి పేరు | పడకలు |
|---|---|---|---|---|
| విజయనగరం జిల్లా | | | | |
| 1 | 2 | 201 | జిల్లా ఆసుపత్రి, విజయనగరం | 200 |
| తూర్పుగోదావరి జిల్లా | | | | |
| 2 | 4 | 401 | జిల్లా ఆసుపత్రి, రాజమండ్రి | 250 |
| పశ్చిమగోదావరి జిల్లా | | | | |
| 3 | 5 | 501 | జిల్లా ఆసుపత్రి, ఏలూరు | 350 |
| కృష్ణా జిల్లా | | | | |
| 4 | 6 | 601 | జిల్లా ఆసుపత్రి, మచిలీపట్నం | 350 |
| గుంటూరు జిల్లా | | | | |
| 5 | 7 | 701 | జిల్లా ఆసుపత్రి, తెనాలి | 200 |
| చిత్తూరు జిల్లా | | | | |
| 6 | 10 | 1001 | జిల్లా ఆసుపత్రి, చిత్తూరు | 300 |
| కడప జిల్లా | | | | |
| 7 | 11 | 1104 | జిల్లా ఆసుపత్రి, ప్రొద్దుటూరు | 350 |
| కర్నూలు జిల్లా | | | | |
| 8 | 13 | 1301 | జిల్లా ఆసుపత్రి, నంద్యాల | 200 |
| మొత్తం | | | | 2200 |

| వరుస సంఖ్య | డి. కోడ్ | హెచ్. కోడ్ | ఆసుపత్రి పేరు | పడకలు |
|---|---|---|---|---|
| విజయనగరం జిల్లా | | | | |
| 1 | 2 | 205 | తల్లి, పిల్లల ఆసుపత్రి, విజయనగరం | 100 |
| ఒంగోలు జిల్లా | | | | |
| 2 | 8 | 806 | తల్లి, పిల్లల ఆసపత్రి, ఒంగోలు | 50 |
| కర్నూలు జిల్లా | | | | |
| 4 | 13 | 1304 | తల్లి పిల్లల ఆసుపత్రి, ఆదోని | 50 |
| మొత్తం | | | | 200 |

కామినేని శ్రీనివాస్
ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి

7

శ్రీ రాము సూర్యారావు: అధ్యక్షా, మంత్రిగారు కాల్‌సెంటర్ పెడ్తామన్నారు. కాల్‌సెంటర్ ద్వారా కొన్ని సమస్యలు వెంటనే చెప్పుకోవడానికి అవకాశముంటుంది. మాకు బిల్స్ వస్తున్నాయి కానీ సరైన పద్ధతిలో పెట్టడంలేదని చాలా ఆసుపత్రులవాళ్ళు చెప్తున్నారు. దయచేసి వైద్యశాఖ మంత్రిగారు మొన్న చక్కగా అన్నీ చెప్పారు. మేం చాలా సంతృప్తిచెందాం. మానవతా మంత్రిగా మేము అనుకున్నాం. కాల్‌సెంటర్‌ను ఎంత త్వరగా పెడ్తే సమస్యలు అంత త్వరగా పరిష్కారమవుతాయని కనుక ఆ చర్యలు తొందరగా చేపట్టమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

డా. ఎం.గేయానంద్: అధ్యక్షా, అసలు ప్రభుత్వం ఎంత ఖర్చుపెడుతోంది, ఆ వివరాలను తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ ప్రశ్న వేయడం జరిగింది. నిజానికి ఒక పేషెంట్‌కు ఈరోజు ఇస్తున్న డబ్బు జైల్లో ఉన్నవారికంటే, హాస్టల్‌లో ఉన్న విద్యార్థులకంటే కూడా తక్కువగా ఉంది. వాళ్ళకు పౌష్టికమైన ఆహారం ఇవ్వాలంటే దానిని పెంచాల్సిన అవసరముంది. రెండు, మూడు కేటగిరీలలో ఇస్తున్నారు. రోగులకు భోజనం కోసం ఇస్తున్న అమౌంట్‌ను పెంచే ప్రతిపాదనలేమైనా ఉన్నాయా?

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం-ప్రకాశం, నెల్లూరు,చిత్తూరు): అధ్యక్షా, ప్రధానంగా తిరుపతి మెటర్నిటీ ఆసుపత్రిలో సుమారు 250మంది వరకూ రోగులుంటారు. మీరు 152 మంది రోగులకు మాత్రమే భోజన సదుపాయమని సంఖ్యాపరంగా చూపించారు. దీనిని పెంచాల్సిన అవసరముంది. అదేవిధంగా మీరు అందచేస్తున్న ఆహారంలో న్యూట్రీషన్ స్థాయినికూడా పెంచాల్సిన అవసరముందని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, రాష్ట్రంలో ఆసుపత్రుల డైట్‌కోసం 2015-16 సంవత్సరానికి రూ.9.53కోట్లు ఇచ్చాము. 17558 మంది రోగులకు ఇవ్వడం జరిగింది. గిరిజన ప్రాంతాలలో మాత్రమే పేషెంట్‌తోపాటు అటెండెంట్‌కుకూడా ఆహారం అందచేస్తున్నాము. మిగిలిన చోట్ల అటెండెంట్‌కు ఇవ్వడంలేదు. ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీ అయితే మాత్రం ఆ పేషెంట్‌కు మూడురోజులు వంద రూపాయల చొప్పున ఇస్తాం. సీ సెక్షన్ అయితే ఏడు రోజులు ఇస్తాం.

ఉ.11.10

కొంత మంది ఎన్.జి.ఓలను, సత్యసాయి ట్రస్ట్ వాళ్లని మేము వెళ్లి అడిగితే, శ్రీకాకుళం, ఏలూరు, నెల్లూరు, ఒంగోలు జిల్లా ఆసుపత్రులలో వాళ్లు ఉచిత భోజన సౌకర్యం కోసం ఇస్తున్నారు. చాలా కాలం నుండి గుంటూరులో సేవాభారతి అనే ఆర్గనైజేషన్ పేషెంట్లకు ఉచితంగా భోజనం పెడుతున్నారు. కాకినాడలో అక్షయ అనే ఆర్గనైజేషన్ వాళ్లు కూడా మొదలు పెడుతున్నారు. తిరుపతిలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు రూయ, స్విమ్స్, బర్డ్, మెటర్నిటీ హాస్పిటల్స్‌కి వచ్చే వాళ్లందరికీ ఉచిత భోజన సదుపాయం కల్పించారు. తప్పకుండా శ్రీ రాము సూర్యారావు గారు చెప్పినట్లు కాల్ సెంటర్లు పెడుతాము. శ్రీనివాసులు రెడ్డి గారు చెప్పింది కూడా చూస్తాము. పేషెంట్లకు మామూలుగా రోజుకి స్పెషల్ డైట్ కోసం అయితే రూ.56లు, మామూలు అయితే రూ.40 ఇస్తున్నాము.

డా. ఎం.గేయానంద్‌: సార్, రూ.40 కు ఏమి వస్తుంది. వాళ్లకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రికి భోజనం, న్యూట్రిషియస్ ఫుడ్ ఇవ్వడానికి ఎలా సాధ్యం అవుతుంది? దయచేసి మీరు దానిని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. మీరు దానిని రూ.80లకు పెంచవచ్చు.

డా. కామినేని శ్రీనివాస్: తప్పకుండా ఆలోచించి చేస్తాము.

## రాజమహేంద్రవరంలోని ప్రసూతి ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు

ప్రశ్న నెం.9078(28)
శ్రీ సోము వీర్రాజు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాజమహేంద్రవరం ప్రసూతి ఆసుపత్రిలో తగినంత మంది వైద్యులు మరియు మౌలిక సౌకర్యాలు లేవన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఎప్పటిలోగా వైద్యులు మరియు మౌలిక సౌకర్యాల వసతులను కల్పించడమవుతుంది?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి (డా. కామినేని శ్రీనివాస్):

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సోము వీర్రాజు: అధ్యక్షా, లేదండీ అంటే హాస్పిటల్ లేదనా. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ ద్వారా ఎన్ని కోట్లరూపాయలతో ఆసుపత్రి భవనాలు నిర్మించారనేది మంత్రిగారు తెలియజేయాలి. మంత్రిగారు ఈ భవనాలను పుష్కర సమయంలో ప్రారంభించారు. దానిలో ఎప్పుడు ఏ యాక్టివిటీలు జరుగుతున్నాయి. ఎన్ని నిధులతో ఎన్.ఆర్.హెచ్.ఎం భవనాన్ని నిర్మించారు. దానిలో ఇప్పుడు ఏమైనా ట్రీట్ మెంట్ జరుగుతుందా? ట్రీట్‌మెంట్ జరుగకపోతే ఎందుకు జరగడం లేదు, జరుగడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదా? లేక నిధుల కొరత ఏమైనా ఉందా? ఆ నిధులు ఎన్.ఆర్.హెచ్.ఎం లో ఉన్నాయా? అనేది మంత్రివర్యులు చెప్పాలి. దానికి మెయింటెనెన్స్ కూడా సరిగా లేదు. నేను మొత్తం ఐదు ప్రశ్నలడిగాను. వాటికి సంబంధించి వివరాలు తెలియజేయవలసిందిగా తమ ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, సభ్యులు శ్రీ సోము వీర్రాజు గారు రాజమహేంద్రవరం ప్రసూతి ఆసుపత్రిలో తగినంత మంది వైద్యులు మరియు మౌలిక సౌకర్యాలు లేవన్న విషయం వాస్తవమేనా? అని ప్రశ్న వేశారు. వారు సౌకర్యాలు గురించి అడిగారు గానీ, ఆసుపత్రులు గురించి కాదు. అక్కడి డాక్టర్లకు హెచ్.ఆర్.ఇవ్వవలసి ఉంది. ఆల్‌రెడీ అక్కడ రన్నింగ్ ఇనిస్టిట్యూషన్ ఉంది కాబట్టి ఆ జిల్లా ఆసుపత్రి నుంచి అన్ని సౌకర్యాలు అందజేయడం జరుగుతుంది. అందుకే, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని అన్నాను. అక్కడి డాక్టర్లు చాలా బాగా పని చేస్తున్నారు. 100 పడకల ఆసుపత్రి అయినా కూడా అన్ని పడకలు నిండిపోయాయి. అంటే అంతమంది పేషెంట్లు ఆ

హాస్పిటల్‌కి వస్తున్నారని అర్థం. దానిలో దాదాపు రూ.10 కోట్లతో, 10 ఎం.సి.హెచ్.బిల్డింగులు నిర్మించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇది కొత్త కాన్సెప్ట్.

దేశంలో 180 ఎం.సి.హెచ్. బిల్డింగులు మంజూరు అయితే, మొదటి బిల్డింగు రాజమండ్రిలో ప్రారంభించడం జరిగింది. ఇలా పది ప్రారంభం చేశారు. అంతకు ముందు ఒక మూడు ఉన్నాయి. దీనిలో మొన్న సి.ఎం.గారు ప్రపంచ మహిళా దినోత్సవం రోజున మనకి 200 గైనిక్, 50 పిడియాట్రీషియన్, 50 అనెస్థీస్, 1000 నర్సులను ఇచ్చారు. కేబినెట్‌కి కూడా హెచ్.ఆర్ వెళ్లింది. త్వరలోనే దానిమీద ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఎం.సి.హెచ్. బిల్డింగులు చూసి చాలా మంది ఏమిటిది మామూలు ఎం.సి.హెచ్. బిల్డింగులా అని అడుగుతున్నారు. కార్పొరేట్ హాస్పిటల్‌లో లేని విధంగా 6 లేబర్ రూములు ఉంటాయి. థర్డ్ స్టేజ్‌లో తీసుకువెళ్లి డెలివరీ చేయడం కాకుండా, with an attendant నొప్పులు స్టార్ట్ అవ్వకముందే వాళ్లు అక్కడికి వెళతారు. ఇంట్లో ఉన్న విధంగా ఉండేలా, ఆరు లేబర్ రూములు పెట్టారు. ఇంకెక్కడా కూడా అలా లేదు. అలాగే రెండు ఆపరేషన్ థియటర్లు. ఒక పిడియాట్రిక్, ఒక ఆబ్‌స్టెట్రిక్స్ మరియు ఒక ఐ.సి.యు కూడా ఉంది. దీనితోపాటు ఓ.పి. కూడా పెరిగింది. రాజమండ్రిలో మేజర్ సర్జరీలు గతంలో నెలకు 295 జరుగగా, ప్రస్తుతం 553 జరుగుతున్నాయి. డెలివరీ కేసులు కూడా పెరిగాయి. ఎక్సరేలు, ఇన్వెస్టిగేషన్‌లు కూడా పెరిగాయి. రాజమండ్రి హాస్పిటల్ రన్నింగ్ హాస్పిటల్, మేజర్ హాస్పిటల్, డిస్ట్రిక్ హాస్పిటల్ కాబట్టి దానిలో ఉన్న స్టాఫ్‌తోనే వైద్య సేవలు అందిస్తున్నాము. త్వరలోనే అక్కడ హెచ్.ఆర్. కూడా ఇస్తాము.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు: అధ్యక్షా, రాజమండ్రి వాసిగా నన్ను ఒక మాట చెప్పనివ్వండి. ఆ హాస్పిటల్‌లో గైనకాలజిస్టులు ముగ్గురు మాత్రమే ఉన్నారు. ఆ విషయమై ఆలోచించవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్: అలాగే.

## జిల్లా వినియోగ దార్ల ఫోరమ్స్

ప్రశ్న నెం.8808(29)
శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పౌరసరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో జిల్లా వినియోగదారు ఫోరంలు ఎన్ని ఉన్నాయి?
ఆ) పూర్తి కాలిక ఛైర్మన్, సభ్యులను నియమించడానికి చర్యలు తీసుకోవడమయిందా?
ఇ) లేనట్లయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ధరల అజమాయిషీ, వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి (శ్రీమతి పరిటాల సునీత) :

అ) రాష్ట్రంలో 17 జిల్లా వినియోగదాయల ఫోరంలు ఉన్నాయి.
ఆ) అవునండీ.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం (స్థానిక సంస్థలు–తూర్పు గోదావరి): అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. మనంమదరం కూడా వినియోగదారులమే. 1986వ సంవత్సరంలో కేంద్రప్రభుత్వం వినియోగదారుల రక్షణ చట్టాన్ని తీసుకువచ్చింది. ప్రస్తుతం ఉన్న 13 జిల్లాల్లో ఎన్ని జిల్లా వినియోగదారుల ఫోరంలు ఉన్నాయి? వాటిలో రాష్ట్ర కమీషన్ పనిచేస్తుందా? లేదా? ఈ 13 జిల్లా ఫోరంలలో అధ్యక్ష స్థానాలు ఎన్ని ఖాళీగా, పురుష సభ్యుల స్థానాల ఖాళీలు మరియు స్త్రీ సభ్యుల స్థానాల ఖాళీలు ఎన్ని? తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అలాగే, ఒక్కొక్క ఫోరం పరిధి 25 లక్షల లోపు ఉంటుంది. దీని పరిధిని పెంచే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా? అని నేను తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇకపోతే, రెవెన్యూ డివిజన్ అయిన అమలాపురంలో ఒక జిల్లా ఫోరంపెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఈ ఖాళీలు ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? అనేది తెలపాలి. స్వర్గీయ శ్రీఎన్.టి.రామారావు గారు వినియోగదారుల ఫోరాన్ని ఈ రాష్ట్రంలో అమలు చేశారు. ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా, వస్తువుల కొనుగోలులోగానీ, సేవలు పొందడంలోగానీ ఏదైనా అవకతవకలు జరిగితే నేరుగా ఫోరంలో కేసు పెట్టవచ్చు. కానీ, ఇప్పుడు వినియోగదారుల ఫోరం యొక్క ఆశయం దెబ్బ తిన్నది. వినియోగదారులను చైతన్య పరచి, కోర్టులను ఉపయోగంలోకి తెచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా? వినియోగదారుల సంఘాలతో ఒక కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి, అందులో ఉన్న ఖాళీలను భర్తీ చేసి, వినియోగదారుల రక్షణ చట్టాన్ని ఉపయోగంలోకి తేవాలని తమ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీత: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం గారు అడిగిన ప్రశ్నకు సమాధానం. రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2014వ సంవత్సరంలో జి.ఓ.ఎం.ఎస్. నెం.19 ద్వారా వినియోగదారుల రక్షణ చట్టంలోని Sec.9(B) క్రింద ఒక కమీషన్‌ను నియమించడం జరిగింది. ఈ కమీషన్‌లో హైకోర్టు న్యాయమూర్తి స్థాయితో ఒక ప్రెసిడెంట్ మరియు ముగ్గురు సభ్యులు ఉంటారు. తేది.1.04.2015 నాటికి జి.ఓ.ఎం.ఎస్. నెం.5 ద్వారా రిటైర్డ్ హైకోర్టు జడ్జ్ జస్టిస్. శ్రీ నవ్‌షద్ అలీ గారిని రాష్ట్ర కమీషనర్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. న్యాయ విధానాల వలన రాష్ట్ర కమీషన్‌లో ఇద్దరు సభ్యుల స్థానాలు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో మొత్తం 17 జిల్లా వినియోగదారుల ఫోరంలు ఉన్నాయి. ప్రతి జిల్లాకు ఒక ఫోరంతో పాటు, తిరుపతి, రాజమండ్రి, విజయవాడ మరియు విశాఖపట్నంలో అదనంగా 4 ఫోరంలు కలవు. ప్రతి జిల్లా ఫోరంలో ఒక ప్రెసిడెంటుతో పాటు పురుష సభ్యులు మరియు ఒక స్త్రీ సభ్యురాలు ఉంటారు. ప్రస్తుతం నియోగదారుల ఫోరంలకు సంబంధించి విజయవాడ, ఏలూరు, కర్నూలు, ఒంగోలు, గుంటూరు, రాజమండ్రి మరియు కాకినాడలలో 7 అధ్యక్ష స్థానాలు ఖాళీగా ఉన్నాయి. పురుషుల స్థానాలు మరియు 13 మహిళా స్థానాలు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్ర విభజనానంతరం ఉన్న సమస్యల కారణంగా ఖాళీలను భర్తీ చేయడంలో ఆలస్యం జరిగింది. అయినప్పటికీ, ఒక ఫోరం నుంచి మరొక ఫోరంకు డెప్యుటేషన్ ద్వారా ఖాళీలను భర్తీ చేసి, కోరం ఉండేలా ఏర్పాటు చేసి జిల్లా వినియోగదారుల ఫోరంలో కేసులు పరిష్కారం అయ్యేలా చేయడం జరుగుతోంది.

రాష్ట్ర కమిషన్‌లో తేది. 13.1.2016 నాటికి 35,188 కేసులు నమోదు కాగా, 34,505 కేసులు పరిష్కరించడం జరిగింది. ఇంకా 683 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 17 జిల్లా ఫోరంలలో తేది. 13.1.2016 నాటికి 1,16,624 కేసులు నమోదు అవ్వగా, 1,13,479 కేసులు

పరిష్కరించడం జరిగింది. ఇంకా 2145 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. సభ్యులు అడిగినట్లు, అమలాపురంలో ఫోరం పెట్టే ప్రతిపాదన పరిశీలనలో లేదు. వారు అడిగారు కాబట్టి, ఈ విషయమై ఆలోచిస్తామని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

ఉ. 11.20

MR. CHAIRMAN: Next question (Q.No.9162) postponed. Next Question. Ummareddy Venkateswarlu garu, please put your question.

## జన్మభూమి – మా ఊరులో విజ్ఞాపనల స్వీకరణ

ప్రశ్న నెం. 9043 (89)
సర్వశ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఆదిరెడ్డి అప్పారావు, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన ఆర్థిక & ప్రణాళిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) 2015-16 సంవత్సరంలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో అందిన, పరిష్కరించిన విజ్ఞాపనల సంఖ్య ఎంత?

(ఆ) పెండింగులో ఉన్న విజ్ఞాపనలను ఎప్పటిలోగా పరిష్కరించడమవుతుంది?

గౌరవనీయులైన ఆర్థిక & ప్రణాళిక శాఖ మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు):

(అ) అందిన విజ్ఞాపనలు – 19,88,733
పరిష్కరించిన విజ్ఞాపనలు– 13,31,798

(ఆ) పెండింగు దరఖాస్తులను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేయడమవుతున్నది.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారికి తెలియజేసేది ఏమిటంటే, ఇప్పటివరకు అందిన విజ్ఞాపనలు – 19,88,733. అందులో పరిష్కారం కావడానికి వచ్చినవి 13,31,798. ఇందులో గతంలో యాక్షన్ టేకెన్ రిపోర్టు (ఎ.టి.ఆర్.) అని ఒకటి పంపించారు. మండల స్థాయిలో ఉండి అప్లికేషన్లు తీసుకునేటువంటి టీమ్‌కి సంబంధించి మండల స్థాయిలో ఉన్న అధికారులు అందరూ తీసుకుంటారు. తహసీల్దారులు అప్లికేషన్లు తీసుకుని, ఆర్‌డిఓ కు పంపించి, ఇది పరిష్కరించబడిందని వ్రాసుకుంటారు. అతను పని చేసేది ఏమిటంటే, క్రింద నుంచి పైకి పంపించడానికి. అదేవిధంగా, ఆర్‌డిఓ దగ్గర నుంచి కలెక్టరు గారికి పంపించారు కాబట్టి, దానికి పరిష్కారమయిందని వ్రాసుకోవడం, వీటిని పంపించడం తప్ప ఈ లెక్కల్లో మాత్రం హేతుబద్ధత లేదు, ఎక్కడా కూడా అందులో పరిష్కారమైనట్లు మాత్రం దయచేసి గౌరవ మంత్రిగారు పరిశీలనలోకి తీసుకోవద్దు. అసలు ఒక వ్యక్తి అప్లికేషన్ ఇస్తున్నాడు, ఆ అప్లికేషన్ ఇచ్చినట్లుగా దరఖాస్తు దారుడికి మీరు ఏమైనా ఒక అక్‌నాలెడ్జ్‌మెంట్ ఇస్తున్నారా? మీరు ఆ దరఖాస్తు మాకు చేరిందన్నట్లుగా రశీదు ఇవ్వడం లేదు. రెండవది – ఆ దరఖాస్తు పరిష్కరించబడినట్లుగా దరఖాస్తుదారునికి ఏమైనా సమాచారం మీరు పంపించగలుగుతున్నారా? ఆ పని అయినదని గానీ,

లేక ఆ పని కాకపోతే, ఫనాలా కారణాల వల్ల ఆ పని కాలేదని గానీ, వాటి మూలంగా ఎవరైనా పంపిస్తే, అప్పుడైనా ఆ దరఖాస్తు పరిష్కరించబడినదని వ్రాస్తే సరిపోతుంది గానీ, ఇది క్రింద స్థాయి అధికారి, పై స్థాయి అధికారికి పంపించడం కానీ, పరిష్కరించబడిందని వ్రాయడం మాత్రం కరెక్టు కాదు. ఇందుకు సంబంధించి గౌరవ మంత్రిగారు వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అసలు అటువంటి అకౌంటబులిటీ, మెషినరీ, దరఖాస్తుదారుడి సమస్య పరిష్కారమైందనే తృప్తి, ఒకవేళ ఆ సమస్య పరిష్కారం కాకపోతే, ఫలానా కారణం వల్ల ఆ సమస్య పరిష్కారం కాలేదనే సమాచారమైనా అతనికి కావాలి సార్.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ఇందులో రెండు స్టేజిలు ఉన్నాయి. అందులో ఒకటి – అక్నాలెడ్జిమెంట్ గురించి చెప్పారు. చాలామందికి వాటిని పంపిస్తున్నారు. అదేవిధంగా, ఎక్కడైనా మిస్ అయినట్లయితే, మళ్ళీ పంపించడానికి ప్రయత్నాలు చేస్తాము. గౌరవ సభ్యులు ఇచ్చిన సమాచారాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని అందరికీ కూడా అక్నాలెడ్జ్‌మెంట్లు ఇచ్చేట్లుగా ఏర్పాట్లు చేయడం కూడా జరుగుతుంది.

ఇక గౌరవ సభ్యులు చెప్పిన రెండవ అంశానికి సంబంధించి చూసినట్లయితే, ఆ దరఖాస్తులు పరిష్కరించబడిన తరువాత, he will be enjoying the redressal. As such, there is no need to give information separately.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అది కరెక్టు కాదు సార్. మీరు పరిష్కరించబడకుండా ఉండేవి 90 శాతం. అవి ఎందుకు పరిష్కరించబడడం లేదన్న సమాచారం కూడా వారికి అందేలా చూడాలి. అందులో 10 మంది ఇళ్ళ కోసం అడిగితే, అందులో ఒకరికో, ఇద్దరికో ఇళ్ళు ఇస్తారు. వారికి మీరు పంపించకపోయినా ఇళ్ళు ఇచ్చారు కాబట్టి, తెలుస్తుంది. కానీ, మిగిలినవారందరికీ ఇవ్వడం లేదు. వారికి ఇవ్వడం లేదు కాబట్టి, మీకు ఫలానా కారణం వల్ల ఇవ్వడం లేదు, లేక పెన్షన్లకు సంబంధించి ఇవ్వడం లేదు అనే సమాచారమైనా అధికారులు ఇవ్వడానికి ఏమైంది సార్?

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు మంచి సలహాలు ఇచ్చారు. We will keep it in mind.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు: అధ్యక్షా, విజ్ఞాపనల స్వీకరణలో జన్మభూమి కమిటీల యొక్క పాత్ర ఏమిటనేది తెలియజేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అయితే, ఈ విజ్ఞాపనలు ఇచ్చినప్పుడు అక్నాలెడ్జిమెంటు ఇవ్వకపోవడం వలన ఏదైతే జన్మభూమి కమిటీలు ఉన్నాయో, వారు ఏం చెపుతున్నారంటే, దరఖాస్తుదారులు వారికి అనుకూలంగా లేకపోతే, వాళ్ళు ఇచ్చిన దరఖాస్తులు పెన్షన్‌కు సంబంధించినవి అయినా, లేక రేషన్ షాపుకు సంబంధించి ఎటువంటి దరఖాస్తులైనా కూడా తాము ఆ విజ్ఞాపనలను పై అధికారుల దగ్గరకు కూడా వెళ్ళనివ్వమని చెప్పి, వారు ఆ దరఖాస్తులను ఆపేస్తున్నారు. ఇంతకు ముందు గౌరవ సభ్యులు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు చెప్పినట్లుగానే, దరఖాస్తులకు సంబంధించిన అక్నాలెడ్జిమెంటు ఎప్పుడైతే ఉందో, ఈ జన్మభూమి కమిటీల వారు ఒత్తిడి చేసి, ఆ దరఖాస్తులను ఆపేసినా కానీ, ఆ విజ్ఞాపనలను ఇచ్చిన వ్యక్తులకు ఒక శాటిస్‌ఫాక్షన్ ఉంటుంది కాబట్టి, ఖచ్చితంగా వారికి ఆ అక్నాలెడ్జిమెంట్లు ఇచ్చేట్లుగా ఏర్పాటు చేయాలి.

రెండవ విషయం ఏమిటంటే, ఈ విజ్ఞాపన స్వీకరణలలో జన్మభూమి కమిటీలయొక్క ఇన్‌వాల్వ్‌మెంట్‌ని కూడా తగ్గించాలి. లేకపోతే పేద ప్రజలకు అన్యాయం జరుగుతుంది కాబట్టి, ఈ విషయాలపై కూడా గౌరవ మంత్రిగారు తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమద్వారా కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, రిప్రజెంటేషన్లు వచ్చిన వాటిని నిర్లక్ష్యం చేయడం ఉండదు. వాటిని అధికారులు పరిశీలిస్తారు. కొన్నింటిలో ఫైనాన్షియల్ కమిట్‌మెంట్సు ఉంటాయి. మరికొన్నింటిలో నాన్ ఫైనాన్షియల్ కమిట్‌మెంట్లు ఉంటాయి. వాటిని ఎగ్జామిన్ చేసిన తరువాత, whatever is possible that will be disposed of.

MR. CHAIRMAN: Now, tea-break for 15 Minutes.

(Then the House was adjourned at 11.26 am)

-----

ఉ.11.50

(తేనీటి విరామానంతరం సభ ఉ.11.59 ని.లకు పునఃప్రారంభమైంది.)
(గౌరవ అధ్యక్షుల వారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**3.ADJOURNMENT MOTION:**

MR. CHAIRMAN: Today, I have received one Adjournment Motion.

The Adjournment Motion given notice of by Sri Yandapalli Srinivasulu Reddy and Dr. M. Geyanand to discuss about the delay in starting of second phase of NBPPL at Mannavaram, Srikalahasti Mandal of Chittoor District, has been disallowed.

SRI.YANAMALA RAMAKRISHNUDU: Sir, I raise to move……

MR.CHAIRMAN: Wait one minute Sir. Now, Special Mention.

## 4.ప్రత్యేక ప్రస్తావనలు:

డా.ఎం.గేయానంద్‌: అధ్యక్షా, మహిళలకు ప్రసూతి హక్కులనేవి ప్రపంచవ్యాప్తంగా ఉన్నాయి. అది సహజమైన హక్కు. ఏ ప్రభుత్వమైనాసరే ప్రసూతి హక్కులను గౌరవించవలసిన అవసరముంది. ఈ రోజు మన రాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు డెబ్బై, ఎనభై వేల మంది ఉన్నారు. వాళ్లలో ఈ మధ్యే పెళ్లిళ్లు అయినవాళ్లు కూడా ఉన్నారు. సిఆర్‌టిలు అంటే కస్తూర్బా స్కూళ్లలో పనిచేస్తున్న వాళ్లు 3000 మంది, అట్లాగే కాంట్రాక్టు లెక్చరర్లుగా పనిచేస్తున్న వాళ్లు 1000, 1500 మంది ఉన్నారు. సెకండ్ ఏఎన్‌ఎంలుగా పిలువబడే వారు వైద్య, ఆరోగ్య శాఖలోనే 5000 మంది ఉన్నారు. ఇ.సి. ఏఎన్‌ఎంలు మరో 1000 మంది ఉన్నారు. స్టాఫ్ నర్సులు 1000 మంది ఉన్నారు. అయితే, ఒక విచిత్రమైన విషయమేమంటే – వీళ్లెవ్వరికీ కూడా ప్రసూతి సెలవులు లేవు. అంటే వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు లేవు. ఈవిధంగా లేకపోవడం వల్ల ఒక సిఆర్‌టి అంటే కస్తూర్బా రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ ఒకామె పనిచేస్తూ పనిచేస్తూనే గర్భిణీగా ఉండి చనిపోయింది. కాబట్టి, ఒక మానవీయ కోణంలో చూడాల్సిన సమస్య ఇది. ఇక్కడ మంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గారు కూడా ఉన్నారు. వారికి నేను విజ్ఞప్తి చేసేదేమంటే– కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు ఎవరైతే ఉన్నారో వారికి వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను మంజూరు చేయడమనేది మానవతా సమస్యగా పరిగణనలోకి తీసుకుని ఇవ్వాలని నేను కోరుతున్నాను. కస్తూర్బా స్కూళ్లలో పనిచేస్తున్న మహిళా టీచర్లు చంటి పిల్లలను తీసుకుని అక్కడికి వెళ్లాల్సిన పరిస్థితి ఉంటోంది. అలాంటి వారి మీద పాఠశాలల యాజమాన్యం చర్యలు తీసుకుంటున్నారు. కాబట్టి, వాళ్లకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను కల్పించే విషయమై సీరియస్‌గా ఆలోచించి సెలవులను మంజూరు చేయాలని, మహిళల హక్కులను మానవ హక్కుల క్రింద గౌరవించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, సభ్యులు డా.ఎం.గేయానంద్‌గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా సంబంధిత మంత్రిగారికి తెలియజేయడం జరుగుతుంది.

మ.12.00

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి: అధ్యక్షా చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి మండలంలో మన్నవరం అనే ఒక ప్రాంతంలో బిహెచ్ఇఎల్-ఎన్టిపిసి అనే రెండు ప్రభుత్వరంగ సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో ఎన్బిపిపిఎల్గా ఏర్పడి 2007లో 750 ఎకరాల్లో, కేంద్రం రూ.6500 కోట్ల బడ్జెట్తో ఆ పథకాన్ని రూపొందించింది. దాని ప్రధాన ఉద్దేశం బాయిలర్స్, టర్బైన్స్, ఇ.టి.పి. ప్లాంట్స్ ఉత్పత్తి. ఆ ఉత్పత్తుల కారణంగా 15000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. దానికి అనుబంధంగా 30 పరిశ్రమలు వచ్చి, మరో 30,000 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. అయితే, ఇటీవల బిహెచ్ఇఎల్, ఎన్టిపిసి కలిసి ఎన్బిపిపిఎల్గా (NTPC BHEL POWER PROJECTS PRIVATE LIMITED) ఒక పెద్ద భవనాన్ని నిర్మించుకున్నారు. దానిని పర్యవేక్షించే ఒక అధికారి ఎప్పుడో వారానికొకసారి ఢిల్లీ నుంచి వస్తున్నారు.

రెండవదేమంటే బూడిద ఎత్తే యంత్రాలతో కేవలం 50 కోట్లతో, 50 ఉద్యోగాలతో అది ప్రారంభమైంది. సెకండ్ ఫేజ్ కూడా ప్రారంభమవుతుందని చెబుతున్నారు గానీ, ఆ ఆశ అయితే లేదు. ప్రధానంగా విశాఖ ఉక్కు తరువాత అంత పెద్ద పబ్లిక్ సెక్టార్ చిత్తూరు జిల్లాకి రావటాన్ని ఒక ప్రత్యేకమైనటువంటి పరిస్థితిగా మనం చూడాలి. బాయిలర్స్కు మార్కెట్ లేదని చెబుతున్నారు. బజాజ్ కంపెనీ వారు ఆ బాయిలర్స్కు మార్కెటింగ్ చేస్తున్నారు. బిహెచ్ఇఎల్ అన్నది మార్కెటింగ్ చేయాలి, ప్రొడక్షన్ కూడా చేయాలి. ఇది ఒక ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు. కాబట్టి, దీని మీద ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి.

మిస్టర్ ఛైర్మన్: ఈ ఇష్యూ ఇంతకుముందు కూడా చర్చకు వచ్చింది. ఫైనాన్స్ మినిస్టర్ గారు సెకండ్ ఫేజ్ కూడా టేకప్ చేస్తామని చెప్పారు. It has gone on record.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి: సెకండ్ ఫేజ్ టేకప్ చేయరు అనే అనుమానాలున్నాయి సార్.

మిస్టర్ ఛైర్మన్: మేము టేకప్ చేస్తామని వారు చెప్పారు. It has gone on record. I have seen.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి: అలా టేకప్ చేస్తే సంతోషమే సార్.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, సభ్యులు శ్రీ యండపల్లి శ్రీనివాసులు గారు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. విషయాన్ని సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళతాము.

## 5.అర్జీల సమర్పణ :

డా. ఎం. గేయానంద్: అధ్యక్షా ప్రభుత్వం చాలా ప్రతిష్ఠాత్మకంగా డ్వాక్రా సంఘాలు నిర్వహిస్తోంది. అయితే, ఈ డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేయటంలో, నిర్వహణలో గత 16 సంవత్సరాలుగా పేద మహిళలను సమీకరించడంలో కీలకమైన పాత్ర వహిస్తోంది వి.ఓ.ఎల్.లు.

(Village Organization Assistants) మన రాష్ట్రంలో 20,000 మంది వి.ఓ.ఎల్.లు ఉన్నారు. ఒక్క పైసా కూడా ప్రభుత్వం వారికి సహాయం చేయడం లేదు. గ్రామ సంఘాల నుంచి వారికి రూ.500, 1000 వస్తున్నాయి. మీ ద్వారా నా విజ్ఞప్తి ఏమంటే – వారికి గౌరవ వేతనం రూ.2000 ఇవ్వాలని గత సమావేశాల్లో కూడా తమకు పిటీషన్ ఇచ్చాము. కానీ, దీని మీద చర్యలు తీసుకోలేదు. వాళ్లకు గౌరవ వేతనం ఇవ్వాలని ఉన్న జీఓ ఏదైతే ఉందో, దానిని మళ్లీ పరిశీలించి వారికి ఇవ్వాల్సిందిగా మీ ద్వారా ఈ పిటీషన్‌ని సమర్పిస్తున్నాను సార్.

(పిటిషన్‌ని గౌరవ అధ్యక్షుల వారికి సమర్పించారు)

MR.CHAIRMAN: It will go to the Government. We will send it to the Department. Don't worry.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి: అధ్యక్షా చిత్తూరు జిల్లాలో సహకార రంగంలో పనిచేస్తున్న ప్రధానమైన, ప్రతిష్టాత్మకమైన..

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, పిటిషన్స్ అంటే ఓరల్‌గా చెప్పరు. వాళ్లు ఏదైనా రిప్రజెంటేషన్ ఇస్తే, దానికి మీ లెటరుపెట్టి ఛైర్మన్ గారికిస్తే మాకిస్తారు. It has to go to the Petitions Committee.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః పిటిషన్ ఇచ్చాం సార్.

మిస్టర్ ఛైర్మన్ః శ్రీనివాసులురెడ్డిగారూ, your petition is also there. Petition along with your letter is also there. Two things will be forwarded to the Government.

శ్రీయండపల్లి శ్రీనివాసులురెడ్డిః అధ్యక్షా, ప్రధానమైన సహకార చక్కెర కర్మాగారాలైన చిత్తూరు కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, రేణిగుంటలోని ఎస్.పి.షుగర్స్ మూసివేశారు. కొన్నేళ్లపాటు ప్రతిష్టాత్మకంగా అవి నడిచాయి. మయూరి షుగర్స్ లాభాల్లో ఉంది. టిటిడిలో ఉపయోగించే చక్కెర ఇండెంట్లయినా మయూరి షుగర్స్ వాళ్లకు ఇవ్వకపోతే, ఆ రేణిగుంట, చిత్తూరు ఫ్యాక్టరీలకు ఇస్తేనన్నా అవి బ్రహ్మాండంగా లాభాల్లో నడుస్తాయి. కొన్నివేల మందికి ఉపాధి కల్పించేందుకు అవకాశమున్నటువంటి, స్వాతంత్ర్యం రాకముందు నుండి ఉన్న ఆ ఫ్యాక్టరీలను వెంటనే తెరిపించి ఆ ఉద్యోగులకు న్యాయం చేసి, పబ్లిక్ సెక్టార్‌లో భాగమైన సహకార రంగాన్ని బ్రతికించమని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

MR.CHAIRMAN: Right. We will send it to the Government.

డా.బచల పుల్లయ్యః అధ్యక్షా, కడప జిల్లాలో రాయచోటి నియోజకవర్గంలో సంబేపల్లి అనే మండల హెడ్‌క్వార్టరు ఉంది. ఆ సంబేపల్లి గ్రామంలో ప్రభుత్వం ఒక మోడల్ స్కూల్‌ని ఏర్పాటు చేసింది. అయితే, అక్కడ ఏ మాత్రం స్ట్రక్చర్ లేకుండా, గదులు లేకుండా ఉన్నాయి. అక్కడి జెడ్పీ హైస్కూల్లో నాలుగు గదులు అద్దెకు తీసుకుని మోడల్ స్కూలును ఏర్పాటు చేస్తున్నారు. 6,7,8 తరగతుల పిల్లలు మాత్రమే ఇప్పుడు అక్కడ ఉన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో 8వ వతరగతి చదువుతున్నటువంటి పిల్లలు 9వ తరగతికి వస్తారు. వాళ్లు చదువుకోవడానికి ఎక్కడా కూడా వారికి అడిషనల్ క్లాస్ రూములు లేవు. కాబట్టి, మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే – అక్కడి పిల్లలు ఒక రిప్రజెంటేషన్ నాకు ఇవ్వడం జరిగింది. మీకు పిటీషన్ ద్వారా సమర్పిస్తున్నాను. ఏ విధంగానైనా సరే వచ్చే విద్యా సంవత్సరంలో తప్పనిసరిగా అదనపు తరగతి గదులు ఏర్పాటు చేయాలని పిల్లలు రిప్రజెంటేషన్ ఇచ్చారు. దాన్ని ఈ పిటిషన్ ద్వారా మీకు సమర్పిస్తున్నాను అధ్యక్షా.

(పిటిషన్‌ని గౌరవ అధ్యక్షుల వారికి సమర్పించారు)

MR. CHAIRMAN: Now, Item-III. All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

**6.PAPERS LAID ON THE TABLE**:

1. A copy of the 15th Annual Report of the Eastern Power Distribution Company of Andhra Pradesh Limited, for the Year 2014-2015, as required under Sections 617, 619(1), 619-A(1)(a) and 619-A(3) of the Companies Act, 1956.

2. A copy of the 15th Annual Report of the Southern Power Distribution Company of Andhra Pradesh Limited, for the Year 2014-2015, as required under Sections 617, 619(1), 619-A(1)(a) and 619-A(3) of the Companies Act, 1956.

3. Copies of the Annual Accounts and Reports of the Andhra Pradesh Vaidya Vidhana Parishad, for the Years 2012-2013 and 2013-2014, as required under Section 19(5) of the Andhra Pradesh Vaidya Vidhana Parishad Act, 1986 (Act No.29 of 1986).

4. Copies of the Fifth, Sixth and Seventh Annual Reports of the Overseas Manpower Company Andhra Pradesh Limited, for the years 2010-11, 2011-12 and 2012-13 as required under Section 619-A of the Companies Act, 1956 and Article No.69 of Memorandum of Articles of Association of OMCAP.

5. Copies of the Annual Reports on the implementation of Tribal Sub-Plan (TSP), for the years 2013-14 and 2014-15, as required under Section 26 of the Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilisation of Financial Resources) Act, 2013 (Act No.1 of 2013).

6. A copy of the 57th Interim Annual Report and Accounts of the Andhra Pradesh State Warehousing Corporation, for the year 2014-15 (upto 01.06.2014), as required under Section 31(11) of the Warehousing Corporations Act, 1962 (Central Act No.58 of 1962).

7.**సంతాప తీర్మానం :**

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనపరిషత్తు మాజీ సభ్యులు శ్రీ సామినేని హిమవంతరావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ సామినేని హిమవంతరావు గారు ఖమ్మం జిల్లా మేడిపల్లి గ్రామంలో తేది. 20.11.1939న జన్మించారు. వీరు 1978-84 కాలంలో తూర్పు తెలంగాణ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి శాసనపరిషత్తు సభ్యులుగా పని చేశారు. 1984లో ఫ్లోర్ లీడర్‌గా కూడా పని చేశారు. వీరు వృత్తిరీత్యా ఉపాధ్యాయులు. 1971లో పంచాయితీ రాజ్ టీచర్స్ యూనియన్ స్థాపించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం విశేష కృషి చేశారు. ఆయన చేపట్టిన సేంద్రియ వ్యవసాయ ఉద్యమానికిగాను 2015 సంవత్సరంలో రైతు నేస్తం అనే పురస్కారాన్ని భారత ప్రభుత్వంచే అందుకున్నారు. శ్రీ సామినేని హిమవంతరావుగారు 13.02.2016వ తేదీన 77 సంవత్సరాల వయస్సులో మరణించారు.

వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది.)

## 8.GOVERNMENT BILLS:

### L.A. BILL NO.4 OF 2016

MR. CHAIRMAN: Now, I request Sri Yanamala Ramakrishnudu, Minister for Finance to move the motion, on behalf of the Chief Minister, for introducing Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2016 (L.A. Bill No.4 of 2016).

SRI YANAMALA RAMAKRISHNUDU: Chairman Sir, on behalf of Hon'ble Chief Minister, I beg to move:

"That leave be granted to introduce Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2016."

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2016."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced. Now, the Minister may explain the salient features of the Bill.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, కొన్ని రిక్వైర్డ్ అమెండ్‌మెంట్స్ ఉంటే తీసుకోచ్చాం. దీనిలో ఏదైతే అంబేద్కర్ లా యూనివర్సిటి ఉందో, ఆ యూనివర్సిటి కంబైన్డ్ స్టేట్‌లో పాసైనటువంటి బిల్లు కాబట్టి అప్పుడు అది నిజామాబాద్‌లో ఉండాలని పెట్టుకున్నారు. నిజామాబాద్ టౌన్ తీసివేస్తున్నాము. బైఫర్‌కేషన్ తరువాత, అలాంటి ఆంధ్రప్రదేశ్‌లో లేదు కాబట్టి నిజామాబాద్ పేరును తీసివేయడం ఒకటి, రెండవది ఈ యూనివర్సిటికి చాన్స్‌లర్‌గా గవర్నర్ ఉండేవారు. చాలా చోట్లా కంట్రీలో గానీ, మిగతా దేశాలలో గానీ 'లా' కు సంబంధించినటువంటి expertise వుంటుంది కాబట్టి Chief Justice of High Court ఉంటే బాగుంటుందనే ఉద్దేశంతో, లా యూనివర్సిటి కాబట్టి Chief Justice ని చాన్సలర్‌గా పెట్టాలనేది సెకండ్ అమెండ్‌మెంట్. థర్డ్ అమెండ్‌మెంట్ లో వైస్ ఛాన్స్‌లర్ యొక్క పదవి ఐదు సంవత్సరాలు ఉండాలని, కొత్త వైస్ ఛాన్స్‌లర్ వచ్చేవరకు అతని టర్మ్ కంటిన్యూ అయ్యే విధంగా, అదేవిధంగా 70 సంవత్సరాలు పూర్తయిన తరువాత కొనసాగింపబడటానికి అవకాశం లేనటువంటి అమెండ్‌మెంట్‌ను కూడా తీసుకురావడం జరిగింది.

**L.A. BILL NO.4 OF 2016 (contd.)**

శ్రీ యనమల రామకృష్ణుడు: వైస్‌ఛాన్సలర్ యొక్క పదవి 5 సంవత్సరాలు ఉండాలని, కొత్తగావచ్చే వారికి కూడా టర్మ్ పొడిగించడం, 70 సంవత్సరాలు వచ్చిన తరువాత వారిని కొనసాగించే అవకాశం లేనట్టుగా, వారి టర్మ్ అయిపోయిన తరువాత కొత్తగా వచ్చేటువంటి successors ఎవరైతే ఉన్నారో వారికి ఛార్జ్ ఇచ్చేంతవరకూ కూడా వీరు కంటిన్యూ అయ్యేటట్లుగా ఈ Amendment తీసుకురావడం జరిగింది. చివరిగా ఈ సీట్స్ మొత్తం వంద శాతంలో కూడా 50 శాతం సీట్స్ లోకల్ వారికి 40 శాతం సీట్లు అవుట్ సైడ్ ఆంధ్రప్రదేశ్ వారికి, అదే విధంగా పదిశాతం సీట్స్ ఎన్.ఆర్.ఐలకు ఈ చిన్న Amendment తో ఈ బిల్లు తీసుకురావడం జరిగింది అధ్యక్షా. బిల్లు పాస్ చేయవలసిందిగా కోరుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్: రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఫాలో అవుతున్నారా ?

శ్రీ యనమల రామకృష్ణుడు: మనకు ఉండేటువంటి 50 % కోటాలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఉంటుంది అధ్యక్షా, స్టేట్ కోటాలో.

MR. CHAIRMAN: I request the Minister for Finance to move the motion for taking into consideration Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2016.

SRI YANAMALA RAMAKRISHNUDU: Chairman Sir, I beg to move:

"That Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2016 be taken into consideration."

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2016" be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**Clauses 2 to 5, Clause 1, Enacting Formula & Long Title:**

The question is:

"That Clauses 2 to 5, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I now request the Minister for Finance to move the Motion for passing the Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU: Chairman Sir, I beg to move:

"That Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2016 be passed"

MR. CHAIRMAN: The question is:

"That Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2016 be passed"

(PAUSE)

The motion was carried and the bill was passed.

**L.A. BILL NO.5 OF 2016**

MR. CHAIRMAN: I request the Minister for Labour & Employment on behalf of the Chief Minister to move the motion for introducing the Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016 (L.A. Bill No.5 of 2016).

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, on behalf of Hon'ble Chief Minister, I beg to move:

"That leave be granted to introduce the the Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016."

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced. Now the Minister may explain salient features of the Bill.

శ్రీ కె. అచ్చన్నాయుడు: ఇది చాలా చిన్న బిల్లు అధ్యక్షా, దీనిని 2013 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. అందులో సెక్షన్18(1)లో రెగ్యులేటరీ కమీషన్స్, కేంద్రములో ఒక రెగ్యులేటరీ కమీషన్ ఉంటే మనం రాష్ట్రలో కూడా రెగ్యులేటరీ కమీషన్‌ను ఏర్పాటు చేశాము. అయితే ఆరోజు రెగ్యులేటరీ కమిటి ఛైర్మన్‌కు Age 65సంవత్సరాలు అని పెట్టడం జరిగింది. Age పెడుతూ ఆరోజు రెగ్యులేటరీ కమిటి ఛైర్మన్‌గా హైకోర్టు జడ్జి గాని, పదవీవిరమణ చేసిన జడ్జి గాని ఉండాలని మనం పెట్టుకున్నాం. అయితే హైకోర్టు జడ్జిలందరూ కూడా 62 సంవత్సరాలకు పదవీవిరమణ చేస్తారు. రెగ్యులేటరీ కమిటి ఛైర్మన్‌కు పదవీకాలం 5 సంవత్సరాలు కాబట్టి, దీనిని మనం 65 సంవత్సరాలు చేయడం వలన ఇబ్బందిగా ఉంది. అందుకే ఇది 70 సంవత్సరాలు చేస్తూ చిన్న amendment చేశాము. హైకోర్టు జడ్జిలను నియమించేటప్పుడు 62 సంవత్సరాల తరువాత మనం వారిని ఛైర్మన్‌గా ఎంపిక చేస్తే, 5 సంవత్సరాలు అంటే 67 సంవత్సరాల వరకూ ఉండాలి. కానీ మనం 65 సంవత్సరాలని నిబంధన పెట్టాము. దీని వల్ల చిన్న ఇబ్బంది వచ్చింది. అందువల్లనే దీనిని amend చేస్తున్నాము. ఇంకొకటి ఏమిటంటే అందులో ఉన్నటువంటి మెంబర్స్ ఒకసారి సెలెక్ట్ అయితే రెండవసారి సెలెక్ట్ అవ్వకూడదని పెట్టుకున్నాము. అయితే బాగా ఉంటే రెండవసారి కూడా నియమించుకోవడానికి అవకాశం ఉంది కాబట్టి, ఒకసారి సెలెక్ట్ అయిన మెంబర్‌ను రెండవసారి నియమించుకోవడానికి ఇదొక చిన్న అవకాశం.

MR. CHAIRMAN: Subject to the age limit.

SRI KINJARAPU ATCHANNAIDU: Subject to the age limit ఒకటి, ఒకసారి సెలెక్ట్ అయిన తరువాత, రెండవ సారి కూడా నియమించుకోవడానికి దీనిని చిన్న సవరణ చేశాము. ఇది చాలా చిన్న బిల్లు.

MR. CHAIRMAN: What is the Age limit?

శ్రీ కె. అచ్చన్నాయుడు: 70 సంవత్సరాలు, ఛైర్మన్‌గా హైకోర్టు జడ్జిలను గానీ లేదా పదవీవిరమణ చేసిన జడ్జిలను నియమించాలి. హైకోర్టు జడ్జిల పదవీ విరమణ కాలం 62 సంవత్సరాలు కాబట్టి మనకు ఆ 5 సంవత్సరాల గ్యాప్‌లో 67 సంవత్సరాలు వస్తుంది. మనం పెట్టుకున్నది 65 సంవత్సరాలు కాబట్టి 70 సంవత్సరాలు పెట్టుకున్నాము. ఇది చాలా చిన్నది దీనిని సహకరించమని అందరినీ కోరుకుంటున్నాను.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు(శాసనసభ నియోజకవర్గం): రెండవ సారి ఎలా పెడతారు?

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: ఒక చిన్న సలహా సార్, ఇప్పుడు 62 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాలు అంటే 67 వస్తుంది. 67 తరువాత ఇంకొక టెర్మ్ ఇవ్వాలనుకుంటే 72 వస్తుంది. ఇప్పుడు అక్కడ మీరు 5 సంవత్సరాలు టర్న్ whichever is earlier అని పెట్టుకుంటే సరిపోతుంది కదా?

MR. CHAIRMAN: In Clause 2(1), it is mentioned that “Every Member of the Commission shall hold office for a period of five years from the date of his appointment as Member or until the age of seventy years, whichever is earlier…”

శ్రీ కె. అచ్చన్నాయుడు: పెట్టాము అందులే, మనము Age అంత పెట్టుకున్నాముగానీ, అందులో పార్ట్ పెట్టుకున్నాము. ఎందుకంటే పదవీవిరమణ చేసినటువంటి జడ్జిలను కూడా ఇందులో ఎంపిక చేసుకోనే అవకాశం ఉంది. ఒకవేళ 62కి పదవీవిరమణ చేసినట్లయితే వెంటనే ఇవ్వక పోయిన 3 సంవత్సరాల తరువాత ఇచ్చినా వారికి 5 సంవత్సరాలు టైము ఉంటుంది కాబట్టి ఆ విధానంతో పెట్టుకున్నాము. అందులో పాయింట్ కూడా పెట్టాము ఇది చాలా చిన్నది.

MR. CHAIRMAN: I request the Minister for Labour & Employment to move the motion for taking into consideration the Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

“That the Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016 (L.A. Bill No.5 of 2016) be taken into consideration.”

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That the Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016” be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**Clauses 2 to 9, Clause 1, Enacting Formula & Long Title:**

The question is:

“That Clauses 2 to 9, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2 to 9, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I now request the Minister for Labour & Employment to move the Motion for passing the Bill.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

“That the Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016 be passed”

MR. CHAIRMAN: The question is:

“That the Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill, 2016 be passed”

(PAUSE)

The motion was carried and the bill was passed.

**L.A. BILL No.6 OF 2016**

MR. CHAIRMAN: Now, I request Sri K.E. Krishna Murthy, Deputy Chief Minister (Revenue, Stamps & Registration) to move the motion for introducing the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016 (L.A. Bill No.6 of 2016).

SRI K.E. KRISHNA MURTHY: Chairman Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016.”

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016.”

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced. Now, the Minister may explain the salient features of the Bill.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి: 2016 ఆంధ్ర ప్రదేశ్ భూమి హక్కుల పట్టాదారు పాస్ పుస్తకాల సవరణ బిల్లులో సంక్షిప్త నేపథ్య ప్రధాన అంశాలు. ప్రస్తుతం ఉన్న 1971 ఆంధ్ర ప్రదేశ్ భూమి హక్కుల పట్టాదారు పాస్ పుస్తకాల చట్టం ప్రకారం భూయజమానులు, రైతులు రుణాలు తీసుకోవాలన్నా లేదా, రుణాన్ని చెల్లించాలన్నా, లేదా భూమికి సంబంధించి ఏదైనా లావాదేవీలు నిర్వహించాలన్నా, ప్రతీసారి హక్కు పత్రము మరియు పాస్ పుస్తకముతో, తహశీల్దార్‌ని సంప్రదించాలి. ఫలితంగా మితిమీరిన సయమాన్ని, డబ్బును కోల్పోతూ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం ద్వారా భూమి రికార్డుల నిర్వహణలో కొత్త విషయాలు చోటుచేసుకున్నాయి. భూ రికార్డులను డిజిటల్ చేసి మీభూమి పోర్టల్ ద్వారా 12.06.2015 నుండి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాము. పట్టాదారు పాసు పుస్తకము జారీకి ప్రాతిపదికైన ఫారమ్ 1(బి)గ్రూప్1 లోఅందుబాటులో ఉంది. మీభూమి పోర్టల్ ద్వారా ప్రజలకు

నేరుగా కావల్సిన అడంగల్ 1(బి) ఆర్.ఓ.ఆర్ భూమికొలతల పుస్తకము ఎఫ్.ఎఫ్‌డి మరియు గ్రామ పట్టాను చూసుకొని ప్రింట్ తీసుకొనే సౌకర్యాన్ని కూడా కల్పించాము. లోన్‌చార్జ్ క్రియేషన్ మాడ్యూల్‌ను ఏర్పాటు చేయడం ద్వారా వెబ్‌ల్యాండ్‌ను చూచి రుణం మంజూరు చేసే సౌకర్యాన్ని బ్యాంకర్లకు సమకూర్చడం జరిగింది. అలాగే వెబ్‌ల్యాండ్‌ను రిజిస్ట్రేషన్ శాఖతో కూడా ఏకీకృతము చేశాము. పైన పేర్కొన్న పరిణామాలన్నియు మరియు భూమి రికార్డులను దృష్టిలో ఉంచుకొని భూమి యజమానులకు తప్పనిసరిగా పాసు పుస్తకము జారీ చేయవలసిన అవసరంలేదని ప్రభుత్వం భావిస్తుంది.

మ.12.20

ఇక నుండి రిజిస్ట్రేషన్ చేసే అధికారులు, తహశీల్దారులు, బ్యాంకర్లు, ఋణ ఏజెన్సీలు తాము నమోదు చేసినవాటన్నింటినీ ఎలక్ట్రానిక్ రూపంలోనే చేయడమవుతుంది. భూములకు సంబంధించిన లావాదేవీలు జరిగిన ప్రతిసారీ భూ యజమానులు పాస్ పుస్తకాలను పొందేందుకు భూ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గమనించి, ఇందుకోసమే చట్టంలో సమగ్రమైన సవరణలు, మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీ ఎం.వి.యస్. శర్మ ( పట్టభద్రుల నియోజకవర్గం – శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, ఆధునిక పద్ధతుల్లో భూముల రికార్డులను మార్చడం అనేది స్వాగతించే అంశమే. కానీ, భూమి హక్కు అపరిష్కృతంగా ఉన్నటువంటి సందర్భాలు చాలా ఉన్నాయి. మరీ ముఖ్యంగా ప్రభుత్వ భూములలో ఉన్న పేదలకు పట్టా పాసుపుస్తకాలు లేవు. కానీ, ఆ భూములలో ఉన్నారు. కొన్ని భూములు సాగులో ఉన్నాయి. రికార్డుల్లో వాళ్ల పేర్లు రావు. అనేక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కొన్ని లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించాలని, ప్రభుత్వం భావిస్తోంది. మరి వీళ్ల ప్రయోజనాలు కాపాడడానికి ఎటువంటి చర్యలు ఉన్నాయి? రికార్డులు ఉన్నవారికి పాసు పుస్తకాలు అక్కర్లేకుండా ఎలక్ట్రానిక్ గవర్నెన్స్‌లో వాళ్లకు తేలికగా పనయ్యేట్లు చేశారు అంతవరకూ బాగానే ఉంది. కానీ, పాసుబుక్కులే లేనటువంటి పేదలకు కూడా కొన్ని హక్కులు ఉన్నాయి. భూమి మీద సాగు చేసుకునే వారికీ కొన్ని హక్కులు ఉన్నాయి. పట్టా లేనంత మాత్రాన వారికి హక్కు లేదని భావించకూడదు. మరి వాళ్ల ప్రయోజనాలను కాపాడేందుకు సంబంధించి ఎటువంటి గైడ్‌లైన్స్ ఉన్నాయని మంత్రిగారిని అడుగుతున్నాను. వారిని ఎన్‌లిస్ట్ చేయడం, వారి ప్రయోజనాలను కాపాడేందుకు ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియచేయాలని మంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి: ఈ బిల్లు ముఖ్యాంశాలను నేను కొన్ని మనవిచేస్తాను. బ్యాంకు ఋణం మంజూరుకు అమ్మకాలు, కొనుగోలు వంటి లావాదేవీలకు భూమి యజమానులు పాసు పుస్తకాల నమోదు తప్పనిసరి కాదు. ఇప్పటివరకూ ఇస్తున్న పాసు పుస్తకాలు, టైటిల్‌డీడ్ స్థానంలో ఒకే పుస్తకం ఉంటుంది. రిజిస్ట్రేషన్ చట్టం కింద భూముల క్రయ విక్రయాలు, మార్టిగేజ్, గిఫ్ట్ మరియు లీజు లాంటి లావాదేవీలకు సంబంధించినట్టి నమోదు చేయబడవలసిన అవసరం లేదు.

గౌరవ సభ్యులు చెప్పినట్లు చదువుకోని రైతులు ఎవరైనా ఉన్నా, బీద వారు ఉన్నా కూడా వారు వెబ్‌ల్యాండ్ పెట్టడం జరిగింది. అక్కడకు వెళ్లి చూసుకున్నా వారి సర్వే నెంబర్లు చూసుకునే

అవకాశం ఉంటుంది. ఇవన్నీ చూసుకున్న తరువాత ఏవైనా లోపాలుంటే వాటిని సవరించడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలియచేస్తున్నాను.

**L.A. BILL No.6 OF 2016 (contd..)**

MR. CHAIRMAN: I request the Deputy Chief Minister to move the motion for taking into consideration the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016 ( (L.A. Bill No.6 of 2016).

SRI K.E. KRISHNA MURTHY: I beg to move:

“That the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016” be taken into consideration”.

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016” be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**Clauses 2 to 9, Clause 1, Enacting Formula & Long Title:**

The question is:

“That Clauses 2 to 9, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2 to 9, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I now request the Deputy Chief Minister (Revenue, Stamps & Registration) to move the Motion for passing the Bill.

SRI K.E. KRISHNA MURTHY: Chairman Sir, I beg to move:

“That Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016 be passed”

MR. CHAIRMAN: The question is:

“That Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2016 be passed”

(PAUSE)

The motion was carried and the bill was passed.

**L.A. BILL No.1 OF 2016**

MR. CHAIRMAN: Now, I request Sri Ganta Srinivasa Rao, Minister for Human Resources Development, to move the motion for introducing the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 2016 (L.A. Bill No.1 of 2016).

SRI GANTA SRINIVASA RAO: Chairman Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 2016.”

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 2016."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced. Now, the Minister may explain the salient features of the Bill.

శ్రీ గంటా శ్రీనివాసరావు: అధ్యక్షా, కొత్తగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి పదవీవిరమణ వయసుకు సంబంధించిన అంశమై లైబ్రరీ ఉద్యోగులకు కూడా 60 సంవత్సరాలు చేయాలనే ఉద్దేశంతో పెట్టిన బిల్లు ఇది. దీనిని ఏకగ్రీవంగా సభ్యులందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

DEPUTY CHAIRMAN: I have some objection sir, why we should we beg మరేదైనా dignified word ఉంటే బాగుంటుంది కదా. బానిసత్వాన్ని ఇంకా పొడిగించినట్లు ఎందుకు? Even today, we are asking I should beg to move. Let us say some other terminology.

శ్రీ ఎం.వి.యస్. శర్మ: (మైక్ లేదు) డిప్యూటీ ఛైర్మన్ గారి మాటలను మేము కూడా బలపరుస్తున్నాము సార్.

శ్రీ గుండుమల తిప్పేస్వామి: గ్రంథాలయ సంస్థ వరకూ 60 సంవత్సరాలు చేస్తున్నారు. అదే విధంగా వెలుగు సంఘంలో కూడా చాలా సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. వారికి కూడా 60 సంవత్సరాలు చేయాలని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాస రావు (మైక్ లేదు): వెలుగు మనది కాదు.

డా. ఎం.వి.వి. ఎస్ మూర్తి: అధ్యక్షా, అసలు ఇంగ్లీషులో ఎవరు పెట్టమన్నారు. తెలుగులో బిల్లు పెడితే సరిపోతుంది కదా. సభలో అందరూ తెలుగులో మాట్లాడుకుంటే బాగుంటుంది. అసలు ఆ పదం తీసివేయడం పెట్టడం సాంప్రదాయం కాదు. ఇంగ్లీషులో అయితే అలాగే చెప్పాలి. తెలుగులో మాట్లాడితే వేరేగా చెప్పవచ్చు.

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు: సార్, ఈ బిల్లును నేను సపోర్టు చేస్తూనే 2014 జూన్ 2 నుండి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గ్రంథాలయముల (సవరణ) చట్టం, 2016 వరకూ 58 సంవత్సరాలు వచ్చిన మీదట ఉద్యోగమునుండి పదవీ విరమణ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థల ప్రతి ఉద్యోగిని తిరిగి తీసుకొనవలెనని కూడా నిర్ణయించడమయినది. దీనిని మేము ఆహ్వానిస్తున్నాము. మా సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నాము. 58 నుండి 60 సంవత్సరాల వయసు వరకూ రిటైర్‌మెంట్ పెరుగుతున్న సందర్భంగా అనేక శాఖలలో చాలామంది ఉన్నారు. వారిని కూడా వీళ్ల మాదిరిగానే తీసుకునేందుకు ఇది దోహదపడాలని కోరుతున్నాను.

డా. బచల పుల్లయ్య: అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లులో పబ్లిక్ లైబ్రరీలలో పనిచేసే ఉద్యోగులందరికీ కూడా 58 నుండి 60 సంవత్సరాల వరకూ పదవీవిరమణ వయసు పెంచిన

నేపథ్యంలో దీనిని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. దీనివల్ల ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు సంతృప్తిగా ఉన్నారని నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మంత్రిగారిని కోరేదేమంటే, ఇప్పుడు సర్వీసులో ఉన్నవారికైతే ఇది వర్తిస్తుంది. ఆ గ్యాప్‌లో రిటైర్ అయినవారు ఎవరైనా ఉంటే వారికి కూడా ఈ బిల్లును వర్తింప చేయాలని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాస రావు: అది కూడా ఈ బిల్లులో ఉంది.

డా.బచల పుల్లయ్య: థాంక్యూ సార్. ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాము సార్.

శ్రీ ఎం.వి.యస్. శర్మ : బిల్లును ప్రవేశపెట్టేనాటికి 60 సంవత్సరాలు నిండిపోయిన వాళ్లు కొంతమంది ఉన్నారు. అంటే ఆ రోజుకి ముఖ్యమంత్రిగారు అనౌన్స్ చేసేనాటికి 58 దాటి రిటైర్ అయిపోయారు. ఈ రోజున తిరిగి తీసుకోవడానికి 60 సంవత్సరాలు దాటి పోయాయి. వాళ్లకు సంబంధించి స్పెసిఫిక్‌గా లేదు. వాటి విషయమై వేరే రూల్సులో ఇస్తారా? లేక చట్టంలో భాగంగా వస్తుందా అనేదానిపై క్లారిఫికేషన్ ఇవ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

మ.12.30

శ్రీ గంటా శ్రీనివాసరావు: అధ్యక్షా, ఏదైతే ఉద్యోగుల యొక్క ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పదవీవిరమణ వయస్సును పెంచడం జరిగిందో గౌరవసభ్యులు ఎం.వి.యస్. శర్మగారు, పి.జె.చంద్రశేఖరరావు గారు, మిగిలిన పెద్దలు చెప్పిన విషయాలను పరిశీలించి ఏమాత్రం అవకాశమున్నా చేయడం జరుగుతుంది. అంతేగాక, మంచి ఉద్దేశ్యంతో అందరికీ చేసి వీరికి మిస్ అయింది కాబట్టి వెంటనే ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, విశ్వవిద్యాలయాల్లో కూడా 58 నుంచి 60 సంవత్సరాలకు పదవీవిరమణ వయస్సును పెంచినపుడు వారికి 60 సంవత్సరాలు వచ్చేవరకూ కూడా ఆటోమేటిక్‌గా ఇచ్చారు. ఏమాత్రం అవకాశం కాదు, మీరు బిల్లును పాస్‌చేసి వారికి 60 సంవత్సరాలు వరకూ చేస్తున్నారు కాబట్టి 58 సంవత్సరాలకు ఈమధ్య పదవీవిరమణ పొందినవారికి 60 సంవత్సరాలు వచ్చేంతవరకూ దీనిలోనే incorporate చేస్తే, they will get the benefit. దీని ప్రకారం నాలుగైదు నెలలు సర్వీసు ఉంటే, ఆ నాలుగైదు నెలలే వారు enjoy చేస్తారు. ఆటోమేటిక్‌గా 60 సంవత్సరాలు వచ్చేవరకూ చాలా విశ్వవిద్యాలయాల్లో వారికి ప్రయోజనం కల్పించారు. ఒకవేళ పోస్టులు లేకపోతే సూపర్‌న్యూమరీ పోస్టును క్రియేట్ చేసి వారిని మళ్లీ తీసుకున్నారు. ఆ విధంగా దయచేసి ప్రభుత్వం కన్సిడర్ చేయాలి.

శ్రీ బి. చంగల్‌రాయుడు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు గుంటూరులో తొలిరోజు 5 సంతకాలు పెట్టిన వాటిలో మొట్టమొదటి సంతకం ద్వారా 58 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలకు ఉద్యోగుల పదవీవిరమణ వయస్సును పెంచడం జరిగింది. దాదాపు 80 నుంచి 82 శాతం వరకూ కవర్ అయింది. మధ్యలో గురుకుల పాఠశాలల సిబ్బంది కూడా వచ్చారు. ఎయిడెడ్ విద్యాసంస్థల్లో కూడా కొంతవరకూ వచ్చింది. సభ్యులు శ్రీ శర్మగారు అడిగిన విషయం, మీరు చేసిన ఆలస్యానికి వారిని పనిష్ చేయడం ఎందుకు? ముఖ్యమంత్రిగారు సంతకం కాగానే గంటా శ్రీనివాసరావు గారు చాలా యాక్టివ్ కాబట్టి మరునాడు బిల్లు పెట్టి ఉండాలి. మీ లోపాన్ని వారిపై

వేయవద్దని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. It should be applicable to all from the day one. ఎందుకంటే, ముఖ్యమంత్రిగారు తొలిరోజు సంతకం చేసిన వాటిలో మొదటి సంతకం దీనిపైనే చేయడం జరిగింది.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం–శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, సభ్యులు చెప్పినట్లుగానే, గతంలో సాంఘిక సంక్షేమశాఖ, గురుకుల పాఠశాలలకు సంబంధించి మనం 60 సంవత్సరాలకు పెంచుతూ బిల్లును చేయడం జరిగింది. ఆ బిల్లు పదవీవిరమణ పొందిన వారికోసం మొన్ననే ఆర్థికశాఖకు వెళితే దానిని ఆర్థికశాఖ రిజెక్ట్‌చేయడం జరిగింది. బిల్లులో మన స్పిరిట్ కరెక్టుగా ఉంది గానీ, వర్డింగ్‌లో లేకపోతే మనకు ఇబ్బంది అవుతోంది. దాని చుట్టు తిరగలేక చాలా ఇబ్బంది పడే పరిస్థితి వస్తోంది. ఉపాధ్యాయులకు ఆ ప్రయోజనం కూడా చేరడంలేదు. కాబట్టి అటువంటి ఇబ్బంది లేకుండా ముఖ్యమంత్రిగారు జూన్, 2014 సంవత్సరంలో మొదటి సంతకంగా చేశారు కాబట్టి ఆనాటి నుంచి ఈనాటి వరకూ కూడా ఈ బిల్లు రాకపోవడం వల్ల 58 సంవత్సరాలకు పదవీవిరమణ పొందిన వారికి కూడా ఒక అమెండ్‌మెంటును తీసుకువచ్చి చేయాలి. ఒకవేళ సర్వీసు పూర్తయితే, పెరిగిన కాలానికి అన్ని ప్రయోజనాలను కల్పించే విధంగా చేయడం కోసం పరిశీలించవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు: అధ్యక్షా, Statement of objects and reasons లో స్పష్టంగా చెప్పబడి ఉంది. It is also decided to re-induct such employees of zilla parishads who retired from the service on attaining the age of 58 years and from 2nd June, 2014. మాకున్న సమాచారం ప్రకారం ఇప్పటికి 35 మంది పదవీవిరమణ పొందారు. వారిని కూడా re-induct చేస్తూ ఉన్నాము. దాని స్పిరిట్ ఏమిటంటే, ఈ ఉద్యోగులకు 60 సంవత్సరాల బెనిఫిట్ రావాలి కాబట్టి ఎవరైతే దీనిలో కవర్ అవుతారో అందరినీ కూడా దానిలో తీసుకుంటాము.

MR. CHAIRMAN: I request the Minister to move the motion for taking into consideration the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 2016.

SRI GANTA SRINIVASA RAO: Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 2016 be taken into consideration."

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That Andhra Pradesh Rights Public Libraries (Amendment) Bill, 2016" be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**Clauses 2 to 3, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 3, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2 to 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I now request Sri Ganta Srinivasa Rao, Minister for Human Resource and Development (Primary Education, Secondary Education, Higher Education & Technical Education) to move the Motion for passing the Bill.

SRI GANTA SRINIVASA RAO: Chairman Sir, I beg to move:

“That Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 2016 be passed”

MR. CHAIRMAN: The question is:

“That Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 2016 be passed”

(PAUSE)

The motion was carried and the bill was passed.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి: అధ్యక్షా, ఈరోజుకు ఒక ప్రత్యేకత ఉంది. ఈనాడు మా పార్టీ ఆవిర్భావ దినోత్సవమే కాకుండా మా ఇరిగేషన్ మంత్రి, డైనమిక్ లీడర్ శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుగారి పుట్టినరోజు కూడా. అలాగే, ఇరిగేషన్ మంత్రిగా పట్టిసీమ ప్రాజెక్టుకు కూడా ఈరోజు ప్రారంభోత్సవం చేశారు.

మిస్టర్ ఛైర్మన్: చాలా సంతోషం, God bless you. సభ తరఫున కూడా మీకు జన్మదిన శుభాకాంక్షలు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: ధన్యవాదాలు సార్.

శ్రీ బి. చంగల్‌రాయుడు: అధ్యక్షా, అందరి తరఫునే కాకుండా, వ్యక్తిగతంగా కూడా శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారికి many many happy returns of the day. ఆయన వచ్చే పుట్టినరోజు నాటికి రాయలసీమంతా నీరివ్వాలని నేను కోరుకుంటున్నాను.

**L.A. BILL No.3 OF 2016**

MR. CHAIRMAN: Now, I request Sri Ganta Srinivasa Rao, Minister for Human Resources Development to move the motion for introducing the Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016.

SRI GANTA SRINIVASA RAO: Chairman Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016.”

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016.”

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced. Now, the Minister may explain the salient features of the Bill.

శ్రీ గంటా శ్రీనివాసరావు: అధ్యక్షా, రాష్ట్రవిభజన జరిగిన తర్వాత ఇంటర్మీడియట్ బోర్డు కూడా 13 జిల్లాలతో కూడిన ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్రానికి సెపరేట్‌గా ఏర్పాటుచేసుకుని దానికి విధివిధానాలను తయారుచేస్తూ ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది.

MR. CHAIRMAN: I request the Minister to move the motion for taking into consideration the Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016.

SRI GANTA SRINIVASA RAO: I beg to move:

“That the Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016 be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That Andhra Pradesh Rights Intermediate Education (Amendment) Bill, 2016” be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**Clauses 2 to 3, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

“That Clauses 2 to 3, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2 to 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

డా. ఎం. గేయానంద్: అధ్యక్షా, ఈ బిల్లుకు మేమంతా సపోర్ట్ చేస్తున్నాము. కానీ, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌లో రాయలసీమలో ఉన్న ముఖ్యమైన సమస్యను మంత్రిగారి దృష్టికి తీసుకురావడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నాను. రాయలసీమ ప్రాంతంలో ఉన్న నాలుగు జిల్లాల్లో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో మధ్యాహ్నం పూట ఇంటర్మీడియట్ విద్యార్థులు కళాశాలకు రావడం లేదు. ఎందుకంటే, వారికి తినడానికి భోజనం లేదు. అసలు క్లాసుకు రాకపోవడం లేదా ఏమీ తినకుండా క్లాసుకు రావడం వంటి సమస్యలు అక్కడున్నాయి. ఈ విషయాన్ని నేను గతంలో కూడా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాను. కనీసం రాయలసీమలో గానీ లేదా అనంతపురం జిల్లాలోగానీ మధ్యాహ్న భోజనాన్ని డిగ్రీ కళాశాలల్లో మరియు ఇంటర్ కళాశాలల్లో ప్రవేశపెట్టాలని నేను గతంలో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాను. తెలంగాణలో కూడా అటువంటి ప్రయత్నం చేస్తున్నారు. చాలా రాష్ట్రాల్లో కూడా అటువంటి ఆలోచన ఉంది. కనీసం రాయలసీమలో అయినా ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు, డిగ్రీ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని పెట్టే పథకం కోసం ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? ఎందుకంటే, ఈ బిల్లు ఇంటర్మీడియట్ విద్యకు సంబంధించిన బిల్లు కాబట్టి సమాధానం చెప్పవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రాయలసీమ ప్రాంతానికి చెందిన మంత్రిగారు కూడా సభలో ఉన్నారు. చాలా సందర్భాలలో చాలా చోట్ల రాయలసీమ ప్రాంతంలో మేము వెళ్లినపుడు మమ్మల్ని దీనిగురించి

అడిగారు. కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఏమి చేస్తారనే దాని గురించి మంత్రిగారు చెప్పాలని తమరిద్వారా వారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఇది ముఖ్యమైన అంశమే. కానీ, ఈ బిల్లు అమెండ్‌మెంట్ కోసం తెచ్చిన బిల్లు. ఉన్నతవిద్యపై సభలో అరగంట చర్చ ఉంది కదా? దానిలో ఈ విషయాన్ని మీరు చెప్పవచ్చు.

మ. 12.40

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, ఇంటర్మీడియట్ బోర్డుకు సంబంధించి మొన్న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆంధ్రప్రదేశ్‌కు వరంలాంటిది. ఆ తీర్పుమీద కూడా కంటెస్టు చేసే ఆలోచనలు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న నేపథ్యంలో ఈ బిల్లుతోపాటు, అమెండ్‌మెంట్ మనకు అభ్యంతరకరమూ, ఇబ్బందికరమూ అయ్యి మనల్ని డిఫెన్స్‌లోకి నెట్టే అవకాశమున్నట్లుగా నాకనిపిస్తోంది. కనుక ప్రభుత్వం ఒకసారి దీనిని పునః పరిశీలిస్తే మంచిది.

శ్రీ గంటా శ్రీనివాసరావు: అధ్యక్షా, పునర్విభజన చట్టం ప్రకారం 10వ షెడ్యూల్‌లో ఉన్న అనేక సంస్థలలో ముఖ్యంగా ఇంటర్మీడియట్ బోర్డువరకూ మాత్రమే, ప్రత్యేకించి విద్యాశాఖకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు రెండూ కూడా నిష్పత్తి ప్రకారం విభజన జరిగి, డిపాజిట్స్ అన్నీకూడా పంచుకోవడం జరిగింది. మన షేర్ ప్రకారం మనకు వచ్చిన డిపాజిట్స్ కూడా మళ్ళీ వాళ్ళు సీజ్ చేశారు. ఆ బ్యాక్‌డ్రాప్‌లో కొత్తగా వచ్చిన సుప్రీంకోర్టు తీర్పుకు ఇబ్బంది ఉంటుందని నేను అనుకోవడంలేదు. అయినా మీరు చెప్పిన విషయాన్ని మళ్ళీ ఒకసారి పరీక్షిద్దాం. అలాగే గేయానంద్‌గారు చెప్పిన అంశానికి సంబంధించి ఎలాగూ చర్చ ఉంది కాబట్టి తరువాత చర్చిద్దాం. ఈ బిల్లును పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాము.

MR. CHAIRMAN: I now request Sri Ganta Srinivasa Rao, Minister for Human Resources and Development, to move the Motion for passing the Bill.

SRI GANTA SRINIVASA RAO: Chairman Sir, I beg to move:

“That the Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016 be passed.”

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That the Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016 be passed.”

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A. BILL No.2 OF 2016.**

Now, I request Sri B. Gopala Krishna Reddy, Minister for Environment and Forest to move the motion for introducing the the Andhra Pradesh Forests (Amendment) Bill, 2016.

SRI B. GOPALA KRISHNA REDDY: Chairman Sir, I beg to move :

“That the leave be granted to introduce the Andhra Pradesh Forests (Amendment) Bill, 2016.”

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the leave be granted to introduce the Andhra Pradesh Forests (Amendment) Bill, 2016."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced. Now, the Minister for Environment and Forests may explain the salient features of the Bill.

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి: ఇది చాలా సాధారణమైన బిల్లు. నిజానికి స్మగ్లర్లను ఉక్కుపాదంతో తొక్కడానికి తెచ్చిన బిల్లు. ఇందులో వేరే ఉద్దేశమేమీ లేదు. ఈ బిల్లును ఎవరైనా వ్యతిరేకిస్తే స్మగ్లర్లను సపోర్టు చేసినట్లవుతుంది. కాబట్టి, this Bill may be passed.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, మిగతా బిల్లునంతా సపోర్టు చేస్తున్నాం. అయితే రుజువు చేసే బాధ్యత అని ఉంది. 32 సి కొత్త పరిచ్ఛేదమునననుసరించి "ఎర్రచందనం కలప, గంధపుచెక్క మరియు అనుసూచిత చెట్టుకు సంబంధించిన అటవీ అపరాధన విషయంలో నిందితునిపై అభియోగం మోపినప్పుడు తన నిర్దోషిత్వము రుజువు చేసుకొను భారము సదరు నిందితునిపైనే ఉండును" అని ఉంది. ఇది భారత శిక్షా స్మృతిలో ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీకి సంబంధించినటువంటి కేసుల్లోను, నిర్భయ కేసుల్లోనూ మాత్రమే పెట్టారు. ఆ తరువాత ఉత్తర ఈశాన్య రాష్ట్రాలు, కాశ్మీర్, జమ్మూలో మాత్రమే special powers to the Military అని పెట్టారు. దానిమీద పెద్ద ఆందోళన జరుగుతోంది. మీరు బిల్లులో పెట్టినదాని ప్రకారం ఎవరిమీదైతే మనం కేసు పెడ్తామో తాను ఆ నేరం చేయలేదని నిరూపించుకోవాలనే అంశం న్యాయ సూత్రాలకు భిన్నంగా ఉంది కాబట్టి ఈ విషయంలో పరిశీలన చేయాల్సిన అవసరముంది.

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, తప్పించుకునే స్మగ్లర్లకు ఉద్దేశించిన బిల్లు ఇది. ఈ బిల్లును వాళ్ళమీద పెడతామే తప్ప వేరే రాజకీయంగా ఉపయోగించుకోవడానికి కానీ, కానివాళ్ళమీద పెట్టే ప్రసక్తికానీ లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: మీరు పెట్టరు సార్. భవిష్యత్తులో దీనిని ఉపయోగించుకుని ఎవరైనా దుర్మార్గంగా పెట్టే అవకాశముంది కదా.

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి: స్మగ్లర్లు నిర్భయ చట్టంలోని నిందితులకంటే తక్కువైనవాళ్ళు కారు.

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Forest (Amendment) Bill, 2016 " be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 29, Clause- 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 29, Clause-1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 29, Clause- 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI B. GOPALA KRISHNA REDDY: Chairman Sir, I beg to move :

"That the Andhra Pradesh Forests (Amendment) Bill, 2016" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Forests (Amendment) Bill, 2016 " be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

Now, I will take up item No.V, Short Discussion on Higher Education.

## 9.'ఉన్నత విద్య' పై లఘుచర్చ :

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు: అధ్యక్షా, ఉన్నత విద్యపై లఘు చర్చకు అవకాశం కల్పించినటువంటి మీకు ధన్యవాదాలు తెలియపరుస్తూ ఏ ప్రాంతమైతే విద్య, వైద్యం విషయాలలో అభివృద్ధి చెందుతుందో ఆ ప్రాంతం ఖచ్చితంగా అభివృద్ధిపథంలో ఉంటుందనడానికి ఎటువంటి సందేహంలేదు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం యొక్క విధానాల వల్లకానీ, ప్రస్తుతమున్న పరిస్థితులవల్లకానీ ఉన్నతవిద్య అంతా ప్రైవేటుపరం అయిపోవడానికి అన్ని కోణాలలో కూడా అనుకూలమైన పరిస్థితులు కనబడుతున్నాయి. ప్రభుత్వంవారు తీసుకున్న చర్యలుకూడా మనకు ఆ విధంగానే కనిపిస్తున్నాయి.

ప్రస్తుతం డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు ఇంటర్మీడియట్ తరువాత డిగ్రీ చదవాలనుకున్న విద్యార్థుల్లో పేద, మధ్యతరగతి, డబ్బున్నవాళ్ళూ ఉంటారు. ఈ ప్రైవేటు కళాశాలల్లో ఫీజులు ఎక్కువగా ఉండడంవల్ల పేదవాళ్ళయితే ప్రభుత్వ కళాశాలల్లో, ఎయిడెడ్ కళాశాలల్లో చదవడానికి ఇష్టపడతారు. కానీ ఈరోజున ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలలు దెబ్బతిని ప్రైవేటు కళాశాలలు అభివృద్ధిచెందే విధంగా ఉండడం చాలా శోచనీయమైన విషయం. ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలల్లోకానీ, ఎయిడెడ్ కళాశాలల్లోకానీ పదవీవిరమణ చేస్తున్న లెక్చరర్స్ స్థానంలో మాత్రం కొత్తగా లెక్చరర్స్‌ను నియమించకుండా కాంట్రాక్టు పద్ధతిలో ఆ ఖాళీలను భర్తీచేయడమనేది చాలా దారుణమైన విషయం. అంతేగాకుండా ఆ విధంగా కాంట్రాక్టు పద్ధతిలో నియమించడంవల్ల ఎన్నో నష్టాలున్నాయి. ప్రస్తుతం బ్యాక్‌లాగ్ పోస్టుపేరుతో ఎస్.సి, ఎస్.టి, ఫిజికల్లీ ఛాలెంజ్‌డ్ పోస్టులను మాత్రమే భర్తీ చేస్తూ, మిగతా పోస్టుల్ని కాంట్రాక్టు పద్ధతిలోనే భర్తీచేస్తున్నారు. ప్రభుత్వ కళాశాలలో పదవీవిరమణ చేసిన లెక్చరర్ స్థానంలో కాంట్రాక్ట్ లెక్చరర్‌ను ఎనిమిది నెలలకు మాత్రమే తీసుకుంటున్నారు. వాళ్ళకు పదహారువేల నుంచి ఇరవైవేల రూపాయలవరకూ వేతనముంటుంది.

ఉ.12.50

అధ్యక్షా, పర్మనెంట్ లెక్చరర్‌కి జీతం రూ.40 వేలు ఆ పైన ఉంటుంది. టెంపరరీగా కాంట్రాక్ట్ బేసిస్ మీద ఒక లెక్చరర్‌ని నియమిస్తున్నారు. ఆ లెక్చరర్ కాలేజీలో పాఠాలు చెబుతాడనేది మనం నమ్మలేని విషయం. ఎందుకంటే, ఆ లెక్చరర్ పోస్టు గ్రాడ్యుయేషన్, పి.హెచ్.డి లు చేసిన తరువాత చాలీచాలని జీతంతో పనిచేయడం ఇష్టం లేక, పర్మనెంటు ఉద్యోగం వస్తుందని ఎదురు చూస్తాడు. అంతేకాని, వాళ్లకు ఆ కాలేజీలో సర్వీసు చేయాలనే ఆలోచన ఉండదు. ఇంకో విషయమేమంటే, టీచింగ్ విధానంలో ఒక మోడ్ ఆఫ్ టీచింగ్ ఉంటుంది. ఎవరైతే టెంపరరీ లెక్చరర్లు ఉన్నారో వాళ్లకు వేరే ఉద్యోగం వస్తే వెళ్లిపోతారు. అయితే, వాళ్లు సగంలో వెళ్లిపోవడం వల్ల, వాళ్లు చెప్పిన పాఠాలలో విద్యార్థులకు అనుమానం వస్తే, ఆ అనుమానాన్ని ఎవరు నివృత్తి చేస్తారు? రెండు మూడు నెలలు ఉంటారు. తరువాత వెళ్లిపోతారు. అందువలన విద్యార్థులు ప్రభుత్వ కాలేజీల కంటే ప్రైవేటు కాలేజీలో చదువుకోవడం మంచిదని భావిస్తున్నారు. దీనికి కారణం ప్రభుత్వం విధానాలు.

అలాగే ఎయిడెడ్ కాలేజీల విషయానికి వస్తే, ఎయిడెడ్ లెక్చరర్లు రిటైర్ అయితే, అక్కడ కూడా కాంట్రాక్ట్ బేసిస్ మీదే లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయడం జరుగుతోంది. వాళ్లకి రూ.5వేల నుంచి రూ.11 వేల వరకు జీతం ఇస్తున్నారు. ఇది చాలా తక్కువ. వేసవి కాలంలో కాలేజీలకు సెలవు ఉండడం వల్ల, వారికి జీతాలు కూడా ఉండవు. ఇది కూడా ఒక ముఖ్యకారణం. కొన్ని కాలేజీలలో చూస్తే, 1985వ సంవత్సరం నుండి కూడా చాలా తక్కువ జీతంతో ఎయిడెడ్ కాలేజీలలో లెక్చరర్లు పనిచేస్తున్నారు. రాష్ట్రాల వారీగా గతంలో ఎయిడెడ్ కాలేజీలలో లెక్చరర్లు 10 వేల మందికి పైగా ఉంటే, ఈ రోజు ప్రభుత్వం యొక్క విధివిధానాల వల్ల ఆ ఎయిడెడ్ లెక్చరర్ల యొక్క సంఖ్య 3వేలకి పడిపోవడం అనేది మనం గ్రహించాలి. ఎందుకంటే రిటైర్ అయిన వారి స్థానంలో కొత్త వారిని రిక్రూట్ చేసుకుంటే జీతాలు ఎక్కువ ఇవ్వవలసి వస్తుందని, రిక్రూట్ చేసుకోకపోవడం మానేసి, ఆ స్థానాన్ని కాంట్రాక్ట్ లెక్చరర్‌తో భర్తీ చేయడం వల్ల, ఆ ఎయిడెడ్ లెక్చరర్ల యొక్క సంఖ్య తగ్గిపోతోంది. దీని వలన విద్యానాణ్యత దెబ్బతింటుందనే విషయం మనం ఆలోచించాలి.

ఇక ఫీజుల విషయానికి వస్తే ఎయిడెడ్ కాలేజీలలో, ప్రభుత్వ కాలేజీలలో రూ.6వేల నుంచి రూ.8 వేల వరకు ఫీజులు ఉంటాయి. ప్రైవేటు కాలేజీలో రూ.16వేల నుంచి, రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నారు. కానీ ఇక్కడ మనం ఆలోచించాల్సిన విషయమేమంటే, ప్రైవేటు కాలేజీలతో పోలిస్తే, ప్రభుత్వ కాలేజీలలో మరియు ఎయిడెడ్ కాలేజీలలో ఫీజులు తక్కువ ఉన్నాయని భావించి పేదవిద్యార్థులు చదువుకోవాలని ఇక్కడకు వస్తారు. కానీ ఇక్కడ పాఠాలు బోధించడానికి లెక్చరర్లు ఉండరు. ఏ కాలేజీలో అయితే లెక్చరర్లు సరిగా ఉండరో, ఖచ్చితంగా అక్కడ విద్యార్థులకు సరైనటువంటి కోచింగ్ దొరకక, కాలేజీకి మంచి ఫలితాలు రావు. ఆ భావంతోనైనా సరే పేద వర్గానికి చెందినటువంటి విద్యార్థులు కూడా అప్పు చేసైనా సరే, ప్రభుత్వ కళాశాలలలో మరియు ఎయిడెడ్ కళాశాలలలో చదవడానికి ఇష్ట పడక ప్రైవేటు కాలేజీలలో రూ.16 వేల నుంచి రూ.20వేల వరకు ఫీజులు ఉన్నాసరే అక్కడే చేరుతున్నారు. అయితే తల్లిదండ్రులు కూడా దానివల్ల చాలా ఇబ్బంది పడుతున్నారనే విషయాన్నీ మనం గమనించాలి. ప్రైవేటు కాలేజీలకు విద్యార్థులు ఆకర్షించబడుతున్నారు. రోజురోజుకి ఈ ప్రభుత్వ మరియు ఎయిడెడ్ కాలేజీలు దిగజారిపోయే పరిస్థితిలో ఉన్నాయి. కాబట్టి ఎక్కువ ఫీజులు వసూలు చేసినా కూడా ఈ విద్యార్థులు ప్రైవేటు కాలేజీలకు ఎగబడుతున్నారు.

రాజమహేంద్ర వరంలో సంఘసంస్కర్త అయిన శ్రీ కందుకూరి వీరేశలింగం గారు స్థాపించినటువంటి హితకారిణి సమాజం ద్వారా జూనియర్ కాలేజీలు, డిగ్రీకాలేజీలు స్థాపించి విద్యా వ్యాప్తికి కృషి చేశారు. మహిళలు కూడ ఉన్నత విద్యను అభ్యసించాలనే ఉద్దేశంతో వారి సతీమణి అయిన శ్రీమతి రాజ్యలక్ష్మమ్మ పేరిట మహిళల కోసం ప్రత్యేకంగా ఒక డిగ్రీ కాలేజీని స్థాపించారు. వారు పేదవారు అయినా సరే కాలేజీలను నడిపించడం కోసం నాటకాలు వేయడం, పుస్తకాలు రాయడం చేసేవారు. కానీ ఈనాడు ఆ మహనీయుడు స్థాపించిన ఆ కాలేజీలు విద్యాసంస్థలు చాలా దీనాతిదీనంగా ఉన్నాయి. శ్రీమతి రాజ్యలక్ష్మమ్మ డిగ్రీ కాలేజి మాత్రం అరకొరగా కొద్ది మంది విద్యార్థులతో నడుస్తోంది. హితకారిణి సమాజం ద్వారా మహిళలలో విద్యను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీ కందుకూరి వీరేశలింగం స్థాపించిన సంస్థలన్నీ కూడా ప్రస్తుత ప్రభుత్వ విధానాల వల్ల కానీ, ప్రస్తుత పరిస్థితుల వల్ల కానీ దిగజారిపోయాయి. ఆ పాఠశాలల్లో టెంపరరీ లెక్చరర్లతో తరగతులు నడవడం వల్ల, విద్యా నాణ్యత లోపించి, విద్యార్థులు చదవడానికి ఇష్టపడక, వారి సంఖ్య తగ్గిపోతుంది. రిటైర్ అయిన లెక్చరర్ల స్థానంలో కొత్త లెక్చరర్లతో ఆ స్థానాన్ని భర్తీ చేయకుండా, కాంట్రాక్టు లెక్చరర్లతో నడిపించడం అనేది ఈ కాలేజీలు మూత పడడానికి ముఖ్య కారణమని నేను భావిస్తున్నాను.

అలాగే, వీరేశలింగం గారు స్థాపించిన ఎస్.కె.వి.టి డిగ్రీ కాలేజీలో నేను లెక్చరర్‌గా పనిచేశాను. అప్పట్లో ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజి, ఎస్.కె.వి.టి డిగ్రీ కాలేజి మరియు శ్రీ రాజ్యలక్ష్మి మహిళా కళాశాల మాత్రమే ఉండేవి. వివిధ రకాల కాంబినేషన్‌లతో చదువుకున్న విద్యార్థులకు బయటకి వెళితే ఉద్యోగం దొరుకుతుందనే నమ్మకంతో ఆ సంస్థలను ఆనాడు స్థాపించడం జరిగింది. ఇప్పుడు ఆ సంస్థలు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చాయి. విద్యార్థులకు ఉపయోగపడే గ్రూపులను వెతికి, వాటికి యూనివర్సిటీ నుండి పర్మిషన్లు తీసుకుని, మౌలిక సదుపాయాలు కల్పించాము. తద్వారా విద్యార్థులకు బలాన్ని చేకూర్చి, కాలేజీలను ఉన్నత స్థానంలో నిలబెట్టాలని ప్రయత్నించాము. ఆ రోజులలో నేను బోధించిన గ్రూపులు ఈరోజు కనుమరుగయ్యాయి. శ్రీ రాజ్యలక్ష్మమ్మ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపల్ లేరు. అక్కడ ప్రిన్సిపల్ స్థానంలో ఒక కాంట్రాక్ట్ లెక్చరర్‌ని ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. అతను ఎప్పుడు పోస్ట్ విడిచి పెట్టి వెళతాడో తెలియదు. ప్రస్తుతం ఉన్న విధానాలే దానికి కారణం.

మ. 1.00

అధ్యక్షా, ఒకప్పుడు ఎయిడెడ్ కళాశాలగా ఉండే, ఆ రాజ్యలక్ష్మమ్మ కాలేజీలో ఇప్పుడు ఏకంగా 43 మంది వరకూ కాంట్రాక్టు లెక్చరర్లే ఉన్నారు. ఆ కాలేజీలో ఎక్కువమంది కాంట్రాక్టు లెక్చరర్లు ఉండడం వలన వారందరూ కూడా ఏ రోజున మంచి అవకాశం వస్తే, ఆ రోజున ఈ కాంట్రాక్టు లెక్చరర్లు బయటకు వెళ్ళి, వేరే ఉద్యోగం చూసుకునే పరిస్థితి ఉంది. ఒకప్పుడు మేము పనిచేసే రోజుల్లో ఒక లెక్చరరుకి అన్ ఎయిడెడ్ అయితే, వారికి జీతం రూ.2,000, రూ.3,000లుగా ఇచ్చేవారు. అప్పట్లో పిహెచ్‌డి చేసిన వారు కూడా లెక్చరర్లుగా పనిచేసేవారు. అసలు అటువంటి దురదృష్టకరమైన సంఘటన ఎందుకుంది అధ్యక్షా? ఎవరైతే పర్మనెంటు లెక్చరర్లు రిటైర్ అయిపోతున్నారో, వారి స్థానంలో ఖచ్చితంగా నియామకాలు చేపట్టకపోవడంతోటే, ఆ రోజుల్లో రూ.3,000లకు, రూ.1500ల జీతాలకు పిహెచ్‌డిలు చదివిన వారు కూడా పని చేశారంటే, అది ఎంత దుర్భరమైన పరిస్థితో ఆలోచించండి అధ్యక్షా?

అందువల్ల, ఈ ఎయిడెడ్ కళాశాలల్లో పేదవారికి విద్యను అందించాలి. ఎక్కువ ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండాలనే పరిస్థితిని కూడా దృష్టిలో పెట్టుకుని, ఆ కళాశాలలను నడపాలనుకుంటే, ప్రస్తుతం ఆ విధంగా జరిగే పరిస్థితులు లేవు. అందుకనే ఈ ఎయిడెడ్ కళాశాలలు కానీ, ఆల్‌మోస్ట్ ఈ ప్రభుత్వ కళాశాలలు కానీ అన్నీ కూడా మూతపడి, ప్రైవేటు పరం అయిపోయే పరిస్థితులలో ఉన్నాయనడానికి అనేకమైనటువంటి ఉదాహరణలు కనపడుతున్నాయి. ఎందుకంటే, ఈవిధంగా కాకుండా ఉండడానికి ప్రభుత్వం కూడా కొన్ని మార్పులను చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే, ఎప్పుడూ కూడా ఎం.పి.సి., బై.పిసి., సిబిజడ్, ఈ కాంబినేషన్‌లోనే తప్ప ప్రస్తుతం ఉన్న ఈ వ్యవస్థకు, ఈ సామాజిక వ్యవస్థలో ఏ సబ్జక్టులను కాంబినేషన్‌లో పెట్టి, తద్వారా ఈ చదువుకున్నటువంటి విద్యార్థులకు కూడా మంచి ఉద్యోగ అవకాశాలు కలగాలని, వారికి ప్రభుత్వం అటువంటి అవకాశాలు కల్పించే విధంగా ఈ కాంబినేషన్లను మార్చుకుంటూ ఉండాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

అంతే తప్ప, ఏనాడో ఉన్నటువంటి ఎం.పి.సి., సిబిజడ్, సిఈసి ఈ గ్రూపులతోనే కళాశాలలు నడుస్తున్నాయి తప్ప, విద్యాపరంగా పెనుమార్పులు వస్తేతప్ప, ఈ విద్యార్థులలో ఉత్సాహం ఉండదు. అలాగే, ఈ కళాశాలలకు కూడా ప్రైవేటు పరం అవడానికి ఇవి కూడా ఖచ్చితంగా దోహదపడతాయి. అదేవిధంగా, పి.జి. కోర్సుల్లో కూడా క్రొత్త కోర్సులు రావలసిన అవసరం ఎంతైనా ఉంది.

అధ్యక్షా, మేము చదువుకునే రోజుల్లో ఆంధ్రా యూనివర్శిటీ చాలా గొప్పగా ఉండేది. క్లాసులో లిమిటెడ్ స్ట్రెంగ్త్ ఉండేది. ఈ రోజున ఆ విశ్వవిద్యాలయంలో కూడా క్లాసుకి 30 మంది 40 మంది విద్యార్థులు ఉండే పరిస్థితి వచ్చిందంటే, అసలు ఆ లెక్చరర్లకు ఎంత మంది విద్యార్థులను అప్పగించాలి, ఎంతమందికి పాఠాలు చెప్పాలి? అదే ప్రపోర్షనేట్‌గా కొంతమంది విద్యార్థులు ఉంటే, ఖచ్చితంగా పర్శనల్‌గా ఆ విద్యార్థుల మీద శ్రద్ధ ఉంటుంది. ఈ రోజున విద్యార్థుల సంఖ్య కూడా ఒకే కోర్సుకు సంబంధించి ఇష్టారాజ్యాంగా ఎక్కువగా పెరిగిపోతోంది.

అలాగే, లెక్చరర్లు రిటైర్ అయిపోయిన వెంటనే, వారి స్థానంలో ఏపిపిఎస్సీ ద్వారానో, లేక వేరేగా ఖచ్చితంగా ఆ పదవులలో నియామకాలు చేస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పులు రావు. ప్రస్తుతం ఉన్నటువంటి ఈ విద్యావిధానంలో మార్పు రాకపోతే తప్ప, ఈ ఎయిడెడ్ కళాశాలల్లో, ప్రభుత్వ కళాశాలల్లో ఉన్నత విద్య మనుగడ సాగించే పరిస్థితి కనపడడం లేదు. ఎవరైతే కొంతమంది కార్పొరేట్ సంస్థలను స్థాపించి, ఆ సంస్థలు అభివృద్ధి చెందాలని ఆలోచిస్తూ, ప్రభుత్వ పాలసీలన్నింటినీ త్రొక్కిపెట్టి, ఈ ఎయిడెడ్ కాలేజీలని, గవర్నమెంటు కాలేజీలని నాశనం చేసే విధంగాను, తద్వారా ఉన్నత విద్యలు కూడా దెబ్బతినే విధంగానూ, ఈరోజున ఈ వ్యవస్థను నడుపుతున్నారు. అసలు ఈ విధానం ఎంతవరకు నడుస్తుంది? అసలు ఈ విద్యావిధానంలో, ఈ ఎడ్యుకేషన్‌లో క్వాలిటీ ఉంటుందా? విద్యార్థులలో డిసిప్లైన్ ఉంటుందా? ఇవన్నీ కూడా అనుమానాస్పదమైనటువంటి విషయాలే అధ్యక్షా.

ఈ మధ్యకాలంలో చూసినట్లయితే, కాకినాడలో వి.ఎస్.లక్ష్మి కాలేజి అని చాలా మంచి ఎయిడెడ్ కళాశాల ఒకటి ఉంది. ప్రస్తుతం ఉన్నటువంటి ఈ పరిస్థితులలో రాను రాను అందులోని విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి, ఆ కళాశాలను నడపలేని పరిస్థితిలో ఉంటే, దానిని చైతన్య కాలేజి

హ్యాండోవర్ చేసుకుని నడుపుతోందంటే అక్కడి పరిస్థితిని అర్థం చేసుకోండి. ఈ రోజున కొన్ని కార్పొరేట్ కాలేజీలు కొంతమంది వ్యక్తుల చేతుల్లోను, రాజకీయ నాయకుల అండదండలతోను, మిగిలిన కళాశాలలన్నింటిని త్రొక్కిపెట్టడం జరుగుతోంది.

అధ్యక్షా, రాజమండ్రిలో కూడా కొన్ని కాలేజీలను నడపలేని పరిస్థితి వస్తే, వాటిని కూడా ఈ కార్పొరేట్ కళాశాలలు తీసుకుని నడుపుతున్నారు. వీరు ఏకఛత్రాధిపత్యంలో మొత్తం ఈ ఎడ్యుకేషన్‌ని అంతా కూడా ప్రైవేటు పరంగా మార్చే పరిస్థితిలోకి తీసుకువస్తున్నారంటే, ఈ ప్రభుత్వ విధానాలు మాత్రం తప్పనిసరిగా మారాలి.

అదేవిధంగా అధ్యక్షా, ఈ ఎయిడెడ్ కళాశాలలు దెబ్బ తినడానికి కూడా కొన్ని కారణాలు ఉన్నాయి. ఈ ఎయిడెడ్ కళాశాలల్లోని లెక్చరర్లకు యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ ద్వారా ఎరియర్స్ వచ్చేవి. 2006వ సంవత్సరం నుంచి ఇప్పటివరకూ వారికి ఎటువంటి ఎరియర్స్ కూడా ఇవ్వలేదు. అలాంటప్పుడు ఈ ఎయిడెడ్ కళాశాలల్లో ఉన్నటువంటి ఎయిడెడ్ లెక్చరర్లు ఏ విధంగా కళాశాలల్లో మనుగడ సాగిస్తారు? అయితే, ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో మాత్రం తెలంగాణ ప్రభుత్వం అప్పటి నుంచి ఉన్న ఎరియర్స్‌ను ఇవ్వడం జరిగింది. అయితే, మన ప్రభుత్వం ఎందుచేత, ఈ యుజిసి ఎయిడెడ్ లెక్చరర్లకు యూజిసి గ్రాంట్స్ ఎరియర్స్‌ను ఇవ్వలేకపోతున్నదని అన్నదో తెలియజేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే, ఎయిడెడ్ కళాశాలల్లో ఉన్న లెక్చరర్లకు ఒక దౌర్భాగ్యం ఉంది. మిగిలిన ప్రభుత్వ కళాశాలల్లో, మిగిలిన చోట్ల కూడా ఈ earned leave ని కాష్ చేసుకునే అవకాశం ఉంది. కానీ, ఈ ఎయిడెడ్ లెక్చరర్లకు మాత్రం ఈ ఎరన్డ్ లీవులను కాష్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించలేదు. అంటే, వీటన్నింటిని చూస్తుంటే ఏమనిపిస్తోంది అధ్యక్షా? ఒకటి, ఒకటి చూస్తుంటే, ఖచ్చితంగా ఎయిడెడ్ కళాశాలలను, తద్వారా ఉదాహరణగా కొన్ని ప్రభుత్వ కళాశాలలను కూడా తీసివేసి, ఇక కార్పొరేట్ సంస్థలే ఏకఛత్రాధిపత్యంగా ఈ విద్యలన్నింటిని కూడా వారి కబంధహస్తాలలో తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నాయి తప్ప, విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇస్తున్నామా, వారిలో డిసిప్లైన్ ఉంటోందా? ఒక టీచర్‌కి, ఒక లెక్చరర్‌కి ఎంత మంది విద్యార్థులను అప్పగించాలనే రిజిస్టర్‌ని ఏమైనా మెయింటైన్ చేస్తున్నామా? ఆ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా అనే విషయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు.

ఈ రోజున కళాశాలల్లో ఎక్కువ ఫీజులు అయినా, విద్యార్థులు వేరే చోటకి వెళ్ళిపోవడానికి ప్రధాన కారణం కూడా ప్రభుత్వ విధానాలే అధ్యక్షా? మనం ప్రభుత్వాన్ని కోరేది ఒకటే అధ్యక్షా? విద్యా సంవత్సరం మొదట్లోనే ఒక ప్రైవేటు కాలేజీలో ఫీజు స్ట్రక్చర్ ఈ విధంగా ఉండాలి అనే ఒక నిర్ణయం తీసుకోకపోతే, వాటిని అమలు చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకోకపోతే, ఖచ్చితంగా ప్రైవేటు కళాశాలల్లో ఫీజులు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తారు. ఇక గత్యంతరం లేని పరిస్థితులలోనే విద్యార్థులు చదువుకోవడానికి సిద్ధపడుతున్నారు.

అధ్యక్షా, ఇన్ని ఇబ్బందులు ఉన్నప్పుడు ఎయిడెడ్ లెక్చరర్లకు ఈ ప్రభుత్వం హెల్త్ కార్డులను కూడా ఇవ్వడం లేదు. ఇది చాలా దురదృష్టకరమైన విషయం. ఈ విధంగా ఒక్కొక్కటి, ఒక్కొక్కటి చూస్తుంటే, ఎయిడెడ్ కళాశాలలను త్రొక్కి పెట్టాలనే ఆలోచనలోనే ప్రస్తుత ప్రభుత్వ విధానాలు

నడుస్తున్నాయి. ఈ విధంగా అనేకమైనటువంటి డిగ్రీ కళాశాలల్లో ప్రభుత్వ విధానాల వల్ల అక్కడ విద్యార్థుల సంఖ్య కూడా తగ్గిపోతోంది.

అధ్యక్షా, మరొక దీనమైన పరిస్థితి ఏమిటంటే, రాజమండ్రిలో సదనం అనేటటువంటి ఒక ఎయిడెడ్ కళాశాల ఉంది. అందులో అష్టావధానం, శతావధానం, ఘంటావధానం జరిగేది. గతంలో మంత్రివర్యులు ఘంటావధానం అంటే ఏమిటని అడిగారు. ఆ ఘంటావధానం అంటే, ఒక వ్యక్తి ఒక ప్లేటు, స్పూను తీసుకుని ప్రక్క గదిలోకి వెళ్ళి శబ్దం చేస్తాడు. ఆ విధంగా కొన్ని శ్లోకాలను శబ్దం ద్వారా చెప్పినప్పుడు ఆ ఘంటావధానం చేసే వ్యక్తి– ఏ విధంగా అయితే శ్లోకాలను అష్టావధానం, శతావధానంగా చేస్తారో, వాళ్ళు ఖచ్చితంగా ఆ శబ్దం చేసిన వ్యక్తి యొక్క శ్లోకాలను కూడా వరుసగా చెప్పడం జరుగుతుంది.

అధ్యక్షా, ఆ రోజున శ్రీ గంటా శ్రీనివాసరావుగారు నన్ను ప్రశ్న అడిగారు. అప్పుడు నాకు దాని గురించి తెలియదు. అయితే, నేను ఆ సదనానికి వెళ్ళినప్పుడు వారు నాకు చేసి చూపించారు. ఆ సదనం నుంచి అష్టావధానం, శతావధానం చేసినటువంటి ఎందరో మహనీయులు ఆ కళాశాల నుంచి బయటకు వచ్చారు. ఈ అష్టావధానం, శతావధానం, ఘంటావధానంలో కూడా ఎక్కువ శాతం మహిళలే ఉండేవారు. అంత ప్రతిష్టాత్మకమైనటువంటి ఆ సదనం కళాశాలకు కూడా ఈ రోజున ఉన్నటువంటి ఈ పరిస్థితి వల్ల, చాలా దీనమైపోయి, ఆ కళాశాలకు కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకుండా, మమ్మల్ని తీసుకువెళ్ళి అక్కడ కూర్చోపెట్టి చెబుతుంటే, ఇంత మంచి కాలేజీ, ఇంత పేరు ప్రఖ్యాతలు ఉన్న కాలేజీ ఈ రోజున ఇంత దుర్భరమైన పరిస్థితిలో ఉన్నదని చాలా బాధ కలిగింది.

మ.1.10

గతంలో కూడా ఈ కాలేజీ గురించి నేను మాట్లాడాను. అది ఎయిడెడ్ కాలేజీ కాకపోవడం వల్ల, అక్కడ పనిచేస్తున్న లెక్చరర్లు రిటైరైనప్పుడు ఏమీ ఇవ్వడం లేదు. గవర్నమెంట్ కాలేజీలో ఏవిధంగా లెక్చరర్ రిటైరైతే కొంత మొత్తం గవర్నమెంట్ ఇస్తుందో, కనీసం ఆవిధంగానైనా కొంత మొత్తాన్ని ఇక్కడ పనిచేసే లెక్చరర్లకు గవర్నమెంట్ నుండి ఇప్పించండని, లేదంటే ఈ సదనం మూతపడుతుందని గౌరవ మంత్రి గారికి ఈ విషయాలన్నీ ఉటంకిస్తూ ఏదైనా సహాయం చేయండని కోరడం జరిగింది. ఇవాళ ఆ కాలేజీ పరిస్థితి ఎలా ఉందంటే.. దాన్ని నడపడానికి కొంతమంది వదాన్యులు ముందుకువచ్చి మహిళలు చదువుకుంటున్నారు కాబట్టి తలకు కొంత డబ్బేసి, మేం కూడా కొంత సహాయం చేయడం వల్ల ఆ కాలేజీ నడుస్తోంది. ఇంత చారిత్రాత్మకమైన సంస్థలన్నీ ఒక్కొక్కటిగా పాడైపోతుంటే విద్య అభివృద్ధి చెందుతోందా, లేక తిరోగమనంలో ఉందా అన్నది మనమే ఆలోచించాలి అధ్యక్షా.

అలాగే, ఈ ఉన్నత విద్యకు సంబంధించి డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి గానీ, కాలేజీలు మూతపడటానికి గానీ ఒక కారణముంది. ఇంటర్మీడియట్ పూర్తయిన వెంటనే విద్యార్థులు డిగ్రీలో ఏం చదవాలనే ఆలోచనలోకి పోకుండా ఖచ్చితంగా ఇంజనీరింగ్‌కు వెళితే ఏదోవిధంగా మాకు మంచి ఉద్యోగాలొస్తాయని, లేకపోతే ఇంజనీరింగ్ క్వాలిఫికేషన్‌తో అమెరికాకో, మరొక దేశానికో వెళ్లిపోయి మనం బాగా సంపాదించుకోవచ్చు, ఒక క్రేజ్ ఉంటుందని భావిస్తున్నారు. ఇంటర్మీడియట్ అయ్యాక ఎవరైనా ఏం చదువుతున్నావని అడిగితే నేను డిగ్రీ చదువుతున్నానని చెప్పేకన్నా, నేను ఇంజనీరింగ్ చదువుతున్నానని చెప్పుకోవడం బాగుంటుందని

భావిస్తున్నారు. వాస్తవానికి వాడికి ఇంజనీరింగ్ చదివే కెపాసిటీ ఉందా, లేదా అన్నది పక్కకు పెడితే నేను ఇంజనీరింగ్ చదువుతున్నాననే క్రేజ్ కూడా ఉంటుందని కొంతమంది ఇంటర్మీడియట్ అయిన వెంటనే డిగ్రీల్లో జాయిన్ అవ్వాలనే విషయాన్ని పక్కనపెట్టి, ఇంజనీరింగ్ కళాశాలలకు వెళుతున్నారు.

అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ ఇంజనీరింగ్ కళాశాలలు ఎన్ని ఉన్నాయండీ! కుప్పలు తెప్పలుగా కావాల్సినన్ని ఉన్నాయి. ఆ కాలేజీల్లో సీట్లు సరిగ్గా భర్తీ కాకపోతే ఎలక్ట్రానిక్ మీడియాలో కొన్ని స్క్రోలింగ్‌లు కూడా చూశాము. ఎక్కడైనా ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో డొనేషన్లు ఉంటే అందులో విద్యార్థులకు కొంత రాయితీలివ్వడం జరుగుతుంటుంది. కానీ, ఒక ఇంజనీరింగ్ కాలేజీ అయితే ప్రభుత్వానికి కట్టవలసినటువంటి ఫీజులో కూడా రాయితీ ఇవ్వబడును అని అంటున్నదంటే ఏం చెప్పాలి? ఇంజనీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్లు పూర్తవ్వకపోవడంతో ఎంతో కొంత వస్తుందిలే అన్న భావనతో ఆ ప్రకటనలు యాజమాన్యం ఇస్తోందనంటే, ఈ విద్య క్వాలిటీ ఏవిధంగా తగ్గిపోతోందనేది తెలుస్తోంది. ఎవరో ఒకరు వస్తే చాలనుకునే ఇంజనీరింగ్ కాలేజీల్లో, మెరిట్‌లో ఉన్న విద్యార్థులు వెళ్లి చేరతారా? కాబట్టి, ఖచ్చితంగా క్వాలిటీ పడిపోతుంది. అక్కడ ఇంజనీరింగ్ చదివిన విద్యార్థి క్వాలిటీ ఉన్న విద్యార్థిగా మంచి మార్కులతో బయటకు వస్తాడా అనంటే అది మనమందరరికీ తెలియని ప్రశ్నే. అటువంటి పరిస్థితుల్లో ఏదో ఒక విధంగా ఇంజనీరింగ్ డిగ్రీ చదివి ఇవేళ బయటకు వచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థులు ఎలా ఉన్నారంటే – ఒక ఐదు వేలో, ఆరు వేలో జీతం వస్తే చాలు, ఏ ఉద్యోగమైనా చేసేస్తామనే పరిస్థితిలోకి వాళ్లు దిగజారిపోతున్నారు.

అధ్యక్షా, మీకు తెలిసే ఉంటుంది. మంత్రివర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు గారు వైజాగ్ వారు కాబట్టి వారికి కూడా తెలిసే ఉంటుంది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో ఎంబిఏ, ఇంజనీరింగ్ చదివిన స్టూడెంట్లు అటెండరు పోస్టులకు అప్లికేషన్ పెట్టారంటే విద్యాపరంగా ఎంత క్వాలిటీతో, ఎంత గౌరవప్రదంగా మన కాలేజీలు నడుస్తున్నాయన్నది తెలుస్తుంది. ఇవేళ పరిస్థితులు చాలా బాధపడే విధంగా ఉన్నాయి. అలాగే అధ్యక్షా, యూనివర్సిటీల విషయానికి వస్తే..

మిస్టర్ ఛైర్మన్: కంప్లీట్ చేయండి.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు: కంప్లీట్ చేస్తున్నాను అధ్యక్షా. అయిపోతుంది. మేము లెక్చరర్లం కాబట్టి మాకు ఒక 50 నిమిషాల టైమివ్వాలి. ఒక పీరియడ్‌కి 50 నిమిషాలు కాబట్టి, మాకు 50 నిమిషాలు మాట్లాడితే తప్ప తృప్తి ఉండదు.

డా.ఎ.ఎస్.రామకృష్ణ: అలాగైతే నాలుగు రోజులు పడుతుంది.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు: నాలుగు రోజులు ఎందుకు పడుతుందండీ? అయిపోతుంది లెండి. మీరూ, మేమే కదా? ఇంకెవరు మాట్లాడతారు. అయితే అధ్యక్షా, యూనివర్సిటీల్లో ఎడ్యుకేషన్ విషయానికి వస్తే ఆనాడున్న ఎడ్యుకేషన్ వేరు, ఈనాడున్న ఎడ్యుకేషన్ వేరు.

మిస్టర్ ఛైర్మన్: చాలామంది స్పీకర్స్ ఉన్నారు.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు: అయిపోతుంది సార్. క్లోజ్ చేసేస్తాను. మీరు అట్లాగంటే మళ్లా మాకు డిస్టర్బెన్స్ జరిగి ఆగిపోవాల్సి వస్తుంది. కాబట్టి, ఇవేళ యూనివర్సిటీల ప్రైవేటైజేషన్ పేరుతో ప్రైవేటు యూనివర్సిటీలను ఎంకరేజ్ చేస్తున్నారు. దానివల్ల అంబేద్కర్ గారు ఆశించిన విధానం

అంటే ఎంప్లాయ్‌మెంట్‌లో గానీ, అడ్మిషన్లలో గానీ వాళ్లు రిజర్వేషన్లను ఆచరిస్తారా, లేదా అన్నది ఒక ప్రశ్న.

ఇంకో దారుణముంది. యూనివర్సిటీల ప్రైవేటీకరణ జరిగితే అంబేద్కర్ గారి ఆశయాలు కుంటుపడతాయి. ఖచ్చితంగా రిజర్వేషన్లు అమలు జరగకపోతే పేదవాడికి అన్యాయం జరుగుతుంది. అలాగే, ప్రతి ఏటా యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్స్ అని వస్తాయి. అవి ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల, మౌలిక సదుపాయాలు సకాలంలో కల్పించలేకపోవడంతో గవర్నమెంట్‌కు సంబంధించిన యూనివర్సిటీలన్నీ ఇవేళ దెబ్బతిని, చివరికి యూనివర్సిటీల్లోని పోస్టులు ఖాళీ అయిపోయి, వాటిని భర్తీ చేయక యూనివర్సిటీలు కునారిల్లుతున్నాయి. ఒకనాడు మేం చదువుకున్నప్పటి ఆంధ్రా యూనివర్సిటీకి, ఈనాడున్న ఆంధ్రా యూనివర్సిటీకి చాలా వ్యత్యాసముంది. దానికి కారణం ఇవన్నీ కూడా.

మిస్టర్ ఛైర్మన్: కంప్లీట్ చేయండి.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు: అయిపోతోంది అధ్యక్షా. ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయానికి వస్తే, ఆనాడు ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి పుణ్యమా అని ఇచ్చిన ఈ ఫీజు రీఇంబర్స్‌మెంట్ ఇవేళ ఎవరైనా కావొచ్చు, ప్రభుత్వం బకాయిలు ఎక్కువగా పెట్టడం వల్ల విద్యార్థుల మీద ఆ కాలేజీ యాజమాన్యం ఒత్తిడి చేస్తోంది. అది ప్రభుత్వం పట్టించుకోవాలి. ప్రభుత్వం ఫీజు రీఇంబర్స్‌మెంట్ ఇస్తున్నప్పుడు, సకాలంలో ఫీజులు అందజేయనప్పుడు యాజమాన్యం విద్యార్థుల మీద ఒత్తిడి తెచ్చి, విద్యార్థులకి హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా ఎగ్జామ్స్ రాయనివ్వమని చెబుతుంటే ఎగ్జామినేషన్‌కు వెళ్లేముందు వాళ్లు ఎంత ఒత్తిడికి లోనౌతారో మనం అర్థం చేసుకోవాలి.

అలాగే, రూసా (రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్) పథకాన్ని తీసుకువచ్చారు. ఇవి సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్. దీని క్రింద గవర్నమెంట్ కాలేజీలకే తప్ప, ఎయిడెడ్ కాలేజీలకు ఎట్టిపరిస్థితుల్లో పైసా కూడా ఇవ్వడం లేదు. ఎయిడెడ్ కాలేజీలు అంతరించిపోవడానికి ఇదొక మూల కారణమౌతోంది. అలాగే, విద్య ప్రైవేటుపరం ఎప్పుడైతే అయ్యిందో, ఇక్కడ కాలేజీకి కాలేజీకి మధ్య పోటీతత్వం పెరుగుతోంది. ఎక్కువ ర్యాంకులు వచ్చాయా, లేదా? 1000 మార్కులకు 1000 మార్కులు వచ్చాయా, లేదా? అన్న విధానంతో ప్రైవేటు కాలేజీల మధ్య పోటీతత్వం పెరిగి విద్యార్థుల మీద ఒత్తిడి తీసుకురావడం వల్ల మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి వస్తోంది. రిజల్ట్సు వచ్చిన వెంటనే అట్టహాసంగా ప్రైవేటు కాలేజీలన్నీ మా కాలేజీలో ర్యాంకుల పంట.. 1, 2, 3, 5, 10 ర్యాంకులు మావే అంటున్నారు. ఇంకొక కాలేజీ వాళ్లు కూడా 1, 2, 3 అంటున్నారు. 2వ ర్యాంకు వచ్చిన వ్యక్తి మా కాలేజీ స్టూడెంట్ అని ఒకళ్లంటే, ఇంకొక కాలేజీ వాళ్లు ఆ స్టూడెంట్ మా కాలేజీలో కూడా ట్రైనింగ్ అయ్యాడంటున్నారు. ఈ విధంగా పోటీలు పడిపోయి విద్యార్థుల్ని వాడుకుంటూ, వాళ్ల మీద మానసిక ఒత్తిడి తీసుకువస్తూ ఇబ్బందులుపెట్టే పరిస్థితులు కనపడుతున్నాయి. ఎందుకంటే, ఇలా ర్యాంకులు వచ్చాయని చెప్పుకుంటే ఖచ్చితంగా ఆ ప్రైవేటు కాలేజీకి క్రేజ్ పెరుగుతుంది, అడ్మిషన్లు కూడా పెరుగుతాయి. ఆ అడ్మిషన్ల ద్వారా వాళ్లు ఫీజులు ఎంత పెంచుకున్నాసరే అడిగేవాళ్లు లేరు. ఫీజుకి ఇంకో పేరు పెడతారు. ఆ విధంగా పెట్టి పేద ప్రజలను కూడా దోచుకునే పరిస్థితి ఉంది.

అధ్యక్షా, అదేవిధంగా చూస్తే ప్రైవేటు కాలేజీల వాళ్లు ఫీజుల విషయంలో దోచుకుంటారే తప్ప, అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించరు. ప్లే గ్రౌండ్స్ గానీ, టాయ్‌లెట్లు గానీ ఉండవు. డ్రింకింగ్ వాటర్‌కు సరైన వసతులుండవు. ఈవిధంగా ప్రైవేటు కాలేజీలు నడుస్తున్నాయి. అదేవిధంగా యూనివర్సిటీల్లో వైస్ ఛాన్సలర్ల విషయానికి వచ్చేసరికి గతంలో పనిచేసిన వైస్ ఛాన్సలర్లకు, ఇప్పుడున్న వారికి చాలా తేడా ఉంది. ఇవాళ వైస్ ఛాన్సలర్లు రాజకీయ నాయకుల యొక్క అండదండలతో పైకొస్తున్నారే తప్ప, ఒక మంచి వైస్ ఛాన్సలర్ వచ్చి ఆ యూనివర్సిటీ ద్వారా దానికి సంబంధించిన ఎఫిలియేటెడ్ కాలేజీల్లో మంచి మంచి కాంబినేషన్లతో ఉద్యోగాలు వచ్చేలా కోర్సులు పెట్టి, ఆ కోర్సుల ద్వారా విద్యార్థులకు ఆశ కల్పించి, వాళ్లలో ధైర్యం నింపే పరిస్థితి ఏ యూనివర్సిటీల్లో ఏ వైస్ ఛాన్సలర్లు చేస్తున్నారనేది కూడా అగమ్యగోచరంగా ఉంది.

మిస్టర్ ఛైర్మన్ః కంప్లీట్ చేయండి.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావుః అయిపోయింది అధ్యక్షా. రెండు నిమిషాల్లో ముగిస్తాను. ఈ విధంగా ఉన్నత విద్య విషయంలో ఎయిడెడ్ కాలేజీలు మూతపడుతున్నాయి. క్వాలిటీ దెబ్బతింటోంది. ముఖ్యంగా విద్యార్థుల్లో క్రమశిక్షణ ఉండటం లేదు. ఆ కాలేజీల్లో స్ట్రెంగ్త్ పెరగాలని ప్రైవేటు కాలేజీల వాళ్లు ఆలోచిస్తున్నారే తప్ప, వాడు డిసిప్లెయిన్‌తో ఉన్నాడా, లేడా అనే విషయాన్ని మాత్రం పట్టించుకోవడం లేదు. ఇవాళ ఆ స్టూండెంట్స్ అమ్మాయిలను ఏడిపిస్తున్నారు. ఎన్నో చట్టాలను చేస్తున్నారు. నిర్భయ చట్టాలను చేస్తున్నారు. కానీ, ర్యాగింగ్‌లు మానడం లేదు, అవి మెజారిటీ ప్రైవేటు కళాశాలల్లోనే జరుగుతున్నాయి. పిల్లలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తోంది.

అధ్యక్షా, ఈ రోజున విద్య ఎలా తయారయ్యిందంటే – చదివిన చదువుకు, అతను ఏ ఉద్యోగానికైతే అప్లై చేయాలనుకున్నాడో దానికి అసలు సంబంధమే ఉండటం లేదు. ఇంజనీరింగ్ పాసైన ఒక స్టూడెంట్ ఒక హోటల్లో రిసెప్షనిస్టుగా జాయిన్ కావాల్సిన పరిస్థితి వచ్చింది. మన రాష్ట్రంలో ఈ విధంగా విద్యను నేర్చుకున్న స్టూడెంట్స్ పరిస్థితి దిగజారుతోందన్న విషయాన్ని కూడా మనం ఆలోచించుకోవాలి. అలాగే, పూర్వం విద్యార్థులకు లెక్చరర్లు సబ్జెక్టు చెప్పినప్పుడు డెప్త్‌లోకి వెళ్లేవారు. ఈనాడు ఆ విధానం కనపడటం లేదు. ర్యాంకుల పంట కోసం ప్రైవేటు కాలేజీల్లో ఎగ్జామినేషన్ పాయింట్ ఆఫ్ వ్యూలోనే వాళ్లకు సిలబస్ చెప్పి, ఎక్కువ మార్కులు రావాలనే ఆలోచన చేస్తున్నారే తప్ప, వాళ్లకి లోకజ్ఞానం కావాలి, సబ్జెక్టులో డెప్త్ ఉండాలి, వాళ్లకి మంచి ఇంటెలిజన్స్ డెవలప్ అవ్వాలనే ఆలోచనతో మాత్రం ఈ ప్రైవేటు కాలేజీలు ఎట్టి పరిస్థితుల్లో నడవడం లేదు.

మ.1.20

అధ్యక్షా, పూర్వం విద్యార్థులకి బోధించేటప్పుడు అధ్యాపకులు లోతుగా వెళ్లేవారు. ఈ రోజు ఆ విధానం కనపడటం లేదు. ర్యాంకుల పంట కోసం ప్రైవేట్ కాలేజీల్లో ఎగ్జామినేషన్ పాయింట్ ఆఫ్ వ్యూలో చెప్పి ఎక్కువ మార్కులు ఆశిస్తున్నారు. వారికి లోకజ్ఞానం కావాలి, సబ్జెక్ట్‌లో డెప్త్ ఉండాలి, మంచి ఇంటలిజెన్స్ డెవలప్ అవ్వాలనే ఆలోచనతో మాత్రం ఈ ప్రైవేట్ కళాశాలలు నడపటం లేదు. అలాగే గతంలో బి.టెక్ చదువుతున్నా, యూనివర్సిటీలో పి.జి. చదువుతున్నా ఎవరికీ కూడా ట్యూషన్ చెప్పే విధానం ఉండేది కాదు. క్లాస్ తీసుకుంటే లెక్చరర్స్ ఔట్‌లైన్ చెప్పి, ఆ సబ్జెక్టుగురించి వివరించి, దానికి సంబంధించినటువంటి పుస్తకాలు లైబ్రరీకి వెళ్లి తెలుసుకోమని, మీ అంతట మీరు ఆత్మవిశ్వాసంతో డెవలప్ అవండనీ చెబుతుండేవారు. ఈ రోజున అ పరిస్థితి లేదు. ఒక దురదృ

ష్టమైన విషయం ఏమిటంటే కొన్ని చోట్ల మేము చూశాం. "బి.టెక్ విద్యార్థులకు ట్యూషన్ చెప్పబడును, ఈ క్రింది సబ్జెక్టుల్లో," అంటే అంత దారుణంగా తయారైపోయింది. కాబట్టి, విద్యావిధానంలో మార్పు రావాలి. అలాగే ఇతర దేశాల్లో విద్యా విధానం కూడా మనం చూడాలి. యు.ఎస్.ఎ.లో అయితే 3, 4 తరగతి పిల్లలకు కూడా సిలబస్ ఇంతని చెప్పరు. వారికి మొదటి నుంచి కూడా intelligent quotient develop అయ్యేటట్టుగా పాఠాలు చెబుతుంటారు. వారి విద్యావిధానంలో ఆత్మవిశ్వాసం వస్తుంది. వారికి స్టేట్ వైడ్ ఎగ్జామ్ పెడితే వారు సిలబస్ ప్రిపేర్ అవ్వాలి, రాత్రంతా చదవాలనే భావం లేకుండా, శుభ్రంగా భోజనం చేసి పండుకుని, ఉదయాన్నే అల్పహారం తీసుకుని వెళ్లి సాయంత్రానికి పరీక్ష రాసి వస్తూంటే, ఆ పరీక్షలో ఫస్ట్ వచ్చిన వారిలో కొంతమందిని ఎంపికచేసి వారికి గిఫ్టెడ్ చైల్డ్ అనే పత్రం ఇస్తారు. ఆ ఆలోచన మనలో కూడా రావాలి. విద్యా నాణ్యత విషయంలో పెను మార్పులు తీసుకురాకపోతే, ఖచ్చితంగా ఈ ఉన్నత విద్య అనేది నాశనం అవుతుంది. దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వ లోపభూయిష్ట విధానాలే. కాబట్టి, మార్పులు తీసుకురాకపోతే ఖచ్చితంగా విద్యా విధానం నశిస్తుందని తెలియపరుస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, అత్యంత ప్రాముఖ్యత కలిగినటువంటి ఈ అంశం మీద మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినటువంటి మీకు ముందుగా నా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ సబ్జెక్టులోకి వెళ్లే ముందు నేనొక విషయాన్ని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

చైర్మన్: సబ్జెక్ట్‌కే టైమ్ లేదు.

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, సబ్జెక్ట్‌కు సంబంధించింది. హయ్యర్ ఎడ్యుకేషన్‌కి సంబంధించినటువంటి అంశంమీద, ఇంటర్మీడియట్ బోర్డుకు సంబంధించినటువంటి సబ్జెక్ట్‌మీద, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైకోర్టులో ఇచ్చినటువంటి జడ్జిమెంట్‌కి భిన్నంగా మనవిచేసుకున్నటువంటి నేపథ్యంలో, సుప్రీంకోర్టులో జనాభా దామాషా ప్రకారంగా తెలంగాణాలో ఉన్నటువంటి ఆస్తులన్నింటినీ పంచవలసిన అవసరం ఉన్నదని, ఒక అత్యంత ప్రాముఖ్యత కలిగినటువంటి జడ్జిమెంట్ వారం, పది రోజుల క్రితం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అయితే దీనికి సంబంధించి ఫాలో అప్ యాక్షన్ చేయకపోతే, గతంలో జరిగినటువంటి పొరపాట్లు మళ్లీ మనం కొనసాగించినట్లయితే, ఈ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్యగానీ, ప్రాథమిక విద్యగానీ, విద్య అనేటువంటి దానిని డెవలప్ చేసుకోడానికి వచ్చినటువంటి ఒక మహత్తరమైన అవకాశాన్ని కోల్పోతామని చెప్పి మనవిచేస్తున్నాను. అధ్యక్షా, ఒక లెక్క ప్రకారంగా సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి జడ్జిమెంట్‌లో భాగంగా చూసినట్లయితే మనకి తెలంగాణలో 152 ఇనిస్టిట్యూట్‌లలో, ఆంధ్రప్రదేశ్‌కి అటు బిల్డింగ్ రూపంలోగానీ, స్థలాల రూపంలోగానీ, డిపాజిట్స్ రూపంలోగానీ జనాభా ప్రకారం 52 శాతం మనకి వాటా రావలసి ఉన్నది. ఈ వాటాని క్లీన్ చేయడంలో ఏఏ బిల్డింగ్‌లు, ఏఏ స్థలాలు, ఏఏ డిపాజిట్‌లమీద ఎంత ఉండాలనేటువంటి దానిమీద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కసరత్తు చేసిందా, చేస్తున్నదా, ఏ స్టేజిలో ఉన్నదనేది ఎడ్యుకేషన్‌కి సంబంధించినటువంటి అంశం. ఒక లెక్క ప్రకారంగా తక్కువలో తక్కువ 30 వేల కోట్ల రూపాయలు ఎకానమిక్స్ టైం వారు ఒక ఎస్టిమేట్ వేసి కనీసం తక్కువలో తక్కువగా లెక్క వేసుకున్నా 30 వేల కోట్ల రూపాయలవరకు ఈ పంపకాల్లో రావలసినటువంటి అవసరం వుందని ఒక అంచనా వేయడం జరిగింది. ఏమైనా గ్రాస్ రూట్‌లో అక్కడ వాటి ఆస్తులు ఏమిటనే దానిమీద, మన క్లెయిమ్ పెట్టేటటువంటి దానిమీద, ఆంధ్రప్రదేశ్

ప్రభుత్వం ఈ విషయాలలో నిష్ణాతులైనటువంటి వారిని సంప్రదించి అవసరమైతే ఒక టాస్క్‌ఫోర్స్ వంటి వాటిని ఏర్పాటుచేసి దీనిని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి విద్యా విధానానికి ముఖ్యంగా ఉన్నత విద్యా విధానానికి భేదం లేనటువంటి పరిస్థితి రాకుండా హక్కు కల్పించటానికి ఒక మంచి అవకాశం ఉన్నది. ప్రభుత్వం దీనిని చేజార్చుకోకూడదని నేను మనవిచేస్తున్నాను.

ఇక రెండవ విషయానికి వస్తే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, 13 జిల్లాల రాష్ట్రంలో మనకి ఉన్నత విద్యా కేంద్రాలుగా డిగ్రీ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు పక్కకుపెట్టి యూనివర్సిటీలుగానీ, ఐఐటీస్‌గానీ, ట్రిపుల్ ఐటిలుగానీ మనం లెక్కవేసుకుంటే 30 ఉన్నాయి. ఈ 30 లో 10 యూనివర్సిటీలు, ఐఐటీలు, లేకపోతే డీమ్డ్ యూనివర్సిటీలు, జనరల్ సబ్జెక్ట్స్ అన్నిటికీ కేంద్రాలు ఉన్నాయి. 8 టెక్నలాజికల్ ప్రత్యేకత కలిగి ఉన్నాయి. కొన్ని ప్రత్యేకించి సంస్కృతానికి సంబంధించి, ద్రావిడ బాషలకు సంబంధించి కుప్పంలో, హార్టికల్చర్‌కి సంబంధించి ఇంకోచోట, అగ్రికల్చర్‌కి సంబంధించి కొన్ని డివైడై ఉన్నాయి. ఈ 30ని బలపరచడానికి దీనిలో ఉన్నటువంటి సిలబస్ ఏమిటి, ఫ్యాకల్టీ ఏమిటి, విద్యార్థి ఏమిటి, వారికి ఉండేటువంటి భవిష్యత్తు ప్రణాళిక ఏమిటి అనే దానిమీద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏదైనా ప్రత్యేకించినటువంటి ఒక రోడ్డు మ్యాప్ ఇచ్చిందా? రోడ్డు మ్యాప్ ఏమీ లేకుండా మనం ఎలా దీనిని ముందుకు తీసుకుపోగలుగుతామనేది ముఖ్యంగా ఆలోచించవలసిన అంశం.

ఈరోజే నేను పేపర్‌లో చూశాను. రాజమండ్రి నన్నయ యూనివర్సిటివారు అమెరికా యూనివర్సిటీతోటి స్టూడెంట్స్‌కి, అలాగే వాటి ప్రాజెక్ట్స్‌కి, ఫ్యాకల్టీకి సంబంధించి ఒక అగ్రిమెంట్‌కి వచ్చారు. అలాగే మిగిలినటువంటి యూనివర్సీటీస్‌లో కూడా ఇదేరకమైనటువంటి వైఖరిని తీసుకునేదానికి ప్రభుత్వం వైపు నుంచి యాక్టివ్‌గా కార్యక్రమాలు తీసుకోవాలి. ఇచ్చినటువంటి నోట్స్‌లో ఉపయోగపడేదేమీ లేదు. దీనికంటే ఎక్కువ సమాచారం మనకు ఇచ్చినటువంటి ఇతర వాటితోటి మనం సేకరించుకోవచ్చు. హయ్యర్ ఎడ్యుకేషన్‌కి సంబంధించినటువంటి అంశాల్లో ప్రభుత్వం యొక్క ఆలోచనలు ఇవి, ఈవిధంగా ముందుకు పోదలుచుకున్నాము, ఏ రకంగా ప్రొవిజన్స్ పెట్టదలచుకున్నామనేటువంటి కాంక్రీట్ ప్రతిపాదనలుగానీ, లేదా మీ సూచనలు ఏమిటి, మేము ఏవిధంగా చేయదలచుకున్నామనేటువంటి దాని మీదగానీ, లేదా ఒక రకంగా చెప్పాలంటే ప్రభుత్వం ఆ నోట్ ఏదైతే ఇచ్చారో, ఆ నోట్ ఇచ్చిన బ్యాగ్‌గ్రౌండ్‌లోనే ప్రభుత్వం క్యాజువల్‌గా నాన్–సీరియస్‌గా, చల్‌తీ కా నామ్ గాడీ అంటారే, దానంతట అది పోతూ ఉంటుంది, దానిమీద మేము స్వారీ చేస్తాం అన్నట్లుగా ఇందులో ఉంటే దీనికి అన్యాయం చేసిన వాళ్లమవుతాం. కాబట్టి, నేను ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచినటువంటి అంశం ఏమిటంటే మనకు ఉన్నటువంటి 30 యూనివర్సిటీలేగాక ఈ 2014 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలో మనకు ఇచ్చినటువంటి ఉర్దూ యూనివర్సిటీని కర్నూలులో పెట్టారు.

మ.1.30

ఇంకా అనేక యూనివర్శిటీలు, హెల్త్ యూనివర్శిటీ, ఐ.ఐ.ఎమ్ వంటివి వస్తున్నాయి. వీటికి సంబంధించి ఒక ప్రణాళికాబద్ధమైనటువంటి యాక్షన్ ప్లాన్‌తో తీసుకోవడం, దానికి అందరినీ కాన్ఫరెన్స్‌లో తీసుకుని ఛాలెంజ్ పెట్టుకొని, వాటికి ఏమైనా ప్రైవేటు యూనివర్శిటి, ఫారిన్ యూనివర్శిటి, రీసర్చ్ లేబరెటరీ, ఇండస్ట్రీని అగ్రికల్చర్ యూనివర్శిటీలతో లింకప్ చేసేటువంటి ప్రణాళిక ఏమైనా ఉందా, ఉంటే దానిని ఎలా చేస్తున్నారు? అగ్రికల్చర్‌కు సంబంధించిగాని,

మాన్యుఫ్యాక్చరింగ్‌కు సంబంధించిగాని లేదా సర్వీసులకు సంబంధించిగాని, వీటన్నింటిలో హయ్యర్ ఎడ్యుకేషన్ యూనివర్శిటీల దగ్గర, ఐ.ఐ.ఎమ్ దగ్గర ట్రిపుల్ ఐ.టి. దగ్గర క్రీమ్ ఆఫ్ సొసైటీలో ఉండేటువంటి ఇంటలెక్చ్యువల్ శక్తి ఏదైతే ఉన్నదో, దానికి మన శక్తిని జోడించినట్లయితే, మనం ఎవరికంటే వెనుకబడి ఉండాల్సిన అవసరం ఉండదు. మనం తప్పనిసరిగా 2020కి, 2050కి టార్గెట్స్ పెట్టుకున్నట్లయితే, ఆ టార్గెట్స్‌లో మీరు పెట్టుకోవల్సిన మొట్టమొదటి అజెండా విద్య, ఉన్నతవిద్య. విద్యకు సంబంధించినటువంటి వివిధరకాలైనటువంటివి టార్గెట్స్‌లో పెట్టుకోకుండా, వీటిలో వెనుకబడి ఉండి, మిగతా విషయాలలో ముందుంటామంటే అది ఆచరణ సాధ్యమైనటువంటి విషయంకాదు. మనం భ్రమలలో ఉన్నట్లుగా నేను అభిప్రాయపడుతున్నాను.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అగ్రికల్చర్ మీద 64, 65 శాతం మంది భూమిమీద ఆధారపడి వున్నాము. ఈ భూమియొక్క యుటిలైజేషన్‌కు సంబంధించిన అంశాలకు అగ్రికల్చర్ యూనివర్శిటీకి లేదా ఇంటర్నేషనల్ క్రాప్‌కు సంబంధించినటువంటి వాటికి ఏదైనా లింక్‌పెట్టి ఆయా భూ పరీక్షలు చేస్తున్నారా, సర్టిఫికేట్స్ ఇస్తున్నారా? అక్కడ ఏఏ పంటలు పండించాలి, పంటల మార్పిడి ఏమిటి, ఏ వంగడాలు వేయాలి, ప్రకృతి సహకరించే వ్యవసాయం చేయాలా, మరేదైనా చేయాలా, నీటి పారుదల ఏమిటి, వీటన్నిటిమీద స్టడీ చేసి, దానిని డెవలప్‌చేసే విధంగా, ఎడ్యుకేషన్‌కి ప్రొడక్షన్‌కి, ప్రొడక్టివిటీకి మనకువున్నటువంటి వనరులను లింకప్ చేసేటువంటి విధానం పెట్టకపోతే మనం నష్టపోతాము.

అధ్యక్షా, పదవతరగతి చదివినా, డిగ్రీ చదివినా, పి.హెచ్.డి చేసినా ఇంకేదైనా చదివినా ప్రభుత్వ ఉద్యోగం కల్పించడానికి కొన్ని లిమిటేషన్స్ ఉన్నాయి. ప్రభుత్వం అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలంటే సాధ్యంకాదు. చదువుకున్న ప్రతి వ్యక్తి తన కాళ్ల మీద తను నిలబడి తన జీవితాన్ని, తన కుటుంబాన్ని పోషించుకోగల శక్తి సామర్థ్యాలను ఇచ్చేటువంటి విద్య ఉండాలి. దానికి తగినటువంటి కరికులం, ప్రాక్టికల్స్, ఆచరణ ఉండాలి. అతను ఒక కాన్ఫిడెన్స్‌తో బయటకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలి. ఆరకంగా మన విద్య ఉండాలి. ఈ విషయాలన్నీ మన ఉన్నతవిద్యలో లేకపోవడం చాలా బాధాకరమైనది. నైరోబీలో జరిగిన దేశాల సమావేశంలో మన ప్రభుత్వం విద్యను సర్వీసెస్‌లోకి తీసుకొచ్చి, ఇంటర్నేషనల్ ట్రేడ్‌లోకి ఈ విద్యను టై అప్ చేయడం అనేది అత్యంత దురదృష్టకరమైన విషయం. అంతర్జాతీయ ద్రవ్య ఒత్తిడిలకు, మార్కెటింగ్‌కు విద్యను ఒక బేస్ చేసి క్రిందకు తీసుకురావడం అత్యంత ప్రమాదకరమైన అంశం. విద్యను భారతదేశం యొక్క అవసరాలు, భారతదేశం యొక్క కల్చర్, భారతదేశం ప్రజలు వారియొక్క అవసరాలకు సంబంధించిన వైపుగా కాకుండా, మల్టీనేషనల్ కార్పోరేషన్స్, ఇతరదేశాల వారికి అవసరమైనటువంటి మేధావులను, వారికి అవసరమైనటువంటి కోర్సులను తయారుచేసి, అక్కడకు తీసుకుపోయి మనతో బండ చాకిరి చేయించుకునేందుకు అంతర్జాతీయ ఫైనాన్స్ క్యాపిటల్ చేస్తున్నటువంటి దాంట్లో భారతదేశం కూడా ఇరుక్కుని, ఎడ్యుకేషన్‌ను కూడా సర్వీస్ సెక్టార్‌లోకి తీసుకొచ్చేసి, అంతర్జాతీయ ఒప్పందాలలో భాగం చేయడమనేది ఒక కుట్రలో భాగమైపోతుందన్నట్లుగా, మన దేశంలో ఉండేటువంటి విద్య కూడా ఈరకంగా తీవ్రమైనటువంటి నష్టానికి గురికాబోతుందని ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అధ్యక్షా, నేను మీకు మనవి చేసేదేమిటంటే, కేంద్రప్రభుత్వం ఈ ఏడాది ఉన్నత విద్యకు సంబంధించి పదిహేడు శాతం తక్కువ బడ్జెట్‌లో కేటాయించింది. దీని ఫలితంగా సెంట్రల్ యూనివర్శిటీలలోగాని, మన యూనివర్శిటీలలోగాని ఉన్నత విద్యలో చదువుకునేటువంటి వారికి,

స్కాలర్‌షిప్స్, ఫాకల్టీస్ జీతాలు పెంచే ప్రతిపాదనలు ఆగిపోయినవి. రీసెర్చ్ స్కాలర్స్ ఎవరైతే ఉంటారో వారికి ఇచ్చేటువంటి నెలసరి వేతనం ఆగిపోయింది. కేంద్రప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో, డబ్ల్యు.టి.ఓ.లో జరిగినటువంటి ఒప్పందంలో భాగంగా, ఈ రకంగా ఉన్నతవిద్యకు తీవ్రమైన నష్టం జరుగుతున్నది. కొత్తగా ఏర్పడినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రాక్టికల్‌గా, సంపద సృష్టించటానికి, వారి కాళ్లమీద వారు నిలబడే విధంగా గ్రోత్ ఇంజన్‌కు, ఒక మెయిన్ సోర్స్‌కింద ఒక క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ ఆలోచించి ఉన్నత విద్యకు పెట్టాల్సినటువంటి అవసరం ఉంది.

అధ్యక్షా, గత పది సంవత్సరాలుగా ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్ నియామకాలు జరగలేదు. వెయ్యిమందికో, పదకొండలమందికో నియామకాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. కానీ, ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్‌ని చాలా ఎఫర్ట్ చేసి ఎక్కడెక్కడ టాలెంట్ ఉన్నదో, జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో పూలప్ చేసి, వారిని తీసుకొచ్చే ఒక కార్యాచరణను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలి. మనకి కేంద్రం నుంచి ఇన్‌స్టిట్యూషన్స్ వస్తున్నాయి. మన దగ్గర ఇప్పటికే 30 యూనివర్శిటీలు ఉన్నాయి, డీమ్డ్ యూనివర్శిటీలు కూడా ఉన్నాయి.

అధ్యక్షా, నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఈ అంతర్జాతీయ యూనివర్శిటీలతో లింకప్ చేయడం, ప్రైవేటుపరం చేయడంవలన, ప్రైవేటు యూనివర్శిటీల బిల్లులు పెట్టడంతో మన యూనివర్శిటీలు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. డీమ్డ్ యూనివర్శిటీలు, ప్రఖ్యాతిగాంచిన యూనివర్శిటీలు, ఆంధ్ర యూనివర్శిటీలుగానీ, మల్టీనేషనల్ కార్పొరేషన్స్, మల్టీనేషనల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ముందు మనం నిలబడడం కష్టం అవుతుంది. కాబట్టి, దీనిగురించి ఆచి, తూచి ఆలోచించి ప్రభుత్వం రెగ్యులేట్ చేసేటువంటి మెకానిజాన్ని ఏర్పాటుచేయాలని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఆఖరుగా ఒక అభిప్రాయాన్ని వ్యక్తపరచదలచుకున్నాను. యూనివర్శిటి అంటే ఏమిటి? అదొక డిగ్రీ కాలేజా, జూనియర్ కాలేజా, ఇంజనీరింగ్ కాలేజా, ఒక ప్రొఫెషనల్ కాలేజా? యూనివర్శిటీ అంటే ఏమిటి? విశ్వ విద్యాలయం అంటున్నాం, ఈ విశ్వం అంటే ఏమిటి, ఈ విశ్వంలో విద్య ఏమిటి, దానిలో ఆలయం ఏమిటి? దేనినైనా ప్రశ్నించగలిగి, ప్రయోగించగలిగి, ప్రపంచంలో ఉన్నటువంటి సైన్సును, ఆలోచనలను తీసుకొచ్చి, మన దేశానికి, మన అవసరాలకు తగినట్టుగా ప్రశ్నించేటువంటి ఒక పెద్ద ప్రయోగశాలలుగా యూనివర్శిటీలను మనం పరిగణించకుండా, దీనిలో యూనివర్శిటీ అనగానే అది ఒక హైస్కూల్ మాదిరిగానో లేదా డిగ్రీ కాలేజ్ మాదిరిగానో ఆలోచించడంవంటి ధోరణిని మనం మార్చుకోవల్సిన అవసరం ఉంది. అట్లా మార్చుకోకపోతే ఆలోచించుకోవలసిన స్వేచ్ఛను ఇవ్వలేము. నీవు ఇదే మాట్లాడాలి, ఇది మాట్లాడితే దేశ వ్యతిరేకత అవుతుంది, దేశ ద్రోహం అవుతుంది, రాజ్య వ్యతిరేకత అవుతుంది, రాజద్రోహం అవుతుందని చెప్పి నియంత్రించేటువంటి విధానం ఉందని నేను మనవిచేస్తున్నాను. నలంద యూనివర్శిటీలో హుయాన్‌సాంగ్ అనే చైనా దేశీయుడు పది, పదిహేను సంవత్సరాలు ఉండి సమర్పించునటువంటి దానికి దాదాపు రెండువేల సంవత్సరాలనాటి చరిత్ర ఉంది. భారతదేశమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి విజ్ఞానాన్ని, ఆలోచనలను సంపుటంగా చేసి, ప్రశ్నించటం కోసం మొట్టమొదటి మేధావి అయినటువంటి సోక్రటీస్, ప్రశ్నించేటువంటి అవకాశంగాని, హక్కుగాని లేని దగ్గర, నిరసనలు వ్యక్తపరచే అవకాశంలేని దగ్గర ఆత్మహత్యకైనా నేను వెనుకాడనని ఒక పెద్ద ఉదాహరణని సరిచేశారు.

ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. కానీ, ఇక్కడ రోహిత్ హత్య జరిగింది. అది ఆత్మహత్యా, హత్యా అనేదానిపై చర్చ జరుగుతోంది. నేను మనవిచేసేదేమంటే, ఈ యూనివర్శిటీలలో విద్య లేనివాడు వింత పశువు అని నేర్పిందీ వాళ్లే, మళ్లీ నువ్వు చదువుకోవడానికి వీలు లేదు, అంట్లు కడుగు లేదా పాయిఖానాలు శుభ్రం చేయి, కాలువలు శుభ్రం చేయమని చెప్పిందీ వాళ్లే. అంబేద్కర్ గారి పుణ్యమో, లేక జ్యోతిరావు పూలే పుణ్యమో, స్వాతంత్ర్య ఆకాంక్ష వల్ల ప్రజలలో వచ్చిన చైతన్యమో వచ్చి మా హక్కు, మా రిజర్వేషన్, మా సీట్లు అని అడగడానికి వచ్చేసరికి ప్రైవేటు యూనివర్శిటీలు వచ్చేశాయి, ఇంకా రిజర్వేషన్లు ఏమిటని ప్రశ్నించే పరిస్థితి వచ్చేసింది. ఉన్నత విద్యకు వచ్చే బడుగు బలహీన వర్గాలు, అణచివేయబడిన వర్గాలను చూసి ఏదో వాళ్లకు రిజర్వేషన్లు ఇచ్చే దాతలుగా ఫోజులు కొడుతున్నారు. కానీ, నేను డిమాండ్ చేస్తున్నాను. గత 2000 సంవత్సరాలుగా అన్నీ అనుభవించిన బ్రాహ్మణవాదానికి, మను వాదానికి, మను స్మృతికి సమాధి కట్టకుండా, వాటిని మార్చివేయకుండా, వాటిని పక్కన పెట్టకుండా అణగారిన వర్గాల వారికి ఇప్పటికైనా వారికి విద్యలో కావలసిన స్థానాన్ని కల్పించకుండా ఈ దేశంలో సమ సమాజాన్ని స్థాపించడం, చైతన్యాన్ని పెంపొందించడం, ఉత్పత్తిని పెంపొందించడం వంటివన్నీ కూడా గాలిలో కట్టే మేడలే అని నేను భావిస్తున్నాను.

నేను ఈ ప్రభుత్వాన్ని కోరేదేమంటే, రిజర్వేషన్స్‌కు, స్వేచ్ఛకు భంగం లేనటువంటి, ఆలోచనలను అరెస్ట్ చేయనటువంటి యూనివర్శిటీ ఎడ్యుకేషన్‌ను, ఫాకల్టీని, సిలబస్‌ను రూపొందించండి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి ఆలోచనలను, సైన్స్‌ను ఒక దగ్గరకు తీసుకువచ్చి, ఒక విస్తృతమైనటువంటి విద్యా కమీషన్‌ను వేయండి. డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి గారి లాంటి వారినో, టీచర్ ఎమ్ఎల్‌సిలను, అనుభవం ఉన్నవారితో ఒక కమీషన్‌ను వేసి నూతమైన డైరెక్షన్ ఇచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్‌కు ఒక రోడ్ మ్యాప్‌ను ఇవ్వాలని మా పార్టీ తరఫున కోరుతూ నాకు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

## 10. పట్టి సీమ ఎత్తిపోతల పథకం పై మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు ప్రకటన :

MR. CHAIRMAN: Now, statement on “Successful Completion of Pattisam Lift Scheme” will be made by Sri Devineni Uma Maheswara Rao, Minister for Water Resources and another Statement will be made by Sri Ravela Kishore Babu, Minister for Social Welfare. Both the Statements are circulated in the House. Mr. Ganta Srinivasa Rao, I will take up the reply tomorrow. Mr. Uma Maheshwara Rao, you tell only outline of the statement.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు: ధన్యవాదాలు అధ్యక్షా. పట్టిసీమ ఎత్తిపోతల పథకం విజయవంతంగా పూర్తి చేయడంపై ఈ రోజు స్టేట్‌మెంట్ ఇచ్చేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. గత సంవత్సరం 2015, మార్చి 29 న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున గోదావరి గట్టున ఈ పట్టిసీమ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయడం జరిగింది. సంవత్సర కాలంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. గోదావరికి రెండు సార్లు వరద ప్రవాహం రావడం వల్ల రెండు విడతలుగా చేసే పనులన్నీ ఆపి మళ్లీ ఆ యంత్రాలన్నింటినీ పైకి తీసుకువచ్చి మళ్లీ పనులు

మొదలుపెట్టడం జరిగింది. రికార్డు స్థాయిలో దేశంలో రెండు ప్రధానమైన నదులు గోదావరి, కృష్ణాల పవిత్ర సంగమం 160 రోజులలో చేసిన చరిత్ర తెలుగుదేశం ప్రభుత్వానిదే. ఆ ఘనత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిదేనని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

కృష్ణా బేసిన్‌లో వరద ప్రవాహం తక్కువగా వస్తున్నదని, రాబోయే రోజులలో కృష్ణా డెల్టాలో త్రాగునీటికి, సాగునీటికి కష్టాలు ఉంటాయని దూరదృష్టితో ఒక పట్టుదలతో ముఖ్యమంత్రిగారు మా జలవనరుల శాఖను పరిగెత్తించి పనులు ప్రారంభం చేసి నిన్న లాంఛనంగా పంపులు ఆన్ చేసి ప్రారంభం చేశారు. వారు ఆ ప్రాజెక్టు దగ్గరకు 9 సార్లు వచ్చారు. పోలవరం ప్రాజెక్టు దగ్గరకు 10, 12 సార్లు వచ్చారు. రాయలసీమ ప్రాంతం తీసుకుంటే హంద్రీనీవా, గాలేరు నగరి, వెలుగొండ ప్రాజెక్టులకు అదే ప్రాధాన్యతను ఇస్తున్నాము. కృష్ణా గోదావరిలలో వృథాగా పోతున్న నీటిని ఈ విధంగా పోలవరం రైట్ కెనాల్ ద్వారా, పట్టిసీమ పంపుల ద్వారా వెనుకబడిన ప్రాంతాలకు నీరిచ్చినట్లయితే బాగుంటుందని ఆలోచించారు. అదే విధంగా ఆ మేరకు సద్వినియోగం అయిన నీటిని శ్రీశైలం దగ్గర నుండి తెలుగు గంగ ద్వారా, హంద్రీనీవా, గాలేరు నగరి ద్వారా మూడు పథకాల ద్వారా ఇచ్చినట్లయితే రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరుతుందని ఆలోచించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఆ కాలంలోనే 1985 ప్రాంతాలలో ఆయన రూపకల్పన చేసిన పథకాలకు మనం కృష్ణా జలాలను ఇచ్చే అవకాశం మనకు దక్కింది. పోలవరం ప్రాజెక్టు 2018 నాటికి పూర్తవుతుంది కాబట్టి ఈ లోపు మనం రాయలసీమను కాపాడుకోవాలని, నాలుగు జిల్లాలలో వర్షాలు తక్కువగా పడుతున్నాయని ఈ పథకాన్ని తీసుకువచ్చాము. రికార్డు స్థాయిలో 160 రోజుల్లో మొదటి పంపును ఆన్ చేసి పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 4.4 టిఎంసిలు, 4.2 టిఎంసిలు పోలవరం రైట్ కెనాల్ ద్వారా దగ్గర దగ్గర 8.8 టిఎంసిల నీటిని ప్రకాశం బ్యారేజికి తీసుకు రావడం ద్వారా సుమారు రూ.2,400 కోట్లు విలువ చేసే పంటను మనం కాపాడుకోగలిగాము. అదే విధంగా పోలవరం రైట్ కెనాల్ ద్వారా రాబోయే రెండు నెలల్లో మే నెలాఖరు కల్లా పూర్తి చేసి ప్రతి రోజు 8,500 క్యూసెక్కుల నీటిని తీసుకువెళ్లగలిగినట్లయితే, వరద రోజులలో 100 టిఎంసిలను కృష్ణా, గుంటూరు, గోదావరి డెల్టా, ప్రకాశంలోని 13 లక్షల ఎకరాల ఆయకట్టు ప్రాంతాలను స్థిరీకరించుకుని బ్రతికించుకోవచ్చు. ఆ నీటిని శ్రీశైలం దగ్గర ఉంచుకుని ఆయా ప్రాజెక్టుల ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేసుకోవచ్చు. రతనాల సీమగా, హార్టీకల్చర్ హబ్‌గా మార్చుకోవచ్చు. ముఖ్యమంత్రిగారి మహాసంకల్పానికి కార్యరూపం తీసుకువచ్చి నిన్ననే పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని విజయవంతంగా పూర్తిచేయడమైంది.

ఈ విషయమై ఈ సభలో ఎప్పుడు చర్చ జరిగినా అందరూ మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. అందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఈ ప్రాజెక్టును ఏ విధంగా పూర్తి చేశామో, అదే విధంగా పోలవరం ప్రాజెక్టుని కూడా 2018 నాటికి పూర్తిచేస్తాము. తోటపల్లి ప్రాజెక్టు ద్వారా శ్రీకాకుళం, విజయనగరాలలోని 1.50 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాము. పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా విశాఖపట్టణానికి జూన్ 2017 నాటికి మంచినీటిని తీసుకువెళతాము. పోలవరం రైట్ కెనాల్ ద్వారా పట్టిసీమకు ఈ సంవత్సరం నుండే 80 టిఎంసిల నీటిని తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తాము. అట్లాగే, వెలిగొండ ఫేజ్ 1 వచ్చే సంవత్సరం నాటికి పూర్తి చేస్తాము. 2017కి ఫేజ్ 2 పూర్తి చేస్తాము. తెలుగు గంగ ద్వారా చిత్తూరు, నెల్లూరులలో 1.50 లక్షల ఎకరాలు మిగిలిపోయాయి. ఆ పథకం కూడా పూర్తవుతుంది. మహానుభావుడు ఎన్టీఆర్ గారు పెట్టింది చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా పూర్తవుతుంది. అలాగే, హంద్రీనీవా ఫేజ్ 1, ఫేజ్ 2, చిత్తూరు, మదనపల్లి, తంబళ్లపల్లి,

పలమనేరు, కుప్పం, హిందూపూర్, అనంతపురం లోని పెనుగొండ, జీడిపల్లి నియోజకవర్గాలన్నింటికీ కూడా నీళ్లు వస్తాయి. కర్నూలులో మెట్ట ప్రాంతమైన డోన్, ప్రత్తికొండ కు హంద్రీనీవా ఫేజ్ 1, ఫేజ్ 2 ద్వారా నీళ్లు వస్తాయి. గాలేరు నగరి ఫేజ్ 1 మనం పూర్తి చేసుకుని కడప జిల్లాలో పులివెందులకు 40 టిఎంసిలు నీళ్లు ఇవ్వాలనే పట్టుదలతో ముఖ్యమంత్రిగారు పనిచేస్తున్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని, వచ్చే మే, జూన్, జులై నాటికి జల సంరక్షణ కార్యక్రమాల క్రింద జరిగే పనుల్లో అందరూ భాగస్వాములు కావాలని గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను. మట్టి తీయడం, చెరువులు తీయడం, sluices లను బాగు చేయడం వంటి పనులు జిల్లా కలెక్టరు స్థాయిలో, సి.ఈ.లు, ఎస్.ఈ. లెవల్‌లో ముగ్గురు అధికారులకు బాధ్యత పెట్టాము. కాబట్టి, గ్రామ స్థాయిలో జన్మభూమి గ్రామ కమిటీ సభ్యులను, నీటి సంఘ సభ్యులను ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి కూడా ఈ జల సంరక్షణా కార్యక్రమంలో భాగస్వాములై ఉండాలని కోరుతున్నాను.

మ. 1.50

ప్రధానమంత్రి గారు దేశమంతా 5 లక్షల నీటికుంటలను త్రవ్వమని చెబుతున్నారు. మన ముఖ్యమంత్రిగారు 8.50 లక్షల నీటికుంటల కోసం త్రవ్వాలని రాష్ట్రంలో అన్ని జిల్లాలకు ఆదేశాలివ్వడం జరిగింది. లక్ష నీటికుంటలు ఇదివరకే మన జిల్లాల్లో పనులు ప్రారంభం చేసి పూర్తయ్యే పరిస్థితిలో ఉన్నాయి. ప్రతి లక్ష నీటికుంటలు పూర్తయినపుడు జిల్లాల్లో జరిగే కార్యక్రమాలకు మీలాంటి పెద్దవారందరినీ కూడా పిలిచి ప్రజలకు జలసంరక్షణ మీద, నీటి ప్రాముఖ్యత మీద, గ్రౌండ్ వాటర్‌ను ఛార్జ్ చేసుకోవడం మీద చైతన్యం తీసుకురావాలని ఈనెల, వచ్చేనెల ముఖ్యమంత్రిగారు 13 జిల్లాల్లో 13 ప్రాజెక్టుల వద్దకు వస్తున్నారు. ఉదయం అంతా కాలువలు, ప్రాజెక్టుల వద్దకు మేము వెళతాము. సాయంత్రం జన్మభూమి కమిటీ సభ్యులను, నీటిసంఘ సభ్యులను, రైతులను కూర్చోబెట్టి మీ జిల్లాలో, మీ మండలంలో, మీగ్రామంలో గ్రౌండ్ వాటర్ ఈ విధంగా ఉన్నదని చెబుతాము. నిన్ననే మీరు కర్నూలు జిల్లాలోని మా ఊరిలో ఎంత వాటర్ ఉందని అడిగారు. నేను ఆ సమాచారం ఇచ్చాను. సి.ఎం. డ్యాష్‌బోర్డులో ఉన్న సమాచారమంతా ఆన్‌లైన్‌లో, మీ స్మార్ట్‌ఫోన్‌లో కూడా వస్తుంది. మొత్తం మ్యాపింగ్ చేసుకుని ప్రతి గ్రామం, ప్రతి మండలం, ప్రతి జిల్లా, ప్రతి నియోజకవర్గానికి సంబంధించి గౌరవసభ్యులందరికీ నేను పంపిస్తాను. తప్పకుండా మీరంతా కూడా భాగస్వాములై ముఖ్యమంత్రిగారి ఒక ఆలోచనా సరళికి, ఒక మహా సంకల్పానికి మీరంతా కూడా ఆయనను అభినందిస్తూ, ఆయనకు మద్ధతును తెలియజేస్తూ, ఈ స్టేట్‌మెంటును ఇచ్చే అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నేను శెలవుతీసుకుంటున్నాను.

(సభలో హర్షధ్వానాలు)

మిస్టర్ ఛైర్మన్ (మంత్రి శ్రీ రావెల కిషోర్‌బాబును ఉద్దేశించి): మీ స్టేట్‌మెంటును కూడా సర్క్యులేట్ చేశాము. ఔట్‌లైన్లను చెప్పండి.

శ్రీ రావెల కిషోర్‌బాబు: అధ్యక్షా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ గారి యొక్క 125వ జయంతోత్సవాల సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు దళిత, గిరిజనుల అభివృద్ధి మరియు

సంక్షేమం కోసం అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. అంతేగాకుండా, వారియొక్క జయంతుత్సవాలను కనీవినీ ఎరుగని రీతిలో భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా చేపట్టనటువంటి రీతిలో పెద్దఎత్తున జరుపుకోవడానికి ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు.

అధ్యక్షా, రాష్ట్రవిభజన జరిగిన తర్వాత మన రాష్ట్రం అనేక కష్టాల్లో కూరుకుపోయిన విషయం మనందరికీ తెలుసు. లోటుబడ్జెట్, రాజధాని నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, ఆర్థిక వనరుల లోటు మొదలైన వాటన్నింటినీ అధిగమించి ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి ఎలాంటి లోటు లేకుండా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులన్నింటినీ కూడా చిత్తశుద్ధితో ఖర్చుచేసి వారి సంక్షేమానికి పాటుపడుతున్నటువంటి ప్రభుత్వం మా ప్రభుత్వమని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా ఒక శుభవార్త ఏమిటంటే, ఏప్రిల్ 14వ తేది నాడు డా.బి.ఆర్.అంబేద్కర్ గారి 125వ జయంతి సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో మా ప్రభుత్వం బలహీన వర్గాలకు 6 లక్షల గృహాలను నిర్మించడం కోసం ప్రారంభోత్సవం చేయడమనేది ఒక చారిత్రాత్మక విషయమని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

(సభలో హర్షధ్వానాలు)

శ్రీ రావెల కిషోర్‌బాబు: అధ్యక్షా, ఇంతవరకూ ఏ రాష్ట్రం కూడా తీసుకోనటువంటి ఒక నిర్ణయాన్ని మన ముఖ్యమంత్రి గారు తీసుకున్నారు. నూతన రాజధాని అమరావతి నడిబొడ్డున 15 ఎకరాల స్థలాన్ని కేటాయించి అక్కడ ప్రపంచంలోనే ఇంతవరకూ ఏ దేశంలో కూడా ఏర్పాటు చేయనటువంటి అంబేద్కర్ గారి 125 అడుగుల నిలువెత్తు విగ్రహాన్ని స్థాపించడానికి తీసుకున్న నిర్ణయం ఏదైతే ఉందో ఇది ఒక చరిత్ర. మేరుపర్వతం లాంటి డా. బి.ఆర్. అంబేద్కర్ గారికి ఎవరెస్ట్ శిఖరం కంటే ఉన్నతమైనటువంటి స్థాయిని మా తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చే ఘనమైన నివాళి, అత్యున్నతమైన గుర్తింపుగా నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. డా. బి.ఆర్. అంబేద్కర్ గారి స్ఫూర్తిని, చైతన్యాన్ని పొందడానికి అమరావతిలోని ఆ 15 ఎకరాల్లో అనేక రకాలైన ఏర్పాట్లను చేస్తున్నాము. ఒక కన్వెన్షన్ సెంటర్, బౌద్ధ విజ్ఞానకేంద్రం, లైబ్రరీ కూడా అక్కడ ఉంటాయి. ప్రపంచంలోనే ఒక మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి మాప్రభుత్వం కృషిచేస్తుందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ప్రపంచంలో ఉన్న బౌద్ధ మతస్థులంతా కూడా అక్కడకు వచ్చి ధ్యానం చేసుకోవడం గానీ, డా.అంబేద్కర్ గారి అభిమానులంతా కూడా వారి జీవితం నుంచి స్ఫూర్తిని, చైతన్యాన్ని తీసుకుని సమసమాజ నిర్మాణ భావజాలానికి కట్టుబడడం కోసం, నూతన సమాజాన్ని నిర్మించడం కోసం అంతా కూడా చైతన్యవంతులుగా అవ్వాలనేది మా ముఖ్యమంత్రి గారి ఉద్దేశ్యమని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, డా.బి.ఆర్.అంబేద్కర్‌గారి జయంతుత్సవాలను ఘనంగా జరిపించడం కోసం గౌరవ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన ఒక కమిటీని కూడా ఏర్పాటుచేయడం జరుగుతోంది. డా.బి.ఆర్. అంబేద్కర్ ఐడియాలజి రన్, స్పోర్ట్స్‌మీట్, ఆయన రచనలను అన్నింటినీ కూడా తెలుగులోకి అనువదించడానికి కూడా ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. డా.బి.ఆర్. అంబేద్కర్ గారి జీవిత చరిత్రలో ముఖ్యఘట్టాలను చిన్నచిన్న డాక్యుమెంట్ల రూపంలో టెలివిజన్ల ద్వారా ప్రసారం చేయడానికి ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. అక్కడ ఒక Buddhist International Conclave ను కూడా ఏర్పాటుచేయడానికి ప్రయత్నిస్తాము. దళిత, గిరిజనులకు వ్యతిరేకంగా జరిగే అట్రాసిటీ కేసులపై కూడా ఒక ప్రత్యేక ఉద్యమాన్ని చేపడతాము. వ్యాసరచన వంటి అనేక పోటీలను కూడా నిర్వహిస్తాము. దళిత, గిరిజనుల అభివృద్ధి మరియు సంక్షేమం విషయంలో గత

ప్రభుత్వాలతో పోల్చుకుంటే, మా ప్రభుత్వం  చేస్తున్నటువంటి కార్యక్రమాలను తమరిద్వారా సభ్యులకు, ప్రజలకు తెలియజేయాలనుకుంటున్నాను.

అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీల కోసం గత ప్రభుత్వం చేసిన కేటాయింపులు లేదా వ్యయం గానీ 2014-15, 2015-16 సంవత్సరాలతో పోల్చి చూసుకుంటే, మా ప్రభుత్వంలో 50 శాతం ఎక్కువగా కేటాయింపులు చేయడం జరిగింది.  గత ప్రభుత్వాలు వ్యయం కూడా 50 నుంచి 60 శాతం చేస్తే, మా ప్రభుత్వం దాదాపు 80 నుంచి 85 శాతం వరకూ ఎస్సీ,ఎస్టీ నిధులను వారికి ఖర్చు చేయడం జరుగుతోంది.  దీనిని బట్టి మాప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తోంది.  ఎందుకంటే, ఈ సంవత్సరం  డా.  బి.ఆర్. అంబేద్కర్ గారి 125 వ  జయంలతోత్సవాల సంవత్సరం కాబట్టి  ఈ సంవత్సరం అన్ని పథకాలకు మంచి ఊపును అందించి పెద్దఎత్తున ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి పాటుపడాలని మా ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం.  గతంలో ఎస్సీ కార్పోరేషన్‌ను నిర్లక్ష్యం చేసిన మాట వాస్తవం.  2015-16 వ సంవత్సరానికి ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి., బ్యాంకు రుణాలు, సబ్సిడీలు అన్నీ కలిపి రూ. 1000 కోట్ల బడ్జెట్‌ను కేటాయించడం అనేది ఒక చరిత్ర.   పెద్దఎత్తున నిరుద్యోగ దళిత యువతీ, యువకులకు స్వయం ఉపాధి అవకాశాన్ని కల్పించడానికి రూ. 1000 కోట్లతో ఒక బృహత్తరమైన కార్యక్రమాన్ని కూడా చేపట్టడం అనేది మా ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి అని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, తేది. 24.03.2016  నాడు గౌరవముఖ్యమంత్రి గారు ఏవిధంగా ఎస్సీ, ఎస్టీల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడాలో, ఏవిధంగా డా.బి.ఆర్. అంబేద్కర్ గారి యొక్క 125 వ జయంతోత్సవాలను ఘనంగా జరుపుకోవాలనే అంశాలపై అన్ని శాఖాధికారులతో ఒక సమావేశాన్ని కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో చర్చకు వచ్చిన అన్ని అభిప్రాయాలను తీసుకుని మేము ముందుకు వెళుతున్నాము. ఈ సందర్భంగా అనేక వినూత్నమైన కార్యక్రమాలను కూడా చేపడుతున్నాము.   ఎస్సీ, ఎస్టీ యువతీ, యువకులకు నాణ్యమైన కార్పోరేట్ స్థాయికంటే మించిన విద్యను అందించడానికి హాస్టళ్లన్నింటినీ కూడా రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చుతున్నాము.   హాస్టళ్లలో ఆహార ప్రమాణాలను పెంచుతున్నాము.   వారికి ఇంక్యుబేటర్ సెంటర్లను కూడా ఏర్పాటుచేస్తున్నాము. కంప్యూటర్ విద్య మరియు  డిజిటల్ విద్యను కూడా వారికి అందించడానికి  మేము అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము. ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో  ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిధులను అనుసంధానం చేసి 2018 వ సంవత్సరం కల్లా అన్ని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో నూటికి నూరు శాతం రహదారులను నిర్మించడం కోసం మేము చేపట్టబోయే కార్యక్రమం మా ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఒక చారిత్రాత్మకమైన నిర్ణయమని, ఒక ఉదాత్తమైన నిర్ణయమని, ఒక విప్లవాత్మకమైన నిర్ణయమని, మేము దానికి కట్టుబడి 2018 వ సంవత్సరానికల్లా  అప్రోచ్ రోడ్లుగానీ, ఇంటర్నల్ రోడ్లు గానీ నిర్మిస్తామని నేను తమరిద్వారా  సభకు తెలియజేస్తున్నాను.

మ. 2.00

విశాఖపట్నంలో గిరిజన మ్యూజియాన్ని ఒకదానిని ఏర్పాటుచేయబోతున్నాము.    ఎన్.టి.ఆర్ సుజల పథకం క్రింద అన్ని కాలనీలకు తాగునీటిని ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎస్.సి, ఎస్‌టిలు ఎవరైతే 50 యూనిట్ల విద్యుత్తు వరకూ ఖర్చుపెడ్తారో  ఆ ఖర్చును ప్రభుత్వమే

భరిస్తుందనేది మొట్టమొదటగా మేము తీసుకున్నటువంటి నిర్ణయం. ఏ ఏజెన్సీలైతే ఎస్.సి, ఎస్.టిలకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇస్తారో వాళ్ళకి రాయితీ ఇవ్వడమనేది కూడా ఒక మంచి విధానమని, మా ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టిల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. గిరిజన ప్రజలకు సంబంధించి గురుకులాలు, మినీ గురుకులాలు, హాస్టల్స్‌వంటి పేర్లతో రకరకాల పాఠశాలలున్నాయి. వాటన్నింటినీకూడా ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చే విధంగా ఒక నూతనమైన విద్యావిధానాన్ని రూపొందించబోతున్నాం. అన్ని విద్యాసంస్థలను కూడా గ్రేడింగ్ చేయబోతున్నాం. ఉపాధ్యాయులకు వారి సామర్థ్యాన్నిబట్టి పదోన్నతులు కల్పించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

వైఫై కనెక్షన్స్, ఇంక్యూబేషన్ సెంటర్స్ ఇస్తున్నాము. డిజిటల్ కంటెంట్ కూడా ఏర్పాటు చేస్తున్నాము. జాతీయ, అంతర్జాతీయస్థాయిలో గిరిజన యువతీ యువకులు రాణించడానికి మొట్టమొదటిసారిగా ఒక స్పోర్ట్స్ స్కూలును నెలకొల్పుతున్నాం. ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్, కూచిపూడి డాన్స్ తదితర రంగాల్లో వారిని ప్రోత్సహించడానికి ప్రత్యేకమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. విదేశాలలో చదువుకోవడానికి ఎస్.సిలు వస్తున్నా, గిరిజన యువతీయువకులు ఎక్కువమంది రావడంలేదు. గత సంవత్సరం 120మందిని విదేశీవిద్యకొరకు అమెరికా వంటి దేశాలకు ఉచితంగానే పంపించాం. ఎస్.సిలు వచ్చినా, ఎస్.టిలు మాత్రం ఇద్దరే వచ్చారు. ఎక్కువమంది ఎందుకు రావడంలేదని మేము పరిశీలిస్తే టోఫెల్, జి.ఆర్.ఇవంటి రకరకాల ఎంట్రన్స్ పరీక్షలలో పాసవ్వకపోవడంవల్ల వాళ్ళకి ఆ శిక్షణనను ఉచితంగానే ఇవ్వాలని నిర్ణయించాము. కటాఫ్ పాయింట్స్‌ను కూడా తగ్గించి అత్యధికంగా గిరిజన యువతీ యువకులు అమెరికా వంటి విదేశాలకు వెళ్ళి ఉన్నత విద్యను చదువుకుని ప్రయోజకులవ్వడానికి ఒక నిర్ణయం తీసుకోవడమనేది సముచితమని ఆ విధంగా చేయడం జరిగింది.

ఆరోగ్యశాఖను కూడా బలోపేతం చేస్తాము. హెల్త్ ఎ.టి.ఎంలను నెలకొల్పడమేగాక, ఇంకా ఎక్కువ అంబులెన్స్‌లను ఏర్పాటు చేస్తాము. అదేవిధంగా ఉచిత వైద్య పరీక్షలు కూడా చేస్తాము. గిరిజనుల ఆదాయం కూడా పెరగాల్సిన అవసరముంది. తలసరి ఆదాయం పెరగడానికి నూతన కార్యక్రమాల్ని చేపట్టడం జరుగుతోంది. ఇప్పుడు కాఫీ పండించడానికి రూ.524కోట్లతో ఒక ప్రాజెక్టును చేపట్టాము. అంతర్జాతీయస్థాయిలో ఆర్గానిక్ కాఫీకి చాలా డిమాండ్ ఉంది. స్వయానా ప్రధానమంత్రిగారు ఇటీవల అంతర్జాతీయస్థాయి సమావేశానికి వచ్చినప్పుడు అరకు కాఫీ రుచిచూసి చాలా బాగుందని ప్రసంసించి అంతర్జాతీయ స్థాయిలో దీనిని ప్రోత్సహించాలని, అరకు కాఫీ మీద ఆధారపడి జీవించే లక్షమంది గిరిజన వ్యవసాయదారుల జీవన ప్రమాణాలు పెంపొందించడానికి అన్ని చర్యలూ తీసుకోమని చెప్పడం జరిగింది.

గిరిజన సహకారసంస్థ సేకరించి అమ్మే 13 వస్తువులకు ఆర్గానిక్ సర్టిఫికేట్ కూడా వచ్చింది. ఆ సర్టిఫికేషన్ రావడంవల్ల ఆ వస్తువులను ఎక్కువ ధరకు అమ్మి, వచ్చిన ఆదాయాన్ని గిరిజనులకు అందించడంద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చడానికి ఉపయోగ పడుతుంది. సంవత్సరం పొడుగునా పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా ఎదిగే దళిత గిరిజనులందరికీ కూడా శిక్షణా కార్యక్రమాలను ఇస్తాము. ఈ విధంగా విద్య, ఉద్యోగం, మౌలిక వసతుల కల్పనలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌గారి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మా ప్రభుత్వం అనేక వినూత్నమైన, విప్లవాత్మకమైన, సంస్కరణాత్మకమైన కార్యక్రమాలు చేపట్టడం

జరుగుతోంది. స్వర్గీయ నందమూరి తారకరామారావుగారి, అంబేద్కర్‌గారి ఆశలు, ఆశయాలన్నింటికీ వాటన్నింటినీ రూపకల్పనచేసి మా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారి కార్యాచరణతో మేము ముందుకెళ్తూ గిరిజనులకు సేవ చేయడంలోనే అంబేద్కర్‌గారికి నిజమైన నివాళి అనే విషయాన్ని గుర్తించి ఈ కార్యక్రమాలన్నీ చేస్తున్నాం. మాట్లాడడానికి సమయమిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.వి.యస్.శర్మ: తెలుగుదేశం ప్రభుత్వం గతంలో జస్టిస్ పున్నయ్య కమిషన్ నియమించారు. ఆ రెకమండేషన్స్‌ను యథాతథంగా అంగీకరించారు. తరువాతి కాలంలో ఆ రెకమండేషన్స్ అన్నీ అటకెక్కాయి. మేము చాలా గోలపెట్టాము. మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం పున్నయ్య కమిటీ రెకమండేషన్స్ ఆధారంగా ఇచ్చిన జీ.ఓల అమలును వెంటనే సమీక్ష చేసే కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను.

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అనే అంశం చాలా ముఖ్యమైన విషయంగా ముందుకొస్తోంది. ఇది జాతీయ స్థాయిలో లేవనెత్తాల్సింది. చాలా విషయాల్లో ముందడుగు వేసే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేటు రంగంలో రిజర్వేషన్స్ అమలుజరిపే విషయంలో కూడా నిర్ణయం ప్రకటించాలని కోరుతున్నాం. ఉదాహరణకు గంగవరం పోర్టువంటి జాయింట్ సెక్టార్ యాజమాన్యం అనేక రాయితీలు పొందుతూ కూడా రిజర్వేషన్స్ అమలుజరపడానికి నిరాకరిస్తోంది. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్స్ అమలుకి ఈ ప్రభుత్వం బోల్డ్‌గా ముందడుగు వేస్తే అది చరిత్రలో నిలిచిపోతుందని నేను భావిస్తున్నాను.

శ్రీ బి.చంగల్‌రాయుడు: అధ్యక్షా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌గారి 125వ జయంతి సందర్భంగా మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. ఇవన్నీ అమలుజరగాలనీ, వారికి మంచి శక్తియుక్తులు ప్రసాదించాలని ఆ సర్వేశ్వరుడ్ని కోరుకుంటున్నాను. ఇందులో ఏది తప్పినా బీదవాళ్ళకిచ్చిన మాట తప్పినవారవుతారు. దానిని నిలబెట్టుకోవాలని నేను కోరుతున్నాను. గతంలో ప్రకటించిన ఎస్.సి, ఎస్.టి హౌసింగ్ కాలనీలన్నీ పెండింగ్‌లో ఉన్నాయి. 21 నెలలుగా ఇవ్వలేదు కాబట్టి వడ్డీతో సహా ప్రస్తుత ధర రూ.2.75 లక్షలతో వాళ్ళ ఇండ్లను పూర్తిచేసి, ఆ కీర్తిని కూడా మీరు తీసుకోవాలి. ఎస్.సి, ఎస్.టిలకు గతంలో మంజూరైనవాటికి బేస్‌మెంట్, రూఫ్ ఇలా ఏ స్థాయిలో ఉన్నా ఇవ్వండి. ఆ ఘనత కూడా మీకే దక్కుతుంది. బేస్‌మెంట్‌వరకూ వేసి ఉంటే పాతరేటు బేస్‌వరకూ తీసేసి మిగతాది కొత్తరేటుకు ఇచ్చి వాళ్ళకు ఇళ్ళు కట్టించండి. వాళ్ళు ఎస్.సి, ఎస్.టిలు అయితేనే ఇవ్వండి. వేరేవాళ్ళకయితే ఒక్కరూపాయి కూడా ఇవ్వకండి సార్.

2012 సంవత్సరం నుంచి 50 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్‌ను ఇస్తున్నాం. 50 యూనిట్లు సరిపోవడంలేదని దాదాపు ఒక్కో జిల్లాలో పదివేలమంది ఇళ్ళకు సర్వీసుల్ని తీసేశారు. ఇది రికార్డెడ్‌గా ఉంది. అవసరమైతే రికార్డు పరిశీలిస్తే ఎన్ని సర్వీసుల్ని డిస్‌కనెక్టు చేశారో ఉంటుంది. ప్రభుత్వం గతంలో ఇచ్చినట్లు 50 యూనిట్లు ఇస్తుంది. సబ్‌ప్లాన్‌కింది మిగతా మూడు యూనిట్ల వరకూ ఇచ్చి మీరు వాళ్ళను ఆదుకోవాలి. లేకపోతే వాళ్ళు చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ విద్యుదీకరణ పథకం కింద వందశాతం ఎలక్ట్రిఫికేషన్‌కు పోల్స్ తీసుకుంటున్నారు. కేంద్రప్రభుత్వం దాదాపు మూడువేల రూపాయలు ఖర్చుపెట్టి సర్వీసు వైరు, బాక్స్‌తో సహా పెడ్తున్నారు. దానికి కూడా వంద యూనిట్లవరకూ మీరు మినహాయింపు ఇచ్చే

విధంగా ప్రయత్నం చేయండి. అంబేద్కర్‌గారి 125వ జయంతి సందర్భంగా ఎస్.సి, ఎస్.టిలకు ఏదైనా కానుక ఇవ్వండి. వాళ్ళ బిడ్డలకు పెళ్ళిళ్ళు చేయడానికి లక్షరూపాయలు ఇవ్వండి. గిరిజనులకు, హరిజనులకు ఈ సందర్భాన్ని పురస్కరించుకుని దీనిని కొనసాగించండి. తెలంగాణ ప్రభుత్వంలో రూ.51,000 ఇస్తున్నారు. లక్షా పదహారు వేలు ఇస్తామని మీరు ప్రకటించండి. దానివల్ల మీకే క్రెడిట్ వస్తుంది. అంబేద్కర్‌గారికి 125 అడుగుల విగ్రహం నెలకొల్పాలనుకోవడం చాలా మంచిది. 200 అడుగులు చేయాలని మేము కోరుకుంటున్నాము.

డా. ఎం.గేయానంద్: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌గారి 125వ జయంతి సందర్భంగా మంత్రిగారు చేసిన ప్రకటన ప్రకారంగా ఇవన్నీ అమలులోకి రావాలని నేను కోరుకుంటున్నాను. అయితే ఒక్క సలహా మాత్రం ఇస్తున్నాను. గ్రామాలలో దళితులకు స్మశానాలు చాలా పెద్ద సమస్యగా ఉంది. స్మశానానికి భూమి దొరకడంలేదు. అక్కడకు వెళ్ళడానికి వాళ్ళకు దారి ఉండడంలేదు. స్మశానానికి చుట్టూ కంచెకూడా లేదు. చాలా పెద్ద ఆత్మగౌరవ సమస్యగా ఉంది. చనిపోయినప్పుడు గౌరవంలేని పరిస్థితి ఉంది. దానికి సంబంధించిన ప్రస్తావన ఏదైనా ఉంటే బాగుండేది. కనీసం దానిని ఒక ముఖ్యమైన అంశంగా మంత్రిగారు తీసుకోవాలని కోరుతున్నాము. జిల్లా స్థాయిలో టాస్క్‌ఫోర్స్‌ను జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసి అన్ని గ్రామాల్లో దళితులకు గౌరవ ప్రదమైన స్మశానం ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మ.2.10

శ్రీ వెంకట సతీష్ కుమార్‌రెడ్డి సింగారెడ్డి: అధ్యక్షా, ఇంతకు ముందు సభ్యులు శ్రీ బి. చంగల్‌రాయుడు గారు చెప్పిన దానికి కన్‌క్లూజన్ చెబుతాను. ఇప్పటికీ దాదాపు 50 యూనిట్ల వరకు ప్రతి దళిత కుటుంబానికి విద్యుత్ బిల్లును ఉచితంగా ఇస్తుంది. ఆ స్లాబ్‌ను 70 నుంచి 100 యూనిట్లకు పెంచవలసిన అవసరం ఉంది. ఆ 50 యూనిట్లు దాటిన తరువాత, ఫస్ట్ యూనిట్ నుంచి కట్టవలసి వస్తుంది. కాబట్టి, ఆ 50 యూనిట్లు ఎంతవరకు పెట్టారో దానిని ఫ్రీ చేసి, పైన కన్స్యూమ్ చేసుకునేటువంటి ఎలక్ట్రిసిటీ వరకు బిల్లు చెల్లిస్తే చాలా బాగుంటుంది, సమంజసంగా ఉంటుందని మీ ద్వారా మంత్రిగారికి సూచిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సభ్యులు చెప్పినవి చాలా ముఖ్యమైన విషయాలు. ఆ నిర్ణయాలు, సూచనలు వారి అడ్వైజ్‌కి కొంత ప్రాధాన్యత ఇచ్చి, డా.బి.ఆర్. అంబేద్కర్ గారి 125వ జయంతిని బాగా జరిపించండి.

శ్రీ రావెల కిషోర్ బాబు: అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు విద్యుత్ 50 యూనిట్ల వరకు ఉచితంగా ఇవ్వబడుతుంది. ఆ తరువాత నుంచి వారు కట్టుకోవాలి. ఇంతకు ముందు వరకు 51 యూనిట్లు కాలితే అన్నింటికి ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఇప్పుడు అలా కాకుండా 50 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందించి, ఆ ఒక్క యూనిట్‌కి మాత్రం ప్రభుత్వం విద్యుత్ బిల్లును చెల్లిస్తుంది. యూనిట్లను సభ్యులు చెప్పిన విధంగా పెంచడానికి బదులు, వాళ్లకు ఖర్చు తగ్గిస్తే సరిపోతుందని ముఖ్యమంత్రి గారు ఆమోదించారు. విద్యుత్ వినియోగ యూనిట్లు తగ్గేవిధంగా ప్రజలకు ఎల్.ఈ.డీ బల్బులను అందజేయడం జరుగుతోంది. దానివల్ల విద్యుత్ ఆదా అవుతుంది.

ఇళ్ల నిర్మాణ విషయంలో, 6 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభం చేస్తున్నాము. దానిలో ఎస్సీ, ఎస్టీ ఇళ్లను శాచ్యురేషన్ మోడ్‌లో, ఇప్పుడు ఉన్న రేటుతో పూర్తి చేస్తాము. బ్రతికి ఉన్న వాళ్లకి ఇళ్లు, చనిపోయిన వారికి స్మశానాలు రెండూ సమస్యలే. చనిపోయిన వారికి స్మశానాల సమస్యను కూడా తొలగిస్తాము. 18 సంవత్సరాలు నిండిన ఎస్టీ యువతులకు వివాహ ఖర్చుల నిమిత్తం "గిరిపుత్రుల పథకం" ద్వారా రూ.50 వేలు అందిస్తున్నాము. ఇది ఇప్పటికే అమలులో ఉంది. దానిని ఎక్స్‌టెండ్ చేయమని సభ్యులు అడిగారు. ఆ విషయాన్ని పరిశీలిస్తాము.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again tomorrow i.e. on Wednesday the 30th March, 2016 at 10.00 a.m.

(Then, the House adjourned at 2.14 p.m. to meet again tomorrow i.e. on Wednesday, the 30th March, 2016 at 10.00 a.m.)

----------